BHASHYAM® MEDEX

PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 259 | విజయవాడ, బుధవారం 24 ఏప్రిల్ 2024 | 12 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Wednesday 24 April 2024 | Rs

BIIT®
BHASHYAM'S IIT Foundation Academy

వడదెబ్బతో మహిళ మృతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ (తిరుపతి జిల్లా)

ఎం.కష్ణమ్మ (ఫైల్)

వడదెబ్బతో మహిళ మృతి చెందిన సంఘటన తిరుపతి జిల్లా పుత్తూరు రూరల్ మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పరమేశ్వ మంగళం దళితవాడకు చెందిన ఎం.కృష్ణమ్మ (55) రోజులాగే ఆవులను మేతకోసం గ్రామ సమీపంలోని పొలాలకు తోలుకెళ్లారు. ఎండ తీవ్రతకు తట్టుకోలేక అస్వస్థతకు గురై కిందపడి పోయారు. కుటుంబ సభ్యులు ఆమెను నగరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. వడదెబ్బతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

ప్రతి ఓటరుపై రూ.3.25 లక్షల భారం

- సిద్ధార్థనాథ్ సింగ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రతి ఓటరుపై రూ.3.25 లక్షల భారం ఉందని, లిక్కర్‌లో రూ.లక్ష కోట్లలో స్కామ్ జరిగిందని బిజెపి రాష్ట్ర ఎన్నికల సహ ఇన్‌ఛార్జి సిద్ధార్థనాథ్ సింగ్ ఆరోపించారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం బిజెపి ఎన్నికల మేనిఫెస్టో తెలుగు కాపీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యోగ కల్పన, ఆర్థిక స్థితిపై కోవిడ్ ప్రభావం ఇప్పటికీ కొనసాగుతోందన్నారు.

టిడిపిలోకి చిరంజీవి రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి టిడిపిలో చేరారు. ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఆయన తన పదవికి, వైసిపికి రాజీనామా చేసి, మంగళగిరిలో ఎన్నికల ప్రచారంలో ఉన్న టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను తన అనుచరులతో సహా కలుసుకుని, ఆయన సమక్షంలో మంగళవారం పార్టీలో చేరారు. సిఎం జగన్ విధానాలు నచ్చక తాను పదవికి రాజీనామా చేసినట్లు చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర భవిష్యత్తు బాగుపడటమే కాకుండా, పోలీసుల సంక్షేమానికి కృషి చేస్తారని నమ్మి టిడిపిలో చేరుతున్నట్లు వివరించారు. లోకేష్ మాట్లాడుతూ.. జగన్ అధికారంలోకి వచ్చాక పోలీసులు అన్ని విధాలా నష్టపోయారని, కొందరు ఉన్నతస్థాయి అధికారులు తమ వ్యక్తిగత స్వార్థం కోసం వ్యవస్థను ఫణంగా పెట్టి జగన్‌కు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

టిడిపి నేతలపై ఎస్ఐ దురుసు ప్రవర్తన

- కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - పర్చూరు, బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా పర్చూరు ఆర్ఒ కార్యాలయం వద్ద విధుల్లో ఉన్న ఎస్ఐ నాగశివారెడ్డి టిడిపి నేతలపై దురుసుగా ప్రవర్తించడం వివాదాస్పదమైంది. ఈ సంఘటనపై టిడిపి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ.. కూటమి తరపున టిడిపి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు మంగళవారం రెండోసెట్ నామినేషన్ దాఖలు చేసేందుకు పర్చూరు ఆర్ఒ కార్యాలయానికి వచ్చారు. అక్కడే ఉన్న పార్టీ మండల అధ్యక్షులు షంషుద్దీన్‌పై ఎస్ఐ నాగశివారెడ్డి ఒక్కసారిగా రెచ్చిపోయారు. 'నువ్వు ఇక్కడ ఎందుకు ఉన్నావు' అంటూ దుర్భాషలాడారు. తమ పార్టీ నేత, తన ప్రపోజర్‌పై దురుసుగా ప్రవర్తించడం ఏమిటని ఎస్ఐని ఏలూరి ప్రశ్నించారు. ఈ ఘటనపై ఫోన్‌లో ఎస్‌పికి సాంబశివరావు ఫిర్యాదు చేశారు. ఎస్ఐకి షోకాజ్ నోటీస్ జారీ చేశామని ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు.

ఎబి కేసు విచారణ 29కు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సీనియర్ ఐపిఎస్ అధికారి, మాజీ ఇంటెలిజెన్స్ ఎబి వెంకటేశ్వరరావుపై క్యాట్‌లో జరుగుతున్న విచారణ ఈ నెల 29కు వాయిదా పడింది. తనపై ఒకే కేసులో రెండోసారి సస్పెన్షన్ విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ (క్యాట్)ను ఎబి వెంకటేశ్వరరావు ఆశ్రయించారు. దీనిపై మంగళవారం క్యాట్‌లో విచారణ జరిగింది. ఒకే ఆరోపణలపై రెండోసారి ఎలా సస్పెండ్ చేస్తారని, ఎలాంటి అంశాలూ నోట్‌ఫైల్‌లో ఎందుకు లేవని ప్రభుత్వ న్యాయవాదిని క్యాట్ ప్రశ్నించింది. అలాగే ఈ కేసులో నాలుగు పర్యాయాలు ఛార్జ్‌షీట్‌ను నాలుగుసార్లు వేయడాన్ని ప్రశ్నించింది. అడ్వకేట్ జనరల్ వాదనతో సంబంధం లేకుండా రికార్డు ఉందంటూ బెంచ్ వ్యాఖ్యలు చేసింది.

విశాఖలోని జివిఎంసి 70వ వార్డులో ప్రచారం చేస్తున్న జగ్గునాయుడు

గుంటూరు జిల్లా కాజలో ప్రచారం నిర్వహిస్తున్న జొన్నా శివశంకరరావు

కర్నూలులోని పాణ్యం నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్న గౌస్ దేశాయి

ఆప్యాయంగా పలకరిస్తూ.. ఓట్లు అడుగుతూ..

- వాడవాడలా సిపిఎం విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-యంత్రాంగం

కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటే ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వాలను నిలదీస్తారని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వారిని గెలిపించాలని సిపిఎం అభ్యర్థులు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. వాడవాడలా తిరుగుతూ ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బిజెపి, వైసిపి, టిడిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

విజయవాడ సింగ్‌నగర్ ప్రాంతంలోని 30వ డివిజన్, దేవీనగర్, రామకృష్ణాపురం తదితర ప్రాంతాల్లో సెంట్రల్ నియోజకవర్గం అభ్యర్థి సిహెచ్.బాబూరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతూ, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న మోడీకి పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదన్నారు. గత పదేళ్లలో బిజెపి సర్కారు అన్ని వర్గాల ప్రజలను పన్నుల పేరుతో పీల్చి పిప్పి చేసిందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను తెగ నమ్ముతోందని, సహజ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతోందని వివరించారు. గుంటూరు జిల్లా మంగళగిరి, తాడేపల్లి, కాజలో ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావు విస్తృత ప్రచారం నిర్వహించారు. డబ్బులు పంచే వారిని మళ్లీ నమ్మి మోసపోవద్దని, ప్రజల కోసం నిత్యం పోరాటాలు చేసే ఎర్రజెండాను ఆదరించాలని కోరారు. విశాఖ జివిఎంసి 70వ వార్డు పరిధిలోని దశమకొండ, శ్రీనివాస్ నగర్, ఎల్‌బి.నగర్, డ్రైవర్స్ కాలనీ, కుంచుమాంబ కాలనీ, చిట్టినాయుడు కాలనీ, ఎర్రగడ్డ కాలనీ ప్రాంతాల్లో గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి తనను గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన గెలుపును కాంక్షిస్తూ జివిఎంసి 69వ వార్డు పరిధిలోని షీలానగర్, వెంకటేశ్వర కాలనీ, డెయిరీ కాలనీ ప్రాంతాల్లో సిపిఎం శ్రేణులు ప్రచారం చేపట్టాయి. అల్లూరి జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావును, అరకు ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్సను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నేతలు ఇంటింటా ప్రచారం చేశారు. జికె.వీధి మండలం ఎ.దారకొండ పంచాయతీ గొల్లపల్లి, పెబ్బేంపల్లి, తడకపల్లి గ్రామాల్లో గాలికొండ ఎంపిటిసి సభ్యులు అంపరంగి బుజ్జిబాబు ఆధ్వర్యాన ప్రచారం సాగింది. డుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ పెదపాడు, అరకులోయ మండలం బొండాం పంచాయతీ కొత్తవలస, శిరగం పంచాయతీ నడిమివలస, నందివలసల్లో సిపిఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. కర్నూలులోని షరీన్ నగర్, గట్టయ్యనగర్, పార్వతీనగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్ దేశాయి మాట్లాడుతూ.. పాణ్యం నియోజకవర్గ అభివృద్ధి సిపిఎం గెలుపుతోనే సాధ్యమని అన్నారు. నగర ప్రజలకు కనీసం తాగునీరు అందించలేని స్థితిలో పాలకులు ఉన్నారని విమర్శించారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి దాని మిత్రపక్ష పార్టీలైన టిడిపి, వైసిపిలను ఓడించాలని కోరారు. సిపిఎంను గెలిపిస్తే ప్రజల పక్షాన శాసన సభలో వాణి వినిపిస్తానన్నారు.

సకాలంలో 'ఉపాధి' చెల్లింపులు

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహించేందుకు ప్రస్తుతం అనుకూల సమయమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. అన్ని గ్రామాల్లో పెద్దయెత్తున ఉపాధి హామీ పనులు చేపట్టాలని, అలాగే పనులు చేసిన వారికి వేతన చెల్లింపులు వేగవంతంగా చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. విజయవాడ లోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్లతో మంగళ వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తాగునీటికి సంబం ధించి క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించి సకాలంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచిం చారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు సరఫరాకు సంబంధించి ప్రజల నుంచి ఏ విధమైన ఫిర్యాదులు వస్తున్నప్పటికీ వాటిని ఎంత సమయంలో పరిష్కరిస్తుందనే అంశాలను ట్రాన్స్‌కో అధికారులను అడిగి తెలుసుకున్నారు.

జలవనరులు, పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద సోమవారం 22.59 లక్షల మంది కూలీలకు పని కల్పించినట్లు తెలిపారు. ఈ నెల 9 వరకు వేతనం చెల్లించామన్నారు. రానున్న రోజుల్లో పెద్ద సంఖ్యలో పనులు చేపట్టేందుకు వీలుగా అవసరమైనన్ని షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్లకు సూచించారు. విద్యుత్తు సరఫరా పరిస్థితులపై ఎపి జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం రోజుకు సరాసరి 245 నుంచి 250 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగం జరుగుతోందని వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్-ఎస్ రావత్, జలవనరులశాఖ ఇఎన్‌సి నారాయణరెడ్డి, విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ఆర్ కూర్మనాథ్, ఎస్‌పిడిసిఎల్ సిఎమ్‌డి సంతోష్‌రావు, గ్రిడ్ డైరెక్టరు కెవి భాస్కరరావు పాల్గొన్నారు.

పార్లమెంటు స్థానాలకు 124.. అసెంబ్లీకి 620 మంది నామినేషన్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మంగళవారం 25 పార్లమెంటు స్థానాలకు గానూ 124 నామినేషన్లు అందాయి. నామినేషన్లు వేసిన వారిలో పలువురు ప్రముఖులున్నారు. వీరిలో గుంటూరు సిపిఐ ఎంపి అభ్యర్థిగా జంగాల అజయ్‌కుమార్, ఒంగోలు టిడిపి ఎంపి అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డి, కడప వైసిపి ఎంపి అభ్యర్థిగా వైఎస్ అవినాష్‌రెడ్డి, నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థిగా విజయసాయిరెడ్డి ఉన్నారు.

కాగా 175 అసెంబ్లీ స్థానాలకు మంగళవారం ఒక్కరోజే 620 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కొందరు ఒకటికి మించి నామినేషన్లు వేయడంతో మొత్తం 702 సెట్ల నామినేషన్లు దాఖలైనట్లు ఇసి పేర్కొంది.

ఎన్‌డిఎ కుట్రలను తిప్పికొట్టాలి

- పేదల కోసం 40 సంక్షేమ పథకాలు అమలు చేశాం
- సిద్ధం, సోషల్ మీడియా విభాగం ముఖాముఖిలో సిఎం జగన్

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి, ఆనందపురం

వైసిపి సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం జగన్

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి కుట్రలు, కుతంత్రాలతో తాము యుద్ధం చేస్తున్నామని, చంద్రబాబు, పవన్ కుట్రలను తిప్పికొట్టాలని సిఎం జగన్ అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రజల కలలను సాకారం చేసే దిశగా పథకాలు రూపొందించామని చెప్పారు. ప్రజల కలలను మోసాలతో వంచించడమే పనిగా పెట్టుకున్న బాబుకు, ఆ కూటమికి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధం కావాలన్నారు. విజయనగరం జిల్లా చెల్లూరు వద్ద నిర్వహించిన సిద్ధం సభలో, విశాఖపట్నం పెద్దిపాలెం చెన్న కన్వెన్షన్ హాల్‌లో వైసిపి సోషల్ మీడియా విభాగంతో ముఖాముఖిలో ఆయన మాట్లాడుతూ.. 'వస్తువులు ఎత్తుకుపోతే దొంగల ముఠా అంటాం. బెదిరించి దోచుకునే వారిని దోపిడీ ముఠా అంటాం. ఎన్నికలప్పుడు మోసం చేసి, మోసపూరిత చరిత్ర మూడు పార్టీల కూటమిని ఏమనాలి' అని ప్రశ్నించారు. తమ పాలనలో సుమారు 40 రకాల సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. రాష్ట్రంలో పేదరికం కారణంగా పిల్లలను పాఠశాలలకు పంపలేని పరిస్థితిని తమ పాదయాత్ర, ఓదార్పు యాత్రల్లో చూశామని, అలాంటి నిరుపేదల కలలను నిజం చేయడానికే జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో నగదు జమచేశామని చెప్పారు. ప్రజల కలలను నెరవేర్చేందుకు 130సార్లు బటన్ నొక్కానని అన్నారు. సిబిఎస్ఇ నుంచి ఐబి వరకూ ప్రయాణం చేసేలా అభివృద్ధి చేశామని తెలిపారు. మూడో తరగతి నుంచి గవర్నమెంట్ బడుల్లో టోఫెల్ శిక్షణ, బైజూస్ కంటెంట్, ఆరో తరగతి నుంచే డిజిటల్ బోధనలు, ఎనిమిదో తరగతి వచ్చేసరికే ఆ పిల్లల చేతుల్లో ట్యాబ్స్... ఇలా ఎంతో సంక్షేమాన్ని తీసుకొచ్చామని వివరించారు. 93 శాతం మందికి ఉన్నత చదువుల నిమిత్తం విద్యా దీవెన, వసతి దీవెన ప్రవేశపెట్టామని వివరించారు. డిగ్రీ కరిక్యులమ్‌లో మార్పులు తీసుకొచ్చామన్నారు. 14 ఏళ్లు సిఎంగా ఉన్నానని చెప్పుకునే చంద్రబాబు పేదల కోసం కనీసం ఇటువంటి ఆలోచనైనా చేశారా? అని ప్రశ్నించారు. తాను ఒక్కడిని ఒకవైపు.. చంద్రబాబు, దత్తపుత్రుడు, ఇతరులు మరోవైపు ఉన్నారని చెప్పుకొచ్చారు. ఎంతమంది వచ్చినా విజయం తమదేనని ధీమా వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం కూటమి కార్యకర్తలు గీతాంజలిని దారుణంగా ట్రోల్ చేసి వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో టిడిపి, జనసేన, బిజెపి దిగజారి వ్యవహరిస్తున్నాయని, గీతాంజలి వ్యవహారమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. సిఎం వచ్చి నేరుగా విశాఖలో కూర్చుంటే ఈ ప్రాంతం బెంగళూరు, హైదరాబాద్, చెన్నయ్‌లతో పోటీపడే స్థాయికి వెళ్తుందని చెప్పారు. రాష్ట్రానికి విశాఖపట్నం డెస్టినేషన్ అవుతుందని చెప్పారు. సభలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విశాఖపట్నం పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, విజయనగరం పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు పాల్గొన్నారు.

కడప జిల్లా కోర్టు ఉత్తర్వులపై హైకోర్టుకు సునీత

ప్రజాశక్తి-అమరావతి

సిబిఐ ప్రత్యేక కోర్టులో పెండింగ్‌లో ఉన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు గురించి మాట్లాడవద్దంటూ కడప జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను నర్రెడ్డి సునీత, టిడిపి నేత బిటెక్ రవి (రవీంద్రనాథ్ రెడ్డి) హైకోర్టులో వేర్వేరుగా వ్యాజ్యాలు దాఖలు చేశారు. కడప జిల్లా కోర్టు ఉత్తర్వులను రద్దు చేయాలన్న పిటిషన్లను అత్యవసరంగా విచారణ చేయాలని వారి తరపున న్యాయవాదులు హైకోర్టును కోరారు. బుధవారం విచారణ చేస్తామని జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ మంగళవారం ప్రకటించింది. ఈ వ్యాజ్యం విచారణ నుంచి తాము తప్పుకుంటామని ధర్మాసనం తెలిపింది. బాధితులు వ్యక్తిగతంగా సూట్ వేయకుండా పార్టీ తరపున వేస్తే కడప కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం చెల్లదని పిటిషనర్ల వాదన. వాక్ స్వాతంత్ర్యపు హక్కును నిరోధించిందని, సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నారు.

ఓటర్లు బలహీన స్థాయిలో లేరు : హైకోర్టు

వలంటీర్లు చెబితే ఓట్లు వేసే బలహీన స్థాయిలో ఓటర్లు లేరని హైకోర్టు అభిప్రాయపడింది. వలంటీర్లు రాజీనామా చేస్తే లబ్ధిదారులతో అప్పటికి ఉన్న బంధం వీగిపోతుందని చెప్పింది. వలంటీర్లు ఏమీ తమ సొంత డబ్బును లబ్ధిదారులకు ఇవ్వలేదని వ్యాఖ్యానించింది. ఓటరును పోలింగ్ బూత్ వద్దకు వెళ్లేంత వరకే ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని, ఓటు వేసేప్పుడు ఓటర్లు విజ్ఞతతో వ్యవహరిస్తారని జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ చెప్పారు. ఎన్నికలయ్యే వరకు వలంటీర్ల రాజీనామాలను ఆమోదించకుండా ప్రభుత్వానికి ఉత్తర్వులివ్వాలంటూ భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ వేసిన పిటిషను ను హైకోర్టు విచారణ జరిపింది. రాజీనామా చేసిన వలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారా?, ఎంతమంది ఉన్నారు? ఎంతమంది రాజీనామా చేశారు? ఇంకా ఎంత మంది పనిచేస్తున్నారు? వంటి వాటికి వివరాలను బుధవారం జరిగే విచారణ సమయంలో అందజేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

తోట త్రిమూర్తులు పిటిషన్‌పై విచారణ వాయిదా

శిరోముండనం బాధితులను దోషులు దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌లో ప్రతివాదులుగా చేర్చాలని హైకోర్టు పిటిషనర్లను ఆదేశించింది. ఈ మేరకు వైసిపి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఇతరులకు నోటీసులు జారీ చేసింది. విచారణను మే ఒకటికి వాయిదా వేస్తూ జస్టిస్ అడుసుమల్లి వెంకట రవీంద్ర బాబు ఉత్తర్వులు జారీ చేశారు.

ట్రిపుల్ 'సి'తో ఇసి నిఘా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మే13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రభావితం చేసే అన్ని అంశాలపై ఎన్నికల సంఘం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (త్రిబుల్ "సి") పేరుతో ఈ వ్యవస్థ పనిచేస్తోంది. సిఇఓ ముఖేష్‌కుమార్‌మీనా స్వయంగా దీనిని పర్యవేక్షి స్తున్నారు. అంతర్‌రాష్ట్ర సరిహద్దులు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 424 చెక్‌పోస్టుల్లో సుమారు 358 చెక్‌పోస్టులు (84.4శాతం) నుంచి వెళ్లే వాహనాల కదలికలను వెబ్ కాస్టింగ్ ద్వారా ఈ కేంద్రం నుంచే పర్యవేక్షిస్తున్నారు. ఫలితంగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి నేటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక మొత్తంలో రూ.141కోట్ల విలువకు పైబడి నగదు తదితరాలను జప్తు చేయగలిగినట్టు సిఇఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికల నిర్వహణకు ముందే ఇంత పెద్ద మొత్తంలో అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం అనేది రాష్ట్ర ఎన్నికల చరిత్రలో ఒక రికార్డుగా ఎన్నికల కమిషన్ పేర్కొంటోంది. వీటితో పాటు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు మద్యం అక్రమ రవాణాను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యల్లో భాగంగా రాష్ట్రంలోని మద్యం తయారీ సంస్థల గౌడౌన్ల ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లలో ఏర్పాటు చేసిన వెబ్‌కెమెరాల ద్వారా, తయారీ సంస్థల నుంచి గోదాములు, షాపులు, బార్లకు , ఇతర సంస్థలకు మద్యం సరఫరా చేస్తున్న వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ కేంద్రం ద్వారా ఎన్నికల కమిషన్ కార్యాలయం పర్యవేక్షిస్తోంది. క్షేత్ర స్థాయిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పరచేందుకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, సెక్టోరల్ అధికారులు వినియోగించే 1680 వాహనాలు, ఇవిఎంల రవాణాకు వినియోగించే డిజిటి వాహనాల కదలికలను జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా కూడా పర్యవేక్షిస్తున్నారు.

మీడియా కథనాలపై ఇద్దరు ఎఎస్ఓల పర్యవేక్షణ:

మీడియాలో వస్తున్న ఎన్నికల ప్రతికూల వార్తలపై మానిటరింగ్ చేసేందుకు ఇద్దరు ఎఎస్ఓలతో పాటు 25 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు, షిఫ్టుల వారీగా పనిచేస్తున్నా రని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ప్రతికూల వార్తలకు సంబంధించి ఆయా అధికారులనుంచి వివరణ తీసుకోవడం, అవసరమైతే చర్యలు కూడా తీసుకుంటున్నట్లు తెలిపింది.

వైసిపిలో పలువురు చేరిక

కాంగ్రెస్, లోక్‌సత్తా పార్టీలకు చెందిన పలువురు నాయకులు వైసిపిలో చేరారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి.. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన మోదుగుల కృష్ణారెడ్డి, లోక్‌సత్తా రాష్ట్ర ఉపాధ్యక్షులు జె శ్రీరామ్మూర్తి, నాయకులు బద్దిగం శంకర్‌రెడ్డి, చెవుల హరికృష్ణ, వేముల కోట నారాయణ, కె బాలకృష్ణ తదితరులు వైసిపిలో చేరారు.

'ఉక్కు' రక్షణ కోసం పోరాడే వారికే ఓటు

- పోరాట కమిటీ నాయకులు

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకులు రామస్వామి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో పనిచేసే వారికే ఓటు వేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు కోరారు. ఉక్కు రక్షణ కోసం పనిచేసే వారికే కార్మికవర్గమంతా ఓటు వేయనుందని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1167వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ కోకో ఓవెన్ విభాగం కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు యు.రామస్వామి, డి.ఆదినారాయణ, టివికె.రాజు, శ్రీనివాసులు నాయుడు, శ్రీనివాస్, ఆనంద్, మొహిద్దీన్ మాట్లాడారు. విశాఖ ఉక్కు వ్యూహాత్మక అమ్మకంపై రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్లాంట్ ప్రయివేటీకరణ అంశాన్ని అడ్డు పెట్టుకొని ఓట్లు పొందేందుకు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు చూస్తున్నా యని విమర్శించారు. ప్రజలు వీటన్నింటినీ గుర్తించి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే పార్టీలకే ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు.

విశాఖ ఉక్కుపై సిఎంది మోసపూరిత వైఖరి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖ ఉక్కుపై సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మోసపూరిత వైఖరితో వ్యవహరిస్తున్నారని సిపిఎం విమర్శించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో సిఎం తీరును తీవ్రంగా ఖండించారు. విశాఖపట్నంలో జరిపిన ఎన్నికల పర్యటనలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై మాట్లాడకుండా మౌనం వహించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అనంతరం పోరాడుతున్న కార్మికులకు అండగా ఉంటానని లోపాయికారిగా చెప్పడం మోసకారి తనం తప్ప మరొకటి కాదని తెలిపారు. పోరాట కమిటీ నాయకులు కలిసి మాట్లాడేందుకు సంవత్సరం క్రితం ఇంటర్వ్యూ అడిగితే ఇవ్వకుండా ఇప్పుడు ఎన్నికల కోసం వారిని పిలిచి మాట్లాడటంలో నిజాయితీ లేదని పేర్కొన్నారు.

కనీసం వారిని కలిసిన సందర్భంలోనైనా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపేందుకు తాను నిలబడతానని మాటమాత్రంగానైనా చెప్పలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న గనులను కేటాయించేందుకు కూడా హామీ ఇవ్వలేదని తెలిపారు. ఈ మూడేళ్లలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్కసారి కూడా విశాఖ ఉక్కు పైవేటీకరణ ఆపమని ప్రధానిని అడిగిన పాపాన పోలేదని వివరించారు. ప్రధాని విశాఖ పర్యటన సందర్భంలో కూడా ఆయనకు కనీసం అర్జీ కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పుడు ఓట్ల కోసం కార్మికులను మోసం చేసేందుకు ప్రకటన చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపికి భయపడి విశాఖ ఉక్కును ఫణంగా పెట్టడం దారుణమని తెలిపారు. ఈ విషయంలో వైసిపి, టిడిపి, జనసేన ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయని, మూడు పార్టీలు ఒకవైపు ప్రైవేటీకరిస్తున్న బిజెపికి మద్దతునిస్తూ మరోవైపు పోరాడుతున్న కార్మికుల పక్షం తామున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా వీరి అసలు రంగును గుర్తించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తున్న వామపక్షాలను ఆదరించాలని కోరారు.

మత రాజకీయాలు చేస్తోన్న బిజెపి

- పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

బహిరంగ సభలో ప్రసంగిస్తున్న వైఎస్ షర్మిల

ప్రజాశక్తి -కర్లపాలెం (బాపట్ల జిల్లా)

మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయాలని బిజెపి చూస్తోందని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల విమర్శించారు. ఎపి న్యాయ్ యాత్రలో భాగంగా బాపట్ల జిల్లా కర్లపాలెంలో జరిగిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మైనార్టీల మంగళ సూత్రాలు తెగిపోతాయని ఇటీవల రాజస్థాన్‌లో ప్రధాని వ్యాఖ్యలు చేశారని, మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో గోద్రాలో ఎన్ని మంగళసూత్రాలు తెగిపోయాయో చెప్పాలని ప్రశ్నించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, నల్ల ధనాన్ని వెలికి తీసి పేదల ప్రతి ఒక్కరి ఖాతాకు రూ.15 లక్షలు జమ చేస్తానన మోడీ మాటలు నీటి మూటలేనని విమర్శించారు. తనకు తాను పులిగా చెప్పుకునే జగన్ బిజెపి ముందు పిల్లిగా మారారని, బిజెపి మెడలు వంచుతామన్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాని ముందు మోకరిల్లారని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల విమర్శించారు. ఎపి న్యాయ్ యాత్రలో భాగంగా బాపట్ల జిల్లా కర్లపాలెంలో జరిగిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. రాష్ట్రానికి పదేళ్ల క్రితమే ప్రత్యేక హోదా రావాల్సి ఉందని, చంద్రబాబు, జగన్‌మోహన్‌రెడ్డి తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని దిక్కుతోచని స్థితిలోకి నెట్టారని విమర్శించారు. ఏనాడూ కూడా వారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలని కేంద్రాన్ని అడిగిన పాపాన పోలేదన్నారు. ప్రత్యేక హోదా వచ్చి ఉంటే యువతకు ఉద్యోగాలు వచ్చి ఉండేవని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని ఏ మాత్రమూ పట్టించుకోని జగన్.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసుడు ఎలా అవుతారని ప్రశ్నించారు. విచిత్రమైన పేర్లతో నాసిరకం మద్యాన్ని అమ్మి ప్రజల్ని చంపేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏటా జాబ్ కేలండర్ ఇస్తామన్న జగన్.. ఐదేళ్లలో ఒక్క జాబ్ కేలండర్ కూడా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. మెగా డిఎస్‌సి నిర్వహిస్తామని, ఎన్నికలకు రెండు నెలల ముందు దగా డిఎస్‌సి వేశారని మండిపడ్డారు. బాపట్ల అసెంబ్లీ నుంచి గంటా అంజిబాబును, బాపట్ల పార్లమెంట్ నుంచి జెడి శీలంను గెలిపించాలని కోరారు. సభలో మాజీ మంత్రి జెడి శీలం, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీసా పొడిగింపు వివాదంతో
భారత్ వీడిన ఆస్ట్రేలియా జర్నలిస్ట్

న్యూఢిల్లీ : వీసా గడువు పొడిగించడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరించడం, ఆస్ట్రేలియా ప్రభుత్వం జోక్యం అనంతరం పొడిగించినా, ఆ విషయాన్ని సకాలంలో తెలియజేయకపోవడంతో ఆస్ట్రేలియా జర్నలిస్టు అవనీ దియాస్ భారతదేశం నుంచి స్వదేశం వెళ్లిపోవాల్సివచ్చింది. భారత్‌లో లోక్‌సభ ఎన్నికలు ప్రారంభమైన ఈ నెల 19న భారతదేశాన్ని విడిచిపెట్టాల్సి వచ్చిందని మంగళవారం అవని దియాస్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ దక్షిణాసియా బ్యూరో చీఫ్‌గా అవనీ దియాస్ బాధ్యతలు నిర్వహించేవారు. తన రిపోర్టింగ్ 'హద్దులు దాటింది' అని ఆరోపిస్తూ తన వీసా పొడిగింపును మోడీ ప్రభుత్వం నిరాకరించిందని చెప్పారు. తనకు ఎన్నికల అక్రిడిటేషన్ కూడా రాదని అధికారులు చెప్పారని ఆమె తెలిపారు. మోడీ గొప్పగా చెప్పే 'ప్రజాస్వామ్య తల్లి' దేశంలో లోక్‌సభ ఎన్నికలు ప్రారంభమైన రోజున ఆ దేశాన్ని వీడాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ప్రభుత్వం జోక్యం తరువాత తన వీసాను రెండు నెలలు పాటు భారత ప్రభుత్వం పొడిగించిందని, కానీ ఈ విషయం తాను విమానం ఎక్కడానికి '24 గంటల కంటే తక్కువ సమయం'లో తెలిసిందని చెప్పారు.

ఆ కామాంధుడు.. మాకొద్దు...!

- టీచర్‌ను తొలగించాలని విద్యార్థుల ధర్నా

5

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 259 | విజయవాడ, బుధవారం 24 ఏప్రిల్ 2024 | 12 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 24 April 2024 | Rs

చెపాక్‌లో చెన్నైకు చెక్

- భారీ శతకంతో చెలరేగిన స్టొయినీస్
- చెన్నైపై ఆరు వికెట్ల తేడాతో లక్నో గెలుపు
- గైక్వాడ్ సెంచరీ వృథా

10

ఇంటెలిజెన్స్ చీఫ్‌పై ఇసి వేటు

విజయవాడ సిపిపై కూడా

తక్షణమే బాధ్యతల నుంచి వైదొలగాలని ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రచారపర్వం హోరాహోరీగా సాగుతున్న వేళ ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులుపై బదిలీ వేటు వేసింది. ఆయనతో పాటు విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతిరాణాను కూడా బదిలీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. వీరిని తక్షణమే బదిలీ చేయడంతో పాటు సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ఎన్నికలతో సంబంధం లేని విధులు అప్పగించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. వీరి స్థానాల్లో కొత్త వారి నియామకం కోసం గత ఐదేళ్లలో ఎటువంటి విజిలెన్స్ కేసులు లేని ముగ్గురు సీనియర్ ఐపిఎస్ అధికారుల పేర్లను ఒక్కో పోస్టుకు నేటి (బుధవారం) మధ్యాహ్నం 3గంటల్లోగా పంపాలని ఉత్తర్వులలో పేర్కొంది. బదిలీ అయిన అధికారులు విధుల నుండి తప్పుకునే సమయంలో తమ దిగువర్యాంకు అధికారులకు బాధ్యతలు అప్పగించాలని ఇసి ఆదేశించింది. రాష్ట్రంలో ఇప్పటికే గుంటూరు ఐజి పాలరాజుతో పాటు పరమేశ్వరరెడ్డి(ఒంగోలు), వై,రవి శంకర్‌రెడ్డి(పల్నాడు), పి.జాషువా(చిత్తూరు), కెకె అన్బురాజన్ (అనంతపురం), కె.తిరుమలేశ్వం (నెల్లూరు) ఎస్‌పిలపై బదిలీ వేటు పడిన విషయం తెలిసిందే. వారితో ముగ్గురు ఐఎఎస్ అధికారులను కూడా ఇసి బదిలీ చేసింది.

పిఎస్ఆర్ ఆంజనేయులు

కాంతిరాణా

వేటు ఎందుకంటే...?

గత నెలలో ప్రధాని చిలకలూరిపేట వద్ద పాల్గొన్న బహిరంగ సభలో భద్రతా చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందడం ఇంటెలిజెన్స్ చీఫ్‌పై వేటుకు ప్రధాన కారణమని సమాచారం. ఈ విషయమై బిజెపితో పాటు టిడిపి,జనసేనలు ఇసికి ఫిర్యాదు చేశాయి. అంతే కాకుండా ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు రావడం, ఇంటెలిజెన్సీ చీఫ్‌గా కొనసాగితే మే 13 న జరుగనున్న సాధారణ ఎన్నికలు పారదర్శకంగా జరిగే అవకాశాలు ఉండవని ఎన్‌డిఎ కూటమి కేంద్ర ఎన్నికల సంఘానికి వరుస పిర్యాదుల చేసిన నేపథ్యంలో ఆయనపై బదిలీ వేటు పడిందని భావిస్తున్నారు. విజయవాడ సిపి కాంతిరాణాటాటాపై వేటు విషయానికి వస్తే ఈనెల 16న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్ర విజయవాడలో జరిగిన నేపథ్యంలో సింగ్‌నగర్‌లో సిఎంపై రాళ్ల దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనలో సెక్యూరిటీకి సంబంధించి ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో ఆయన వైఫల్యం చెందారని కేంద్ర ఎన్నికల సంఘం భావించినట్లు సమాచారం. దీంతో పాటు ఆయన అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

చింతా వెంకయ్య (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి సజీవ దహనం

ప్రజాశక్తి- పెనుగంచిప్రోలు (ఎన్‌టిఆర్ జిల్లా)

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి సజీవ దహనమయ్యారు. ఈ ఘటన ఎన్‌టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం నవాబుపేటలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... నవాబుపేట గ్రామానికి చెందిన చింతా వెంకయ్య (62) తన బైక్‌పై అదే మండలంలోని ముండ్లపాడు రోడ్డులో కాల్వ పక్కనే ఉన్న తన సుబాబుల్ పొలం వద్దకు వెళ్లారు. కొద్దిసేపు అనంతరం తిరిగి నవాబుపేటలోని ఇంటికి బయలుదేరారు. విజయవాడ-హైదరాబాద్ 65వ నెంబర్ జాతీయ రహదారిపై నవాబుపేట క్రాస్ రోడ్ వద్ద హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వస్తున్న బుల్లెట్ ఆ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో, బైక్‌తో సహా రోడ్డుపై వెంకయ్య పడిపోయారు. బైక్‌తో సహా వెంకయ్యను బుల్లెట్ కొంతదూరం ఈడ్చుకుపోయింది. దీంతో, బైక్ ట్యాంక్ నుండి పెట్రోలు లీకై రోడ్డు రాపిడికి మంటలు వ్యాపించాయి. ఈ మంటలు బైక్‌కు, వెంకయ్యకు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన ఆయనను నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రాంబాబు తెలిపారు. ఈ ప్రమాద ఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేసింది.

ముస్లిం జనాభాపై

మోడీ తప్పుడు ప్రచారం

- మన్మోహన్ ప్రకటననూ వక్రీకరించారు
- తేల్చి చెప్పిన 'ఫ్యాక్ట్ చెక్'

న్యూఢిల్లీ : ఆదివారం రాజస్థాన్‌లోని బాన్స్‌వారాలో ప్రధానమంత్రి మోడీ చేసిన విద్వేష ప్రసంగంలో పేర్కొన్నవి చాలావరకు అసత్యాలు, వక్రీకరణలేనని 'ది హిందూ' పత్రిక ఫ్యాక్ట్ చెక్‌లో తేలింది. దేశంలో ముస్లింలు అధిక సంఖ్యలో పిల్లలను కలిగి ఉన్నారని, కాంగ్రెస్‌కు అధికారమిస్తే దేశ సంపదను ముస్లింలకు, చొరబాటుదారులకు పంచిపెడుతుందని, మంగళసూత్రాలు కూడా తెంచి వారికి ఇచ్చేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన విద్వేషపూరిత వ్యాఖ్యల్లో నిజా నిజాలను తర్కించి చూడగా అవి శుద్ధ అబద్ధాలని తేలింది.. అలాగే 'దేశ వనరులపై ముస్లింలకే మొదటి హక్కు' అని 2006లో అప్పటి ప్రధానమంత్రి, కాంగ్రెస్ నాయకులు మన్మోహన్ సింగ్ చెప్పారని మోడీ చేసిన ఆరోపణ పూర్తిగా నిరాధారమైనదని తేటతెల్లమైంది.

దేశంలో ముస్లిం జనాభా పెరిగిపోతోందని మోడీ చేసిన వ్యాఖ్యల్లో ఇసుమంత కూడా నిజం లేదని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే తెలియజేస్తున్నాయి. గత కొన్నేళ్లుగాముస్లింల సంతానోత్పత్తి రేటు స్థిరంగా ఉంది. అదేవిధంగా ఇతర మతాల సంతానోత్పత్తి రేటు, ముస్లింల సంతానోత్పత్తి రేటు మధ్య ఉన్న అంతరం తగ్గుతోంది. సంతానోత్పత్తి రేటు అంటే ఒక స్త్రీ తన జీవితకాలంలో కలిగి ఉన్న పిల్లల సగటు సంఖ్య. ఇది స్థిరంగా ఉంటే జనాభా సంఖ్య కూడా స్థిరంగానే ఉంటుంది. ప్రభుత్వ సంస్థల గణాంకాల ప్రకారమే ఇతర మతాల సంతానోత్పత్తి రేటుతో పాటు ముస్లింల సంతానోత్పత్తి రేటు కొన్ని సంవత్సరాలుగా క్రమేపి తగ్గుతూ వస్తోంది. 2019-21 డేటా ప్రకారం ముస్లింల సంతానోత్పత్తి రేటు 2.36 శాతంగా ఉంది. అలాగే హిందూ, ముస్లింల మధ్య సంతానోత్పత్తి రేటులో అంతరం కూడా తగ్గుతూ వస్తోంది. 20 ఏళ్ల క్రితం 0.81శాతంగా ఉన్న అంతరం ప్రస్తుతం 0.42శాతానికి తగ్గింది. దేశంలో అత్యధిక జనాభా ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇదే సరళి కొనసాగుతోంది. దీనిని బట్టి దేశంలో ముస్లిం జనాభా వేగంగా పెరుగుతుందని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు.

అలాగే 'దేశ వనరులపై ముస్లింలకే మొదటి హక్కు' అని మాజీ ప్రధానమంత్రి, కాంగ్రెస్ నాయకులు మన్మోహన్ సింగ్ చెప్పారని మోడీ ఆరోపించారు. మోడీ చేసిన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు. మన్మోహన్ సింగ్ చెప్పారని మోడీ చెబుతున్నది ఒక ప్రభుత్వ ప్రకటన గురించి. ఒక ప్రభుత్వ ప్రకటనలో ప్రధానమంత్రి హోదాలో మన్మోహన్ సింగ్ చెప్పిన విషయాన్ని మోడీ తనకు అనుకూలంగా చెబుతున్నారు.

డిసెంబర్ 6, 2006న ఒక ప్రభుత్వ పత్రికా ప్రకటనలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇలా పేర్కొన్నారు. 'మా ఉమ్మడి ప్రాధాన్యతలు స్పష్టంగా ఉన్నాయని నేను నమ్ముతున్నాను. వ్యవసాయం, నీటిపారుదల, నీటి వనరులు, ఆరోగ్యం, విద్య... ఎస్‌సి-ఎస్‌టిలతో పాటు ఇతర వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, మహిళలు, చిన్నారుల సంక్షేమానికి చెందిన కార్యక్రమాలు ముఖ్యంగా ముస్లిం మైనారిటీలకు భరోసా కల్పించేందుకు మేము వినూత్న ప్రణాళికలను రూపొందించాలి. దీంతో అభివృద్ధి ఫలాలను సమంగా పంచుకునే అధికారం ఉంది. దేశంలోని వనరులపై వారికే (మైనార్టీలు) మొదటి హక్కు ఉండాలి' అని సింగ్ తెలిపారు. ఈ ప్రకటనలో మన్మోహన్ సింగ్ సమాజంలోని అన్ని బలహీన వర్గాలను ప్రస్తావించినా, ముస్లింల గురించే అన్నారని మోడీ అసత్య ప్రచారం చేస్తున్నారు. ఒకవేళ నిజంగా అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ మైనార్టీల్లో ముస్లిం మైనార్టీల గురించే చెప్పారని అనుకున్నా ఆ సమయంలో విడుదలైన అనేక సూచీల ప్రకారం ముస్లింలు ఇతర మతస్థులు కంటే అనేక అంశాల్లో వెనుకబడి ఉన్నారు. ముఖ్యంగా విద్యా, ఉపాధి, నవజాత శిశువుల మరణాలు వంటి వాటిల్లో ముస్లింలు, ఇతర మతస్థుల మధ్య అంతరం చాలా దారుణంగా ఉంది. ఇప్పటికే అదే పరిస్థితి కొనసాగుతోంది.

2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో ముస్లిం జనాభా 17.22 కోట్లుగా ఉంది. అప్పుడు దేశ జనాభా మొత్తం 121.08 కోట్లు. అందులో 14.2 శాతం మంది ముస్లిములు ఉన్నారు. అంతకంటే ముందు 2001 జనాభా లెక్కల ప్రకారం ముస్లిం జనాభా 13.81 కోట్లుగా ఉంది. ఇది దేశ జనాభాలో 13.43 శాతం. అప్పుడు దేశ జనాభా 102.8 కోట్లుగా ఉంది.

2001-2011 మధ్య కాలంలో ముస్లిం జనాభా 24.69 శాతం పెరిగింది. ఇది దేశ చరిత్రలో అతి తక్కువ జనాభా వృద్ధి రేటును సూచిస్తోంది. 1991-2001 మధ్య, ముస్లిం జనాభా మిగతా 11లో

'స్టీల్' భూములు సేల్ చేయండి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలకు ముఖ్యమంత్రి ఉచిత సలహా
- కేంద్రంపై ఒత్తిడికి ససేమిరా
- బిజెపికి సీట్లు తగ్గిపోవాలని దేవున్ని ప్రార్థించాలని సూచన



సిఎం జగన్‌కు స్టీల్‌ప్లాంట్ సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

స్టీల్ భూములు సేల్ చేయండి... లేదంటే దేశంలో వచ్చే ఎన్నికల్లో బిజెపికి 230 నుంచి 240 సీట్లు మాత్రమే రావాలని దేవుణ్ణి ప్రార్థించండి' అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులతో అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ సమస్యలపై విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు మంగళవారం విశాఖలోని ఎంవివి సిటీలో సిఎం జగన్‌ను కలిశారు. 15 నిమిషాలకుపైగా చర్చించినా సిఎం ఏ ఒక్క సమస్యపైనా నిర్దిష్ట హామీ ఇవ్వలేదు. స్టీల్‌ప్లాంట్ సమస్యలను వివరించాలని వెళ్లిన ఉక్కు నేతలు... భూములు అమ్ముకోవాలని ముఖ్యమంత్రి ఇచ్చిన సలహాతో అవాక్కయ్యారు. ప్రైవేటీకరణ అంశంపైనేగాక విద్యుత్ బకాయిలు, రాష్ట్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌కు ఇచ్చిన లీజుల పునరుద్ధరణ, విద్యుత్ బకాయిలపై సమయం ఇవ్వాలని పోరాట కమిటీ నేతలు చేసిన సూచనలపై సిఎం జగన్ చేతులెత్తేశారు.

ఏ ఒక్క సమస్యపైనా సిఎం నిర్దిష్ట హామీ ఇవ్వలేదు : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, ఇతర సమస్యలపై సిఎంతో చర్చించగా ఏ ఒక్క సమస్యపైనా నిర్దిష్ట హామీ ఇవ్వలేదని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ముడి ఖనిజం లేకుండా చేసి, మిగతా 11లో

విశాఖ ఉక్కుపై సిఎంది మోసపూరిత వైఖరి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శ • లోపలి పేజీలో..

నంద్యాలలో 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం కూడా అధిక ఉష్ణోగ్రతలతో భారీ వడగాల్పులు వీచాయి. రాష్ట్రంలో అత్యధికంగా నంద్యాల జిల్లా చాగలమర్రి మండలంలో 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. విజయనగరం జిల్లా జామిలో 44.9, కడప జిల్లా ఖాజీపేటలో 44.6, కర్నూలు జిల్లా వగరూరులో 44.2, అనకాపల్లి జిల్లా దేవరపల్లిలో 44.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అనంతపురం జిల్లా తేరన్నపల్లి, శ్రీకాకుళం జిల్లా సారవకోట, అల్లూరి జిల్లా కొండై గూడెం, తూర్పుగోదావరి జిల్లా నాగంపల్లిలో కూడా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మొత్తం 44 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, మరో 84 మండలాల్లో వడగాల్పులు వీచినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణాసంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం 46 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 143 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం వుందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా వుండాలని కోరారు.

నాడు ఫుల్‌పేజీ ప్రకటనలిచ్చారు..

మరి క్షమాపణలు?

- ప్రకటన పరిమాణంపై రామ్‌దేవ్‌బాబాను ప్రశ్నించిన సుప్రీం
- కేంద్రానికి మొట్టికాయలు

న్యూఢిల్లీ : క్షమాపణలు చెబుతూ వార్తా పత్రికల్లో ఇచ్చిన ప్రకటనలు, ఉత్పత్తులకు సంబంధించి గతంలో మీరు ఇచ్చిన ఫుల్ పేజీ ప్రకటనలకన్నా పరిమాణంలో పెద్దవా.. ఖరీదైనవా? అని పతంజలి ఆయుర్వేద్ సంస్థను, దాని సహ వ్యవస్థాపకులు, యోగా గురు బాబా రామ్‌దేవ్‌ను సుప్రీంకోర్టు మంగళవారం ప్రశ్నించింది. తమ ఆయుర్వేద ఉత్పత్తుల గురించి అభ్యంతరకరమైన, తప్పుదోవ పట్టించేవిధంగా ప్రకటనలను ప్రచురించినందుకు సుప్రీంకోర్టు ధిక్కార చర్యను పతంజలి, బాబా రామ్‌దేవ్, అతని సహచరుడు ఆచార్య బాలకృష్ణ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. తప్పుదోవ పట్టించే ప్రకటనలు నిలిపివేస్తామని గత ఏడాది నవంబరులో సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీని కూడా ఉల్లంఘించారు. వారు సమర్పించిన అఫిడవిట్లపై కూడా సుప్రీంకోర్టు అసంతృప్తిగా ఉంది. గత విచారణలో వీరు ముగ్గురూ బహిరంగ క్షమాపణలు చెబుతామని కోర్టుకు తెలిపారు. దీని గురించి మంగళవారం విచారణలో వివరాలు వెల్లడిస్తూ దేశవ్యాప్తంగా 67 వార్తాపత్రికల్లో క్షమాపణలు ప్రచురితమయ్యాయని వారి తరుపున న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టుకు తెలిపారు. పది లక్షల రూపాయలు ఖర్చయ్యాయని చెప్పారు. దీనికి జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ 'క్షమాపణలు చెబుతూ మీరు ఇచ్చిన ప్రకటనలు గతంలో ఇచ్చిన ఫ్రంట్ పేజీ ప్రకటనల కంటే పెద్దవా.. వాటి కంటే ఎక్కువ ఖర్చయిందా' అని ప్రశ్నించింది. ప్రచురించిన క్షమాపణలు యొక్క 'బ్లో-అప్' కాపీలను కంపైల్ చేసి రిపోర్టు ఇవ్వాలని కోరింది. 'క్షమాపణలు ప్రచురించిన వార్తపత్రికల వాస్తవ కాపీలను చూడాలనుకుంటున్నాం. ఏ పేజీలో ప్రచురించారు. ఎప్పుడు ప్రచురించారు అనే విషయాలను తెలుసుకోవాలనుకుంటున్నాం' అని తెలిపింది. ఈ వివరాలను సమర్పించేందుకు ఈ నెల 30 వరకూ న్యాయవాది రోహత్గీకి సమయం ఇచ్చింది. ఈ సందర్భంగా కేంద్రానికి కూడా ధర్మాసనం మొట్టికాయలు వేసింది. అభ్యంతరకరమైన ప్రకటనలపై చర్యలు తీసుకునే డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ రూల్స్ 1945లో రూల్ 170ను మిగతా 11లో

సెజ్ రైతులకు న్యాయం చేస్తాం

- ఉప్పాడ బహిరంగ సభలో పవన్ కల్యాణ్
- పిఠాపురంలో నామినేషన్ దాఖలు

రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న పవన్ కల్యాణ్

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి, యు.కొత్తపల్లి

కాకినాడ సెజ్ రైతులకు న్యాయం చేయడంతోపాటు ఇక్కడ కాలుష్యం లేని పరిశ్రమలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా పిఠాపురం అసెంబ్లీ స్థానానికి మంగళవారం ఆయన నామినేషన్ వేశారు. పిఠాపురం ఎంపిడిఒ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఎస్.రామసుందర్‌రెడ్డికి రెండు సెట్లు నామినేషన్ పత్రాలు అందజేశారు. తొలుత చేబ్రోలులోని తన నివాసం నుంచి గొల్లప్రోలు మీదుగా పిఠాపురం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ సెంటర్లో జరిగిన వారాహి విజయభేరి బహిరంగ సభలో పవన్ ప్రసంగించారు. సెజ్ కోసం పది వేల ఎకరాలను సేకరించి 15 ఏళ్లు దాటినా నేటికీ ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదన్నారు. సెజ్ యజమానులు మారుతున్నారు తప్ప, పరిశ్రమలు రావట్లేదని, బాధిత రైతులకు న్యాయం జరగట్లేదని తెలిపారు. అరబిందో ఫార్మా కంపెనీ యాజమాన్యం ప్రతి రైతుకీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహించిన వైసిపి ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. తనను గెలిపిస్తే యువత, ఆడపిల్లల బంగారు భవిష్యత్తు కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ వంగా గీత నాపై పోటీ చేస్తున్నా, నా పోటీ జగన్‌తోనని పేర్కొన్నారు. ఐదేళ్లలో ఉప్పాడలో హార్బర్ నిర్మాణాన్ని కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ఇలాంటి వారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సముద్రపు కోత నివారణకు శాశ్వత పరిష్కార మార్గాలు చూపుతామని హామీ ఇచ్చారు. ఈ సభలో కాకినాడ పార్లమెంట్ కూటమి అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం మాజీ ఎంఎల్ఎ వర్మ తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్ గ్రాండ్ టెస్టును సద్వినియోగం చేసుకోండి

- సాంకేతిక విద్యాశాఖ కమిషనరు నాగరాణి

కేజ్రీవాల్, కవితకు కస్టడీ పొడిగింపు

కడప జిల్లా కోర్టు ఉత్తర్వులపై హైకోర్టుకు సునీత

• లోపలి పేజీలో..

నామినేషన్ సందర్భంగా కురుపాంలో సిపిఎం ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ర్యాలీ, అనంతరం జరిగిన సభలో ప్రసంగిస్తున్న పుణ్యవతి (ఇన్‌సెట్‌లో)

బిజెపిని, దాని మిత్రులను ఓడించండి

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ పుణ్యవతి

కోలాహలంగా కురుపాం అభ్యర్థి మండంగి రమణ నామినేషన్

• లోపలి పేజీలో..

సంపాదకీయం

ఆదుకునే తీరిదేనా?

కరువు కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతున్న కర్ణాటకను ఆదుకునేందుకు ఉదారంగా ముందుకు రావాల్సింది పోయి, కరువు నిధులను బిగబట్టుకు కూర్చొన్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వ తీరు గర్హనీయం. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల పట్ల కేంద్రం అనుసరిస్తున్న వివక్షాపూరిత వైఖరికి ఇది పరాకాష్ట.

గత 122 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా 73 శాతం వర్షపాత లోటు గత ఏడాది చోటుచేసుకోవడం, ఎనిమిదేళ్లుగా వెంటాడుతున్న వర్షాభావం, పాలకుల నిర్లక్ష్యం వెరసి కర్ణాటకను తీవ్ర దుర్భిక్షంలోకి నెట్టాయి. గత ఏడాది 236 మండలాలకుగాను 223 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించారంటేనే దీని తీవ్రత అర్థమవుతుంది. కోటీ 18 లక్షల 62 వేల ఎకరాల్లో పొలాలు నెర్రెలివ్వడంతో రూ.35,162 కోట్ల మేర పంటనష్టం వాటిల్లింది. జాతీయ విపత్తు సహాయక నిధి (ఎన్‌డిఆర్‌ఎఫ్) కింద రూ.18,171 కోట్లు సహాయం చేయాలని కర్ణాటక ప్రభుత్వం కోరితే,, కరువు బృందాల యాత్రలు, కమిటీల నివేదికల పేరుతో కాలయాపన చేయడం తప్ప కేంద్రం చిల్లి గవ్వ కూడా విదల్చలేదు. ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్ (ఐఎంసిటి) రాష్ట్రాన్ని సందర్శించి, కరువును అంచనా వేసి నింపాదిగా నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక పై కేంద్రం వెంటనే కదిలిందా అంటే అదీ లేదు. ఇది ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యమే. కరువు నిధులు కేంద్రం దయాదాక్షిణ్యాలతో ఇచ్చే భిక్ష కాదు. రాష్ట్రాల హక్కు. భారత రాజ్యాంగంలోని 14, 21 అధికరణల ప్రకారం పౌరులకు హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులో భాగంగానే దీనిని చూడాలి. ఈ విషయంలో కర్ణాటక ప్రభుత్వం చేస్తున్న వాదన సహేతుకమైనదనడంలో ఎలాంటి సందేహం లేదు. రాష్ట్ర రాజధాని బెంగళూరుతో సహ రాష్ట్రంలోని చాలా ప్రాంతాలు గుక్కెడు నీటి కోసం కటకటలాడుతున్నాయి. నిధుల కోసం కర్ణాటక అభ్యర్థించి అయిదు మాసాలైనా కేంద్రం నుంచి కించిత్ కూడా స్పందన లేదు. వేరే గత్యంతరం లేని స్థితిలోనే కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. ఇంతకాలం దీనిని పట్టించుకోనివారు వారం రోజులు గడువు ఇవ్వండి పరిష్కరించేస్తామని కోర్టుకు చెప్పడం వింతగా ఉంది. ఫెడరల్ వ్యవస్థలో తలెత్తే వివాదాలన సామరస్యంగా పరిష్కరించుకోవాలని సర్వోన్నత న్యాయస్థానంచే మరో సారి చెప్పించుకునే పరిస్థితి ఎందుకొచ్చింది? దీనికి మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. కేంద్రం నిధులివ్వడం లేదు కాబట్టి తానేమి చేయలేనని చేతులెత్తేయడం కాకుండా అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించి కరువు పీడిత ప్రాంత ప్రజలను ఆదుకోడానికి సిద్ధరామయ్య ప్రభుత్వం సత్వరమే కదలాలి.

గత డిసెంబర్‌లో వరదలు ముంచెత్తడంతో తమిళనాడు తీవ్రంగా నష్టపోయింది. జాతీయ విపత్తుగా ప్రకటించి, రూ.7,033 కోట్లు మధ్యంతర నిధులు, రూ.12,659 కోట్లు శాశ్వత సహాయ నిధిని విడుదల చేయాలని తమిళనాడు ప్రభుత్వం కోరినప్పుడు కూడా కేంద్రం ఇదే విధమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలను శత్రువులుగా చూసే ధోరణి కర్ణాటక, తమిళనాడు, కేరళ సహా అనేక రాష్ట్రాల విషయంలో కళ్లకు కడుతోంది. కేంద్ర ప్రభుత్వ ఈ ధోరణి సమాఖ్య వ్యవస్థకే గొడ్డలిపెట్టు.

రాజ్యాంగంలోని ఒకటవ అధికరణలో 'యూనియన్ ఆఫ్ స్టేట్స్' అని చెప్పడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బలంగా ఉండాలని రాజ్యాంగ నిర్మాతలు కోరుకున్నారు. కానీ, దీనికి భిన్నంగా మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ చేష్టలు ఉన్నాయి. పన్నుల పంపిణీ మొదలు, గ్రాంట్ - ఇన్ -ఎయిడ్, కరువు సహాయం, నీటి వనరుల ప్రాజెక్టులకు అనుమతులు దాకా ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై కేంద్రం అంతులేని వివక్షను ప్రదర్శిస్తోంది. పన్నుల ఆదాయంలో ఉత్తర ప్రదేశ్‌కు వందకు 46 శాతం ఇస్తున్న కేంద్రం, కేరళకు 21 శాతం, కర్ణాటకకు 13 శాతం మాత్రమే ఇస్తున్నది. 15వ ఫైనాన్స్ కమిషన్ పన్ను బదలాయింపు ఫార్ములాను మార్పు చేయడం వల్ల కేరళ, కర్ణాటక సహా చాలా రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ఒకే దేశం - ఒకే పన్ను పేరుతో తీసుకొచ్చిన 'జిఎస్‌టి' వల్ల రాష్ట్రాలు రూ.3 లక్షల కోట్లు మేర నష్టపోయాయి. ఒక్క మన రాష్ట్రమే రూ.30 వేల కోట్లు దాకా నష్టపోయింది. కేంద్ర - రాష్ట్ర సంబంధాల సమతుల్యతను దెబ్బతీస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆ రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆందోళనకు దిగాల్సివచ్చింది. ఆర్థిక వనరుల విషయంలో రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయం, సమాఖ్య వ్యవస్థకు వాటిల్లుతున్న ప్రమాదంపై చర్చను అది లేవనెత్తింది. సరిగ్గా ఆ సమయంలోనే కర్ణాటక సిఎం సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఢిల్లీ వేదికగా ఆందోళన చేపట్టింది. బలమైన కేంద్రం, బలహీనమైన రాష్ట్రాలు ఇదే సంఘ్‌పరివార్ విధానం. అంతిమంగా ఇది నియంతృత్వానికి దారితీసే ప్రమాదముంది..దీనికి బ్రేక్ వేయాలంటే ఓటుతో మోడీ ప్రభుత్వంపై వేటు వేయాలి.

మంచిమాట

భూమాత హక్కులను రక్షించడం అనేది, అత్యంత ముఖ్యమైన మానవ హక్కులను, సామాజిక న్యాయాన్ని రక్షించడం అవుతుంది. అదే మన కాలంలో అతి విశాలమైన శాంతి ఉద్యమం అవుతుంది.

- డా॥ వందనా శివ,
ప్రకృతి పరిరక్షణ కార్యకర్త.

Vandana Shiva

విశ్లేషణ

దేశాన్ని చీల్చేందుకు మోడీ కుట్ర

గత 10 సంవత్సరాల్లో చెప్పుకోవడానికి ఏ ఘనకార్యమూ లేనందువల్లే ప్రజల్ని మభ్యపెట్టి ఏమార్చి ఓట్లు గుంజుకునేందుకు దింపుడు కళ్ళెం ఆశతో ప్రయోగించిన పనికిమాలిన అస్త్రం ఇది. 19వ తేదీన జరిగిన లోకసభ ఎన్నికలు మొదటి దశలో బిజెపి దారుణంగా దెబ్బతింటుందన్న సర్వేలు రావడంతో మోడీ, బిజెపిలను నిస్పృహ ఆవహించింది. అందుకే రూటు మార్చి తమ అసలు రంగును బయటపెట్టుకున్నారు. హిందువుల్లో భయాందోళనలు సృష్టించి, విద్వేషాలు రగిల్చి గెలుపొందాలనే దురాశతో చేసిన జాతి వ్యతిరేక ప్రసంగం ఇది. ప్రధానమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహించి దేశ ఐక్యతను కాపాడాలి. దానికి బదులుగా ప్రజల్లో మత విద్వేషాలు రగిల్చి దేశాన్ని నిట్టనిలువునా చీల్చే ప్రయత్నం చేయడం నీతిమాలిన చర్య.

రాజస్థాన్ బాన్స్‌వారాలో మోడీ చేసిన విద్వేషపూరిత ప్రసంగం బిజెపిలో ఓటమి భయాన్ని తెలియజేస్తున్నది. కాంగ్రెస్‌కు ఓట్లేస్తే హిందువుల ఆస్తుల్ని ముస్లింలకు పంచేస్తారని, హిందూ మహిళల మెడలోని తాళిబొట్లను కూడా తెంచేస్తారని చెప్పడం చూస్తుంటే అబద్ధాలు ఆడడంలో ఎంతగా బరితెగించారో అర్థమవుతుంది. గత 10 సంవత్సరాల్లో చెప్పుకోవడానికి ఏ ఘనకార్యమూ లేనందువల్లే ప్రజల్ని మభ్యపెట్టి ఏమార్చి ఓట్లు గుంజుకునేందుకు దింపుడు కళ్ళెం ఆశతో ప్రయోగించిన పనికిమాలిన అస్త్రం ఇది. 19వ తేదీన జరిగిన లోకసభ ఎన్నికలు మొదటి దశలో బిజెపి దారుణంగా దెబ్బతింటుందన్న సర్వేలు రావడంతో మోడీ, బిజెపిలను నిస్పృహ ఆవహించింది. అందుకే రూటు మార్చి తమ అసలు రంగును బయటపెట్టుకున్నారు. హిందువుల్లో భయాందోళనలు సృష్టించి, విద్వేషాలు రగిల్చి గెలుపొందాలనే దురాశతో చేసిన జాతి వ్యతిరేక ప్రసంగం ఇది. ప్రధానమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహించి దేశ ఐక్యతను కాపాడాలి. దానికి బదులుగా ప్రజల్లో మత విద్వేషాలు రగిల్చి దేశాన్ని నిట్టనిలువునా చీల్చే ప్రయత్నం చేయడం నీతిమాలిన చర్య.

వి. శ్రీనివాసరావు

మోడీ వైఫల్యాల నుండి పక్కదారి పట్టించే యత్నం

మోడీ తప్పుడు వాగ్దానాలతో కళ్ళు తెరిచిన వివిధ తరగతుల ప్రజలు ఆందోళనలతో రోడ్డెక్కారు. ఈ కాలంలో ఢిల్లీ రైతాంగ పోరాటం, కార్మికుల సమ్మెలు, దళితులు, ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా తీవ్ర ప్రతిఘటనా ఉద్యమాలు జరిగాయి. మణిపూర్‌లో మత విద్వేషాలు పెంచి రక్తపాతాన్ని సృష్టించడం, మహిళలను నగ్నంగా ఊరేగించడం, దేశ ప్రజల ఈసడింపుకు గురైంది. కేజ్రీవాల్ అరెస్టుతో ప్రజల్లో బిజెపి కక్షపూరిత రాజకీయాలు బట్టబయలయ్యాయి. నిరుద్యోగం, అధిక ధరలు అరికట్టడానికి మోడీ సర్కార్ పూర్తిగా విఫలమైంది. ఈ వైఫల్యాలు ప్రజలకు అర్థమయ్యేకొద్దీ అభివృద్ధి, ఉగ్రవాదాన్ని ప్రక్కన పడేసి ముసుగు తొలగించి మతోన్మాదాన్ని నిస్సిగ్గుగా ప్రజలపై ప్రయోగిస్తున్నది. మెజారిటీ మతస్థులైన హిందువుల్లో తమ ఉనికి దెబ్బ తింటుందన్న భయాందోళనలను సృష్టించి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నది. రామజన్మభూమి నిర్మాణాన్ని ఒక గొప్ప ఘనతగా చూపెట్టుకుంటున్నది. అరేబియా మహాసముద్రంలో మునిగి ద్వారకను చూశాననడం, వారణాసిలో జ్ఞానవాపి వివాదాన్ని రేపడం, సిఎఎ నియమ నిబంధనలు రూపొందించి పౌరసత్వ చట్ట సవరణను ముందుకు తీసుకురావడం, ఏకరూప పౌరస్మృతి తెస్తాననడం, క్రిమినల్ చట్టాలకు హిందీ పేర్లు పెట్టి మార్చడం వగైరా చర్యలన్నీ ఈ కోవలోవే. ముస్లిం మైనారిటీలకు చొరబాటుదార్లుగా, అధిక సంతానాన్ని పుట్టించే వారిగా చూపడం హిందువులలో మతపరమైన భావోద్రేకాలను రెచ్చగొట్టడానికే.

స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటీష్‌వాళ్ళ అడుగులకు మడుగులొత్తి వారికి ఏజెంట్లుగా పనిచేసిన వారు, జాతిపిత మహాత్మా గాంధీ హంతకుల వారసుల నుండి దేశం ఇంతకు మించి ఏమి ఆశించగలదు. నాడు మత ఘర్షణలతో దేశం రెండుగా విడిపోతే అదే మత విద్వేషాలు పెంచి దేశాన్ని మరోసారి చీల్చి ఏ అమెరికాకో తాకట్టు పెట్టే దుష్ట పథకంతో బిజెపి ఇలా బరితెగించి వ్యవహరిస్తున్నది. బిజెపి చేతిలో దేశ సమైక్యత, సమగ్రత బలయ్యే ప్రమాదం కళ్ళ ముందు కనిపిస్తున్నది. మత సామరస్యాన్ని, జాతీయ ఐక్యతను కాపాడుకొంటేనే బలమైన భారతదేశం నిర్మితమవుతుంది. దేశాన్ని బలహీనపర్చే మోడీ వాఖ్యలను ప్రతి భారతీయుడూ ఖండించాలి. ఇది ముస్లింల సమస్య కాదు. హిందువులను ఉద్ధరించేది అంతకన్నా కాదు. హిందూ ముస్లిం ఘర్షణలు పెంచి రాజకీయ లబ్ధి పొందాలన్న బిజెపి దుష్ట పథకం.

నాటి బ్రిటీషు ఏజెంట్లే నేటి మతోన్మాదులు

1946-47లో దేశం విడిచి వెళ్ళక తప్పదని గ్రహించిన బ్రిటీష్ సామ్రాజ్యవాదులు వెదజల్లిన విషాన్ని ఇప్పటికీ ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి మతోన్మాదులు కాపాడుతూ వస్తున్నారు. స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటీష్‌వాళ్ళ అడుగులకు మడుగులొత్తి వారికి ఏజెంట్లుగా పనిచేసిన వారు, జాతిపిత మహాత్మా గాంధీ హంతకుల వారసుల నుండి దేశం ఇంతకు మించి ఏమి ఆశించగలదు. నాడు మత ఘర్షణలతో దేశం రెండుగా విడిపోతే అదే మత విద్వేషాలు పెంచి దేశాన్ని మరోసారి చీల్చి ఏ అమెరికాకో తాకట్టు పెట్టే దుష్ట పథకంతో బిజెపి ఇలా బరితెగించి వ్యవహరిస్తున్నది. బిజెపి చేతిలో దేశ సమైక్యత, సమగ్రత బలయ్యే ప్రమాదం కళ్ళ ముందు కనిపిస్తున్నది. మత సామరస్యాన్ని, జాతీయ ఐక్యతను కాపాడుకొంటేనే బలమైన భారతదేశం నిర్మితమవుతుంది. దేశాన్ని బలహీనపర్చే మోడీ వాఖ్యలను ప్రతి భారతీయుడూ ఖండించాలి. ఇది ముస్లింల సమస్య కాదు. హిందువులను ఉద్ధరించేది అంతకన్నా కాదు. హిందూ ముస్లిం ఘర్షణలు పెంచి రాజకీయ లబ్ధి పొందాలన్న బిజెపి దుష్ట పథకం. దాని పేరే హిందూత్వ అని ముద్దుగా పెట్టుకున్నారు. బిజెపి హిందూత్వ సిద్ధాంతానికి హిందువులకు ఏ సంబంధం లేదు. హిందూత్వ, హిందూయిజం రెండూ వేర్వేరని ఆర్‌ఎస్‌ఎస్ నాయకులే ప్రకటించుకున్నారు. హిందూత్వ అనే పదాన్ని ప్రవేశపెట్టిన సావర్కర్ కూడా అదే చెప్పాడు. హిందూత్వ బిజెపికి అధికారాన్ని సాధించి పెట్టే రాజకీయ పథకం. ఏ హిందువైనా ఈ దుష్ట వ్యూహం వలలో పడితే అది దేశాన్ని బలహీనపరుస్తుందని గుర్తించాలి.

వైసిపి-టిడిపిల అసలు రంగు

ప్రధాని ఓట్ల కోసం ఇంత దారుణంగా జాతి వ్యతిరేక ప్రకటనలు చేసినా మన రాష్ట్రంలోని రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలు-వైఎస్సార్‌సిపి, తెలుగుదేశం- స్పందించకపోవడం మరింత దారుణం. కేవలం మోడీకి భయపడి ఇంతకాలం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టినవారు ఇప్పుడు ఏకంగా జాతి ప్రయోజనాలనే పణంగా పెడుతున్నారు. మైనారిటీలను వంచిస్తున్నారు. బిజెపితో పొత్తు పెట్టుకున్న తెలుగుదేశం మౌనంగా వుండడమంటే తన లౌకికత్వానికి నీళ్ళొదలడమే. వైసిపి, టిడిపిల్లో ఉండే లౌకికవాదులు, దేశభక్తులు మోడీ వ్యాఖ్యలను తిరస్కరించాలి. మోడీని, ఆయన పార్టీ బిజెపిని ఆ బిజెపికి వంత పాడుతున్న మన రాష్ట్రంలోని పార్టీలను ఓడించేందుకు ఇప్పటికైనా ముందుకు రావాలి. మన రాష్ట్రంలో బిజెపి ప్రమాదం లేదని తక్కువ అంచనా వేస్తున్నవారు కళ్ళు తెరవాలి. ఒకసారి దేశం తగలబడితే ఆంధ్రప్రదేశ్ అందుకు అతీతంగా ఉండలేదు.

ఎన్నికల కమిషన్ నిర్జీవమైందా?

మోడీ వ్యాఖ్యలు ఎన్నికల కోడ్ (ఎంసిసి)కు వ్యతిరేకంగా ఉన్నా ఎన్నికల కమిషన్ స్పందించకపోవడం మరింత ఆందోళన కలిగించే విషయం. ప్రతి చిన్న వ్యాఖ్యకు ప్రతిపక్షాలపై విరుచుకుపడే ఎన్నికల కమిషన్ దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే ప్రమాదకరమైన ప్రధాని ప్రసంగంపై స్పందించకుండా మౌనంగా వుండడం దారుణం. ఇది ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. సిపిఐ(యం) ఢిల్లీ శాఖ, బృందాకరత్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినా నమోదు చేయకపోవడం చట్ట ధిక్కరణే. మొత్తం రాజ్యాంగ వ్యవస్థలన్నీ మోడీ ముందు మోకరిల్లడం రానున్న ప్రమాదానికి హెచ్చరిక.

గాలికి కొట్టుకుపోయిన అభివృద్ధి ఎజెండా అవినీతిలో బిజెపి

2014లో మొదటిసారి మోడీ జాతీయ రాజకీయాల్లో అడుగుపెట్టి ప్రధాని పదవికి అంగలు సాచినరోజు "అభివృద్ధి" అనే మంత్రదండంతో యువతను ఆకర్షించారు. రెండు కోట్ల ఉద్యోగాలొస్తాయని, విదేశాల నుండి దొంగ డబ్బు తెచ్చి పంచుతారని, అవినీతిని అరికడతారని, ధరలు తగ్గిస్తారని ఆశించిన జనం మొదటి ఐదేళ్ళలోనే తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆ వైఫల్యం నుండి ప్రజల దృష్టిని మళ్ళించడానికి 2019లో పుల్వామా ఘటన ఆసరా చేసుకొని పాకిస్తాన్ మీద సర్జికల్ స్ట్రైక్ పేరుతో ఉగ్రవాదాన్ని నిర్మూలించామన్న భ్రమలు సృష్టించి ప్రజల భావోద్రేకాలను ఓట్లుగా మల్చుకున్నారు. కాని ఉగ్రవాదం నిర్మూలించబడలేదు, ఆ పేరుతో కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు చేశారు. ఆ తరువాత జమ్మూ కాశ్మీర్‌లో పరిస్థితి మరింత దిగజారింది. పేద రైతుల భూముల్ని అదానీ, అంబానీలకు కట్టబెట్టేస్తున్నారు. చిన్న వ్యాపారస్థులు, యువత ఆధారపడి జీవిస్తున్న టూరిజాన్ని బడా కంపెనీల పరం చేసేశారు. దీంతో ప్రజల్లో అభద్రతాభావం పెరిగి ఉగ్రవాదం వైపు మళ్ళుతున్నారు. ఆనాడు జమ్మూ కాశ్మీర్ గవర్నర్‌గా పనిచేసిన బిజెపి నాయకుడు సత్యపాల్ మాలిక్ సైనికులను రోడ్డు మార్గాన పంపవద్దని విమానాల ద్వారా రవాణా చేయమని చెప్పినా వినకుండా మోడీ ప్రభుత్వం 40 మంది వీర జవాన్‌లను బలితీసుకుంది. ఈ వాస్తవాన్ని ఆ తరువాత అదే గవర్నర్ దేశ ప్రజల దృష్టికి తీసుకురావడంతో ఖంగుతిన్న బిజెపి ఆయనపైనా ఇ.డి అస్త్రాన్ని ప్రయోగించి బెదిరింపులకు దిగింది. 2019-24 మధ్య దేశం అభివృద్ధికి నోచుకోకపోగా గత 45 సంవత్సరాల్లో ఎన్నడూ లేనివిధంగా నిరుద్యోగం ప్రబలింది. ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపి దిగమింగిన వేల కోట్ల స్కామ్ మోడీ అసలు రూపాన్ని బట్టబయలు చేసింది.

ముంగిట్లో నిరంకుశత్వ ప్రమాదం

ప్రతిపక్షాలపైనా, తనను ప్రశ్నించినవారిమీద, వాస్తవాలు రాసే జర్నలిస్టులమీద ఇ.డి, ఐ.టి, సిబిఐ, ఎన్ఐఎ, ఉపా చట్టాలను ప్రయోగించి వారి గొంతు నొక్కుతున్నది. ఎన్నికలను ఒక తంతుగా మార్చేందుకు ఎలక్షన్ కమిషన్‌ను నియమించే హక్కు తన చేతిలో పెట్టుకుంది. ప్రజాస్వామ్యం గొంతు నులిమి నిరంకుశత్వాన్ని దేశంపై రుద్దుతున్నది. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మోడీ వైఫల్యాల నుండి దృష్టి మళ్ళించేందుకే ఒక పథకం ప్రకారం రాజస్థాన్‌లో ప్రసంగం చేసి తమ స్వార్థపూరిత రాజకీయ ఎజెండాను ప్రజలపై రుద్దుతున్నారు. రానున్న ఎన్నికల్లో ఈ దుష్ట పథకాన్ని ఓడించి దేశ భవిష్యత్తును, రాజ్యాంగాన్ని, ప్రజల ఐక్యతను కాపాడాల్సిన బాధ్యత ఓటర్లపై ఉంది.

/ వ్యాసకర్త సిపిఎం ఎ.పి రాష్ట్ర కార్యదర్శి /

అంతర్జాతీయం

చిన్న దేశం-పెద్ద సందేశం!

తాజా ఎన్నికల్లో అధికార పక్షం నాలుగింట మూడు వంతులకు పైగా స్థానాలు సాధించటంతో అలాంటి ముప్పు తొలగటమే గాక అధ్యక్షుడికి మరింత పట్టు దొరికింది. జనవరిలో చైనా పర్యటన జరిపిన ముయిజ్జు అనేక ఒప్పందాలు చేసుకున్నాడు. ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలను జనం బలపరిచినట్లు ఫలితాలు స్పష్టం చేశాయి. ఇంతవరకు మన దేశ పర్యటనకు రాలేదు. మాల్దీవులకు భారత్ స్నేహ హస్తం చాచేందుకు విముఖత చూపితే చైనాపై మరింతగా ఆధారపడతారని అంతర్జాతీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మాల్దీవులకు పర్యాటకులు వెళ్ల వద్దని అధికారికంగా మన ప్రభుత్వం చెప్పకపోయినా జరిగిన పరిణామాలను చూస్తే నష్టం జరిగిందన్నది స్పష్టం.

ఆదివారం ఏప్రిల్ 19, 2024న జరిగిన మాల్దీవుల పార్లమెంటు ఎన్నికల్లో విజేత చైనా అంటూ 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక శీర్షిక పెట్టింది. దాదాపు అన్ని పత్రికలూ చైనా అనుకూల పార్టీ సూపర్ మెజారిటీ సాధించినట్లు నివేదించాయి. పీపుల్స్ మజ్లిస్ (పార్లమెంటు)లోని 93 స్థానాలకు గాను (ఇది రాస్తున్న సమయానికి అధికారికంగా లెక్కింపు పూర్తి కాలేదు) పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ (పిఎన్‌సి), దాన్ని బలపరుస్తున్న వారికి 75, భారత అనుకూల మాల్దీవియన్ డెమోక్రటిక్ పార్టీకి 15 స్థానాలు వచ్చినట్లు వార్తా సంస్థలు తెలిపాయి. మొత్తం 368 మంది పోటీ చేశారు. వారిలో 130 మంది స్వతంత్రులు కాగా మిగిలిన వారు ఏడు రాజకీయ పార్టీలకు చెందిన వారు. 2019లో జరిగిన ఎన్నికల్లో మాల్దీవుల డెమోక్రటిక్ పార్టీ 45.83 శాతం ఓట్లతో 87 స్థానాలకు గాను 65 తెచ్చుకుంది. ఆ ఎన్నికల నాటికి నూతన పార్టీగా పిఎన్‌సి 6.63 శాతం ఓట్లు, మూడు సీట్లు తెచ్చుకుంది. గతేడాది సెప్టెంబరు 9న జరిగిన ఎన్నికల్లో ఎవరికీ అవసరమైన 50 .శాతంపైగా మెజారిటీ రాకపోవటంతో 30న జరిగిన తుది దఫా ఎన్నికల్లో ఈ పార్టీ నేత మహమ్మద్ ముయిజ్జు 54.04 శాతం ఓట్లతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు, నవంబరు 17న బాధ్యతలను స్వీకరించాడు.



ఎం. కోటేశ్వరరావు

అధ్యక్ష ఎన్నికలు, తాజాగా జరిగిన పార్లమెంటు ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. చిన్నదైనా పెద్దదైనా ఏ దేశంలోనూ విదేశాలతో సంబంధాల ప్రాతిపదికన ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవు. చైనా-భారత్ మధ్య పోటీగా ఇక్కడ జరిగాయి. అందుకే అసలు విజేత చైనా అన్నట్లుగా వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. "అధ్యక్ష ఎన్నికలు తమ పౌరుల దేశ భక్తికి ఒక ప్రతిబింబమని, మా ఇరుగు పొరుగు వారు, భాగస్వాములు తమ స్వాతంత్ర్యం, సర్వసత్తాకతను పూర్తిగా గౌరవించాలని ఇచ్చిన ఒక పిలుపు" అని పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి వ్యాఖ్యానించాడు. పార్లమెంటు ఎన్నికలు మరింత తీవ్రంగా జరిగాయి. చైనా బిఆర్ఐ పథకం కింద పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసిన గత ప్రభుత్వంలో గృహ శాఖ మంత్రిగా ముయిజ్జు పని చేశాడు. తాను అధికారానికి వస్తే రెండు దేశాల మధ్య మరో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతానని ఎంతో ముందుగానే ప్రకటించాడు. చెప్పినట్లుగానే భిన్నమైన రీతిలో వ్యవహరిస్తున్నాడు. గతంలో మాల్దీవుల్లో ఎవరు అధికారానికి వచ్చినా తొలి విదేశీ పర్యటన భారత్‌తోనే ప్రారంభమయ్యేది. అలాంటిది ముయిజ్జు తొలుత టర్కీ, తరువాత యుఏయి, చైనా పర్యటించాడు. 2019లో మనదేశంతో కుదుర్చుకున్న జల వాతావరణ (హైడ్రాలజీ) పరిశీలన పథకం నుంచి మాల్దీవులు వైదొలిగింది. అక్కడ ఉన్న కొద్ది మంది మన సైనికులను కూడా దశలవారీ మే 10వ తేదీలో వెనక్కు వెళ్లాలని కోరింది. రద్దీగా ఉండే తూర్పు-పశ్చిమ దేశాల నౌకా రవాణా మార్గంలో మాల్దీవులు కీలకమైన ప్రాంతంలో ఉంది. అమెరికా విశాల మిలిటరీ వ్యూహంలో హిందూ మహాసముద్రం ఎంతో ముఖ్యమైనది. బ్రిటీష్ ఆక్రమించిన మారిషస్‌కు చెందిన డిగో గార్సియా దీవులను అమెరికా తన ఆధీనంలోకి తెచ్చుకొని ఖాళీ చేసేందుకు మొరాయిస్తున్నది. అక్కడ ఒక సైనిక స్థావరాన్ని కూడా నిర్మించింది. మనదేశంలోని కన్యాకుమారికి ఆ దీవులు 1,796 కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. అది మన దేశంతో పాటు పరిసరాల్లోని అన్ని దేశాలకూ ఆందోళన కలిగించే అంశమే. బంగాళాఖాతం, హిందూ మహాసముద్రం, అరేబియా సముద్ర ప్రాంతంలోని కొన్ని దేశాలు అమెరికా పట్టునుంచి విడివడటం, అవి క్రమంగా చైనాకు సన్నిహితం కావటం పశ్చిమ దేశాలకు ఆందోళన కలిగిస్తోంది. తమ విదేశాంగ విధానంలో కొన్ని మార్పులు చేశాం తప్ప ఎవరివైపూ మొగ్గటం లేదని ముయిజ్జు ప్రకటించాడు.

మాల్దీవుల ప్రాంతానికి ఉన్న ప్రాధాన్యత కారణంగా 1965లో బ్రిటన్ ఆక్రమణ నుంచి స్వాతంత్ర్యం పొందిన తరువాత మన దేశం అన్ని రంగాలలో దగ్గరయ్యేందుకు చూసింది. 1988లో దాదాపు రెండు వందల మంది తమిళ ఉగ్రవాదులు మాల్దీవులకు వెళ్లి నాటి అధ్యక్షుడు అబ్దుల్ గయూమ్ మీద తిరుగుబాటు చేసి కీలకమైన ప్రాంతాలన్నింటినీ పట్టుకున్నారు. తమను ఆదుకోవాలని అనేక దేశాలను గయూమ్ కోరినా ఎవరూ ముందుకు రాలేదు. భారత్ స్పందించింది, ఆపరేషన్ కాక్టస్ పేరుతో కుట్రను విఫలం చేసి అనేక మంది కుట్రదారులను కాల్చి చంపి, కొందరిని బందీలుగా పట్టుకుంది. అప్పటి నుంచి సంబంధాలు మరింతగా బలపడ్డాయి. తరువాత జరిగిన పరిణామాల్లో దీవుల ఆర్థిక సమస్యలను, పౌరుల జీవితాలను మెరుగుపరచటంలో పాలకుల వైఫల్యం కారణంగా జనంలో అసంతృప్తి తలెత్తింది. సరిగ్గా అదే సమయంలో చైనా తన బిఆర్ఐ పథకాన్ని ముందుకు తెచ్చింది. ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్, అమెరికా, ఇతర పశ్చిమ దేశాల మాదిరి కఠినమైనవి కాకుండా సాధారణ షరతులతో ప్రాజెక్టులకు చైనా రుణాలు ఇచ్చింది. దాంతో 2013లో అధికారానికి వచ్చిన అబ్దుల్లా యామిన్ చైనాతో సంబంధాలను పెంచుకున్నాడు. 2018లో గెలిచిన ఇబ్రహీం సాలి భారత్‌కు పెద్ద పీట అనే విధానంతో మన దేశానికి సన్నిహితంగా భాగస్వామ్య ఒప్పందాలను చేసుకున్నాడు. అది ఎన్నికల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ప్రతిపక్షాలుగా ఉన్న మాల్దీవుల ప్రోగ్రెసివ్ పార్టీ, పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ ఒక కూటమిగా ఏర్పడి "భారత్‌ను బయటకు పంపాలి (భారత్ అవుట్)" అనే నినాదమిచ్చాయి. మన దేశం అనుసరించిన కొన్ని విధానాలు, అంతర్గత వ్యవహారాల్లో జోక్యంతో జనంలో ఉన్న భారత వ్యతిరేక మనోభావాలు కూడా దీనికి దోహదం చేశాయి. మన దేశానికి చెందిన జిఎంఆర్ కంపెనీ మాలెలోని విమానాశ్రయ అభివృద్ధి నిర్వహణ బాధ్యతలు తీసుకుంది. విదేశీ ప్రయాణీకులతో పాటు మాల్దీవుల పౌరుల మీద అభివృద్ధి పన్ను విధించటంతో అక్కడ వ్యతిరేకత వెల్లడైంది. దాని వెనుక మాజీ అధ్యక్షుడు నషీద్ మద్దతు ఉందని జనం భావించారు. అవినీతి ఆరోపణల కేసులో అరెస్టు కాకుండా తప్పించుకొనేందుకు అతగాడు భారత రాయబార కార్యాలయంలో ఆశ్రయం పొందాడు. అది కూడా జనంలో మనదేశం మీద వ్యతిరేకత పెరిగేందుకు దోహదం చేసింది.

అధ్యక్షుడు ముయిజ్జు అనుసరిస్తున్న విధానాలతో విభేధించిన ప్రతిపక్షం పార్లమెంటులో తనకు ఉన్న మెజారిటీని ఆధారం చేసుకొని అభిశంసన తీర్మానం ద్వారా తొలగించేందుకు కూడా చూసింది. తాజా ఎన్నికల్లో అధికార పక్షం నాలుగింట మూడు వంతులకు పైగా స్థానాలు సాధించటంతో అలాంటి ముప్పు తొలగటమే గాక అధ్యక్షుడికి మరింత పట్టు దొరికింది. జనవరిలో చైనా పర్యటన జరిపిన ముయిజ్జు అనేక ఒప్పందాలు చేసుకున్నాడు. ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలను జనం బలపరిచినట్లు ఫలితాలు స్పష్టం చేశాయి. ఇంతవరకు మన దేశ పర్యటనకు రాలేదు. మాల్దీవులకు భారత్ స్నేహ హస్తం చాచేందుకు విముఖత చూపితే చైనాపై మరింతగా ఆధారపడతారని అంతర్జాతీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మాల్దీవులకు పర్యాటకులు వెళ్ల వద్దని అధికారికంగా మన ప్రభుత్వం చెప్పకపోయినా జరిగిన పరిణామాలను చూస్తే నష్టం జరిగిందన్నది స్పష్టం. హనైమధూ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌తో సహా అనేక మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకాలలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయల వరకు మన దేశం పెట్టుబడులు ఉన్నాయి. వాటికి ఎలాంటి ముప్పు రాదు. మాల్దీవు ఎన్నికల్లో చైనా-భారత్‌లతో సంబంధాల గురించి పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అంత మాత్రాన వెల్లడైన తీర్పును ఆ ఒక్క అంశానికే ఆపాదించటం, మన దేశానికి వ్యతిరేకంగా పరిగణించాల్సిన అవసరం లేదు. అభివృద్ధి పథకాలకు పెట్టుబడులు కావాలని కోరినపుడు అనేక పశ్చిమ దేశాలు అక్కడ హక్కులకు భంగం కలిగించే పాలకులు వున్నారంటూ నిరాకరించాయి. ఆ సమయంలో చైనా ముందుకు వచ్చింది. హక్కులు, పాలన అనేది ఆయా దేశాల అంతర్గత వ్యవహారాలు, వాటికి పెట్టుబడులను ముడి పెడితే రాజకీయ పరిణామాలు, పర్యవసానాలు ఎలా ఉండేది చెప్పలేము.

జనవాక్యం

జీడి రైతు కుదేలు

రాష్ట్రంలో ఉత్తరాంధ్రలోనే ఎక్కువగా రైతులు జీడిపప్పు పంటను సాగు చేస్తున్నారు. జీడిపప్పు పంట పెట్టుబడి వ్యయం కూడా భారీగా పెరిగిపోయింది. మందుల పిచికారీ, జీడిపప్పు సేకరణ వ్యయాలు మొదలైనవి రైతుకి తడిసి మోపె డౌతున్నాయ్. తీరా పంట చేతికి వచ్చి అమ్మే సమయంలో దళారీలు, వ్యాపారస్థులు ఏకమై పంట ధరను తగ్గించివేసి చాలా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. ముడి జీడిపప్పును వాళ్ళు తీసుకెళ్లి మిల్లులలో వాటిని ప్రాసెసింగ్ చేసి రైతుల దగ్గర కొన్న ధర కంటే దాదాపు ఏడెనిమిది రెట్లు అధిక ధరకు అమ్ముకుంటున్నారు. పంట పండించిన రైతు తాను పెట్టిన పెట్టుబడిని తిరిగి పొందడం కోసం ఆపసోపాలు పడుతున్నారు. ఇలా వుండగా మధ్యలో దళారీలు మాత్రం హాయిగా అధిక లాభాలు సంపాదిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దీని పైన దృష్టి సారించి పంటకు ప్రభుత్వమే మద్దతు ధర కల్పించాలి. ప్రభుత్వమే పంటను కొనుగోలు చేసి జీడిపప్పు రైతులను ఆదుకోవాలి.

- గాలి సునీల్ కుమార్ రెడ్డి,
శ్రీకాకుళం.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

ఎన్యూమరేషన్ నిర్వహించడం లేదు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-సింగరాయకొండ (ప్రకాశం జిల్లా)

సముద్ర వేట నిషేధ సమయంలో ఎన్యూమరేషన్‌కు సంబంధించి 'పంచాయతీ సెక్రటరీ, వలంటీర్లతో ఎన్యూమరేషన్ చేయాలి' అంటూ ప్రకాశం జిల్లా మత్స్యశాఖ నుంచి వెలువడిన ఉత్తర్వులలో తప్పుగా పడిందని, దానిని సరిదిద్ది తర్వాత మళ్లీ ఉత్తర్వులిచ్చామని జిల్లా మత్స్యశాఖ అధికారి ఎ.చంద్రశేఖర్‌రెడ్డి వివరణ ఇచ్చారు. ఇది కేవలం టైపింగులో వచ్చిన పొరపాటు వల్ల అలా జరిగిందని వెల్లడించారు. మత్స్యకారులకు సంబంధించి ఎటువంటి ఎన్యూమరేషన్ నిర్వహించడం లేదని పేర్కొన్నారు. 'వలంటీర్లతో ఎన్యూమరేషనా..?' శీర్షికన మంగళవారం ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు జిల్లా మత్స్యశాఖ అధికారి స్పందించి పై వివరణ ఇచ్చారు.

పేదల పక్షపాతి జగన్ : రావెల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గతంలో ఎన్నడూ లేనంతగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా నిలిచిపోయారని మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు అన్నారు. జగన్‌పై దుష్ప్రచారం చేయడమే లక్ష్యంగా చంద్రబాబు పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. విద్య, వైద్య రంగాల్లో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులను జగన్ తెచ్చారన్నారు. డిఎస్‌సిపై మరోసారి ప్రజలను చంద్రబాబు మోసం చేస్తున్నారని వాసిరెడ్డి పద్మ విమర్శించారు. వడ్డెర్లకు సిఎం జగన్ ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని ఆ సంఘం జాతీయ అధ్యక్షులు తన్నీరు ధర్మరాజు అన్నారు.

ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వాలి

- సిఇఒకు ఎన్‌డిఎ ఫిర్యాదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మే ఒకటిన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు వారి ఇళ్ల వద్దే పింఛను పంపిణీ చేసేటట్లు చర్యలు చేపట్టాలని ఇసికి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య నేతృత్వంలోని ప్రతినిధుల బృందం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సిఇఒ ముఖేష్‌కుమార్ మీనాను మంగళవారం వారు కలిసి పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. నెల్లూరు జిల్లా సర్వేపల్లి వైసిపి అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్నేహితుని చేపల చెరువు వద్ద 4,500 మద్యం సీసాలు పోలీసులకు దొరికాయని, ఈ ఘటనపై నిష్పక్షికంగా విచారణ జరిపి కాకాణిని అరెస్టు చేయాలని సిఇఒను కోరామని వర్ల పేర్కొన్నారు. రాజీనామా చేసిన వలంటీర్లు ఎన్నికల పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోవడానికి వీలు లేదని అన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ, సిపియం, కాంగ్రెస్ కార్యకర్తలు

నామినేషన్ వేస్తున్న అభ్యర్థితోపాటు, నారాయణ, వి.శ్రీనివాసరావు తదితరులు

జగన్, చంద్రబాబుకు ఓట్లు అడిగే హక్కు లేదు

- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- ఉత్సాహంగా సిపిఐ గుంటూరు ఎంపి అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ నామినేషన్

ప్రజాశక్తి-గుంటూరు

రాజధాని అమరావతి అభివృద్ధి కాకపోవడానికి బిజెపి, టిడిపి, వైసిపిలే కారణమని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. చంద్రబాబు, జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరూ రాజధాని రైతులను నిలువునా ముంచారని, వారికి ఈ ప్రాంతంలో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ఇండియా వేదిక బలపరిచిన సిపిఐ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. గుంటూరు వెంకటేశ్వరా విజ్ఞాన మందిరం నుండి కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకూ సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్‌రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఎరుపు రంగు గొడుగులు, బెలూన్లు, జెండాలు చేతబూని కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అభ్యర్థిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. రాజధాని కోసం 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులు ఏటా దాదాపు రూ.45 వేల కోట్ల ఆదాయం కోల్పోయారని తెలిపారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మోడీకి ప్రత్యక్షంగా చంద్రబాబు, పరోక్షంగా జగన్ మద్దతు ఇస్తున్నారని వివరించారు. మోడీ ప్రధాని హోదాలో ఉండి కాంగ్రెస్ గెలిస్తే హిందువుల మహిళల మంగళసూత్రాలు లాక్కుంటారని వ్యాఖ్యానించడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు. మోడీ పాలన వల్ల రాజ్యాంగానికి, లౌకికతత్వానికి, ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశాన్ని మతప్రాతిపదికన చీల్చడానికి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. హిందువుల ఓట్లను ఏకం చేయడానికి ముస్లింలకు వ్యతిరేకంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. మోడీ వ్యాఖ్యలపై బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న జగన్, చంద్రబాబు వారి వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజధాని రైతులను మోసగించిన చంద్రబాబు, జగన్‌కు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించి, నూతన రాజకీయ ప్రత్యామ్నాయాన్ని చూపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ గుంటూరు తూర్పు అభ్యర్థి మస్తాన్‌వలి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ దేశంలోని సమస్యలను పట్టించుకోకుండా మత విద్వేషాలను రెచ్చగొడుతూ లబ్ధిపొందాలని చూస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు కె.నళినీకాంత్, కె.మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఎంపిగా గెలిస్తే ఉక్కు ప్రైవేటీకరణ అడ్డుకుంటాం

- కాంగ్రెస్ విశాఖ ఎంపి అభ్యర్థి సత్యారెడ్డి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ (విశాఖపట్నం)

తాను ఎంపిగా గెలిస్తే వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకుంటానని కాంగ్రెస్ విశాఖ ఎంపి అభ్యర్థి పులుసు సత్యనారాయణరెడ్డి (సత్యారెడ్డి) అన్నారు. ఇండియా వేదిక తరపున మంగళవారం ఆయన నామినేషన్ వేశారు. నామినేషన్ ర్యాలీలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో సత్యారెడ్డి మాట్లాడుతూ.. సిపిఎం, సిపిఐ, ఆప్ తదితర పార్టీలతో కలిసి ఇండియా వేదికగా తాము ఏర్పడి ఎన్నికలను ఎదుర్కొంటున్నామని చెప్పారు. సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు, సిపిఐ విశాఖ పశ్చిమ అభ్యర్థి ఎ.విమలతో పాటు మిగిలిన ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, ఆ పార్టీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఎ.విమల, సిపిఎం జిల్లా నాయకులు ఎం.సుబ్బారావు, వై.రాజు పాల్గొన్నారు.

అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న సత్యారెడ్డి

పాలిసెట్ గ్రాండ్ టెస్టును వినియోగించుకోండి

- సాంకేతిక విద్యాశాఖ కమిషనరు నాగరాణి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఏప్రిల్ 27న రాష్ట్రంలో పాలిసెట్ 2024 ఎంట్రాన్స్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నట్లు సాంకేతిక విద్యాశాఖ కమిషనరు చదలవాడ నాగరాణి వెల్లడించారు. పదోతరగతి తర్వాత ఉజ్వల భవిష్యత్, పిన్న వయసులోనే ఉద్యోగ అవకాశాలు పొందటానికి ఉత్తమమైన మార్గం పాలిటెక్నిక్ విద్య మాత్రమేనని, పాలిటెక్నిక్ విద్య పూర్తయిన వెంటనే సత్వర ఉపాధి అవకాశాలను కల్పించేందుకు వివిధ పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకున్నామని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో ప్రవేశం కోసం నిర్వహించే పాలిసెట్-2024 సన్నాహక, సన్నద్ధత కార్యక్రమంలో భాగంగా పాలిసెట్ గ్రాండ్ టెస్టును బుధవారం నిర్వహిస్తున్నామని, దీనికి ఎటువంటి ప్రవేశ రుసుము లేదని ఆమె తెలిపారు. పాలిటెక్నిక్‌లో చేరాలనుకునే ఏ విద్యార్థి అయినా ఈ సదావకాశాన్ని వినియోగించుకుని పరీక్షకు హాజరుకావచ్చని చెప్పారు. పాలిసెట్ ప్రవేశ పరీక్షపై పూర్తి అవగాహన ఉండేలా విద్యార్థులకు ఈ గ్రాండ్ టెస్టును నిర్వహిస్తున్నామన్నారు. కాగా, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ లెటరేటరీలను ఆధునీకరించామని, ఎన్‌బిఎ గుర్తింపు పొందిన 36 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ఈ విద్యా సంవత్సరం నుంచి మరింత మెరుగైన విద్యనందించేందుకు సాంకేతిక విద్యాశాఖ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

బకాయిలు చెల్లించకపోతే ఎన్‌పిఎలోకి..

- రాష్ట్రానికి హడ్కో లేఖ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

తమ బకాయిలను వెంటనే చెల్లించకపోతే ఎన్‌పిఎ (నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్) జాబితాలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని హడ్కో రాష్ట్ర ఆర్థికశాఖకు లేఖ రాసింది. కొద్ది రోజుల క్రితం అందిన ఈ లేఖ అధికారయంత్రాంగంలో చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో పలు రంగాల అభివృద్ధి పనులకు హడ్కో భారీగా రుణాలను అందించింది. ఇందులో రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ, రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లకు ఇచ్చిన నిధుల రుణ వాయిదాలను ఆయా సంస్థలు సకాలంలో చెల్లించకలేకపోతున్నాయి. దీనిపై గతంలో కూడా హడ్కో నుంచి అనేక దఫాలు లేఖలు అందాయి. ఎన్‌పిఎలోకి వెళ్లే చివరి నిముషాల్లో కొంత బకాయిలను చెల్లించడం, మళ్లీ తరువాత బకాయిల్లో జాప్యం చేయడం ఆనవాయితీగా మారిపోయింది. ఈ నేపథ్యంలోనే హడ్కో నుంచి మరోసారి లేఖ వచ్చింది. ఆ మూడు సంస్థల నుంచి 105.29 కోట్లు ఫిబ్రవరి నాటికి రావాల్సి ఉందని, ఏప్రిల్ వచ్చినా ఇంతవరకు ఆ మొత్తం తమకు అందలేదని హడ్కో పేర్కొంది. రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ నుంచి 35.82 కోట్లు, రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ నుంచి 36.87 కోట్లు, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి 32.60 కోట్లు తమకు రావాల్సిఉందని తెలిపింది, సకాలంలో బకాయిలు చెల్లించకపోతే ఎన్‌పిఎలోకి చేరిపోతాయని, దాని ప్రభావం ఇతర స్టేక్‌హోల్డర్స్‌పైనా పడుతుందని హడ్కో హెచ్చరించింది.

మదనంబేడు జడ్‌పి పాఠశాల ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

ఆ కామాంధుడు.. మాకొద్దు...!

- టీచర్‌ను తొలగించాలని విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి- సత్యవేడు (తిరుపతి జిల్లా)

లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఫిజికల్ సైన్స్ టీచర్ మాకొద్దంటూ తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడు జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ సురేష్ మాట్లాడుతూ...జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టీచర్‌గా పనిచేస్తున్న శ్యాముల్ జాన్.. బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుండడంతో 2019లో ప్రధానోపాధ్యాయులకు గ్రామ యువకులు ఫిర్యాదు చేశారని తెలిపారు. హెచ్‌ఎం మందలించినా ఉపాధ్యాయుడి ప్రవర్తనలో మార్పురాలేదన్నారు. ఓ విద్యార్థిని పట్ల లైంగిక వేధింపులకు పాల్పడినట్టు బయటపడడంతో హెచ్‌ఎంకు హాస్టల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టి తీసుకెళ్లడంతో గత ఏడాది సెప్టెంబర్‌లో శ్యాముల్‌ను సస్పెండ్ చేశారన్నారు. తర్వాత సస్పెన్షన్ ఎత్తివేసి 2024 జనవరిలో డిప్యూటేషన్‌పై సత్యవేడు బాలుర ఉన్నత పాఠశాలలో పోస్టింగ్ ఇచ్చారన్నారు. డిప్యుటేషన్ ఉత్తర్వులు రద్దు కావడంతో మంగళవారం మదనంబేడు జడ్‌పి ఉన్నత పాఠశాలకు శ్యాముల్ వచ్చాడని తెలిపారు. శ్యాముల్ రాకను నిరసిస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల ప్రాంగణంలో బైఠాయించి ఆందోళనకు దిగారు. బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న టీచర్‌ను తొలగించాలని హెచ్‌ఎంకు గ్రామస్తులు, విద్యార్థులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళలకు రూ.పది లక్షలు వడ్డీ లేని రుణాలు

- సోలార్ విద్యుత్ సంస్కరణలు తీసుకొస్తాం
- ప్రజాగళం సభల్లో చంద్రబాబు

ప్రజాశక్తి - యంత్రాంగం

టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి వస్తే డ్వాక్రా మహిళలకు రూ.పది లక్షలు వడ్డీలేని రుణం ఇస్తామని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీటి సరఫరా చేసేందుకు కృషి చేస్తామన్నారు. సోలార్ విద్యుత్ సంస్కరణలు తీసుకువస్తామని ప్రకటించారు. వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ విద్యుత్‌ను అందిస్తామని, మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అమ్మి అన్నదాతలు ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. వచ్చే నెల ఒకటో తేదీనే పింఛన్‌ను ఇంటి వద్ద పంపిణీ చేయాలని, శవ రాజకీయాలు చేయొద్దన్నారు. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం బొండపల్లిలో మహిళా ప్రజాగళం, శ్రీకాకుళం జిల్లా పాతపట్నం, ఆమదాలవలసలో నిర్వహించిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేశామన్నారు. యువత గంజాయికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దీనికి వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. మద్యం మత్తులో మహిళలపై దాడులు, వేధింపులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి విముక్త పాలనకు ప్రతి మహిళా కంకణం కట్టుకోవాలని కోరారు. వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని, అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, పంటలకు బీమా అమలు చేస్తామని, వ్యవసాయాధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని పంట ఖర్చులు తగ్గిస్తామని చెప్పారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొమ్మిదిసార్లు కరెంటు ఛార్జీలు పెంచారని, గతంలో రూ.200 వస్తే, ప్రస్తుతం రూ.వెయ్యి దాటి వస్తోందని వివరించారు. రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో జె-బ్రాండ్ మద్యం అమ్మకాలు చేసిన వారి వివరాలు తమ దగ్గర ఉన్నాయని, వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందని, అన్ని వ్యవస్థలను జగన్ నాశనం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో వేలాది ఎకరాలను 22-ఎలో పెట్టి ఆక్రమించుకున్నారని, ఇది ఒక పెద్ద కుంభకోణమని ఆరోపించారు. ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని, పెన్షనర్లకు ఒకటో తేదీనే పెన్షన్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి రివర్స్ పిఆర్‌సిని తెచ్చారని, తాము అధికారంలోకి వస్తే పిఆర్‌సిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. తండ్రి ఆస్తిని చెల్లికి అప్పుగా ఇచ్చిన వ్యక్తి మహిళలకు ఇంకేం న్యాయం చేస్తారని జగన్‌ను ఉద్దేశించి విమర్శించారు. సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, గజపతినగరం అసెంబ్లీ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, పాతపట్నం, ఆమదాలవలస అసెంబ్లీ అభ్యర్థులు మామిడి గోవిందరావు, కూన రవికుమార్ పాల్గొన్నారు.

పాతపట్నం సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు నాయుడు

దళితులపై పెరిగిన దాడులు

- టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో దళితులపై అరాచకాలు, దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ దళితులపై దాడులు, హత్యలు ఏమాత్రం ఆగటం లేదని టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు ఆరోపించారు. మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ఆయన.. రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోతామనే భయంతోనే, దళితులపై దాడుల చేసి ఎన్నికల్లో గెలవాలని జగన్ చూస్తున్నారన్నారు. జగన్ ఉత్తరాంధ్ర పర్యటన వెలవెలబోయిందని, ఉత్తరాంధ్ర ప్రజలు జగన్‌ను తిరస్కరించినట్లు ఆయన సిద్ధం సభలు చూస్తేనే అర్థమవుతుందని అన్నారు. టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ.. ఉత్తరాంధ్రలో వనరులన్నింటినీ జగన్ రెడ్డి ముఠా దోపిడీ చేసిందని, పెట్టుబడులను తరిమేసి గంజాయికి, డ్రగ్స్‌కు ఉత్తరాంధ్రను అడ్డాగా మార్చేశారని ఆరోపించారు.

రథోత్సవంలో పాల్గొన్న ప్రజలు

వైభవంగా శ్రీకోదండరాముని రథోత్సవం

ప్రజాశక్తి-ఒంటిమిట్ట (వైఎస్ఆర్ జిల్లా)

వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్టలోని శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు మంగళవారం శ్రీకోదండరామస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సీతా లక్ష్మణ సమేత కోదండరాముల వారితో జరిగిన ఈ రథోత్సవం ఉదయం 10.15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగిసింది. భజన బృందాలు, చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా యాత్రికులు రథాన్ని లాగారు. అడుగడుగునా జనం కర్పూర నీరాజనాలు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ నవీన్, ఇంజనీరింగ్ అధికారులు, పెద్ద సంఖ్యలో సందర్శకులు పాల్గొన్నారు.

వ్యవసాయ ఎగుమతుల్లో 9% పతనం

న్యూఢిల్లీ : భారత వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్లో పతనం చోటు చేసుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి సమయంలో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు 8.8 శాతం క్షీణించి 43.7 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఎర్ర సముద్ర సంక్షోభం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం పరిణామాలకు తోడు బియ్యం, గోధుమలు, పంచదార వంటి కీలక వస్తువుల ఎగుమతులపై విధించిన పరిమితుల వల్ల పతనం చోటు చేసుకుంది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గణంకాల ప్రకారం.. 2022-23 ఇదే 11 మాసాల్లో 47.9 బిలియన్ డాలర్ల వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు జరిగాయి.

భారత వ్యవసాయ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)లోనూ భారీ తగ్గుదల చోటు చేసుకుంది. 2022-23లో 4.7 శాతం వృద్ధిని సాధించగా.. 2023-24లో కేవలం 0.7 శాతం పెరుగుదలను నమోదు చేసింది.

అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎపిఇడిఎ) జాబితాలోని 24 ప్రధాన వస్తువులలో 17 ఉత్పత్తులు సానుకూల వృద్ధిని నమోదు చేశాయి. తాజా పండ్లు, గేదె మాంసం, ప్రాసెస్ చేసిన కూరగాయలు, బాస్మతి బియ్యం, అరటిపండ్లు ఎగుమతుల్లో వృద్ధి చోటు చేసుకుంది.

గత ఆర్థిక సంవత్సరంలో బియ్యం, గోధుమలు, చక్కెర, ఉల్లి వంటి వస్తువులపై ఆంక్షలతో సుమారు 5-6 బిలియన్ డాలర్ల వ్యవసాయ ఎగుమతులను దెబ్బతీశాయని ఒక అధికారి తెలిపారు. 2022-23 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి కాలంలో 4.2 బిలియన్ డాలర్ల బాస్మతీ బియ్యం ఎగుమతయ్యాయి. 2023-24 ఇదే సమయంలో 22 శాతం వృద్ధితో 5.2 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి.

ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ఎగుమతులపై ఎటువంటి ప్రభావం చూపలేదని ఓ అధికారి తెలిపారు. అధిక విలువ కలిగిన ఇండియన్ బ్రాండ్‌ల సరఫరాలో మంచి వృద్ధిని సాధించడంతో పాటు భారతీయ ఆల్కహాలిక్ పానీయాల ఎగుమతుల్లోనూ పెరుగుదల చోటు చేసుకుందన్నారు.

ప్రపంచం 2022లో 113.66 బిలియన్ల విలువైన ఆల్కహాలిక్ పానీయాలను దిగుమతి చేసుకుంది. కాగా.. భారతదేశ ఎగుమతులు 2022లో 180 మిలియన్లుగా నమోదయ్యాయి. ఆల్కహాలిక్ పానీయాల ప్రపంచ ఎగుమతులలో భారతదేశం ప్రస్తుతం 40వ స్థానంలో ఉంది.

Vikas Lifecare Ltd.
V-Care

వికాస్ లైఫ్‌కేర్ ఆగ్రో డివిజన్‌కు భారీ ఆర్డర్

హైదరాబాద్ : రీసైక్లింగ్ ప్లాస్టిక్ రంగంలో ఉన్న వికాస్ లైఫ్‌కేర్ లిమిటెడ్ తన ఆగ్రో ప్రొడక్ట్స్ డివిజన్‌కు భారీ ఆర్డర్ దక్కినట్లు వెల్లడించింది. ప్రీమియం, ఆర్గానిక్ రైస్ సెగ్మెంట్‌లలో సుమారు రూ.50 కోట్ల విలువైన బియ్యం ఆర్డర్‌ను పొందినట్లు పేర్కొంది. ఇందులో రూ.40 కోట్ల విలువ చేసే ప్రీమియం బియ్యం రకాలను సరఫరా చేయాల్సి ఉందని పేర్కొంది. మిగిలిన రూ.10 కోట్ల ఆర్గానిక్ బ్రీడ్స్ ఆఫ్ రైస్ కోసం ఆర్డర్‌ను పొందినట్లు తెలిపింది. ఏడాదికేడాదితో పోల్చితే ఆ సంస్థ 20 శాతం వృద్ధిని అంచనా వేస్తోంది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.360 కోట్ల రెవెన్యూ సాధించింది. ప్రస్తుత 2024-25లో రూ.450 కోట్ల రెవెన్యూను లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం సామర్థ్యాలు పెంచుకోవడం, మార్కెట్లను విస్తరించుకోవాలని నిర్దేశించుకుంది.

విమానంలో పిల్లలకు తల్లిదండ్రుల పక్కనే సీటు

- డిజిసిఎ ఆదేశాలు

న్యూఢిల్లీ : విమాన ప్రయాణంలో 12 ఏళ్ల లోపు పిల్లలకు తల్లిదండ్రుల పక్కనే సీటును కేటాయించాలని ఎయిర్‌లైన్స్ కంపెనీలకు డైరెక్టర్ జనరల్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) ఆదేశాలు జారీ చేసింది. తల్లిదండ్రులు, సంరక్షకులతో పిల్లలు ప్రయాణించిన సందర్భాల్లో చాలాసార్లు దూరంగా కూర్చోవాల్సిన పరిస్థితి వస్తోందంటూ ఫిర్యాదులు రావడంతో డిజిసిఎ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే పిల్లలకు తప్పనిసరిగా తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరి పక్కనే సీటును కేటాయించాలని తెలిపింది.

మసాల నమూనాల సేకరణ

న్యూఢిల్లీ : భారత్‌కు చెందిన రెండు కంపెనీల మసాల దినుసుల్లో క్యాన్సర్ కారకాలు ఉన్నాయని.. వాటిని నిషేధిస్తున్నామని సింగపూర్, హాంకాంగ్ ప్రకటించడంతో కేంద్రం అప్రమత్తమయ్యింది. ఈ నేపథ్యంలోనే ఎవరెస్ట్, ఎండిహెచ్ మసాల తయారీ కంపెనీలపై చర్యలకు ఉపక్రమించింది. ఆ రెండు కంపెనీలకు చెందిన అన్ని మసాలా దినుసుల తయారీ యూనిట్ల నుండి నమూనాలను సేకరించాలని ప్రభుత్వం ఫుడ్ కమిషనర్‌లను ఆదేశించింది. అదే విధంగా దేశంలోని అన్ని మసాల దినుసుల తయారీ యూనిట్ల నుంచి నమూనాలను సేకరిస్తున్నట్లు ప్రభుత్వ ఉన్నత వర్గాలు తెలిపాయి. ఈ విషయమై దేశంలోని ఫుడ్ కమిషనర్లందరినీ అప్రమత్తం చేశామని పేర్కొన్నాయి. నమూనాలను పరీక్షించి 20 రోజుల్లో ఫలితాలను వెల్లడించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

మూడో రోజూ మార్కెట్లకు లాభాలు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ లాభాలను ఆర్జించాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూలాంశాలతో మంగళవారం సెన్సెక్స్, నిఫ్టీలు రాణించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 89.84 పాయింట్ల లాభంతో 73,738కు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 32 పాయింట్ల లాభంతో 22,368 వద్ద ముగిసింది. బిఎస్ఇలో 2,224 షేర్లు లాభపడగా.. 1450 షేర్లు ఒత్తిడికి గురైయ్యాయి. మరోవైపు 109 సూచీలు యథాతథంగా నమోదయ్యాయి. సెన్సెక్స్ 30లో భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, మారుతీ సుజుకీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్ షేర్లు అధికంగా లాభపడగా.. మరోవైపు సన్‌ఫార్మా, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు అధిక నష్టాలు చవి చూసిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.



ప్రోవాచ్ నుంచి రెండు కొత్త మోడళ్లు

న్యూఢిల్లీ : లావా ఇంటర్నేషనల్‌కు చెందిన ఉప బ్రాండ్ ప్రోవాచ్ కొత్తగా రెండు మోడళ్లను ఆవిష్కరించింది. ప్రోవాచ్ జడ్ఎన్, ప్రోవాచ్ విఎన్‌లను విడుదల చేసింది. వీటి ధరలను వరుసగా రూ.2,599, రూ.1,999గా నిర్ణయించింది. ఏప్రిల్ 26 నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఇవి లభ్యమవుతాయని తెలిపింది. ఇవి నిరంతర వినియోగము, వేగవంతమైన ఛార్జింగ్, అధిక మన్నికను కలిగి ఉంటాయని ఆ కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

పెగాసిస్ ప్రకంపనలు

- ఎన్నికల ముందు రచ్చ
- బిజెపి, బిఆర్ఎస్, టిడిపి, వైసిపి బెంబేలు

రాజకీయాల్లో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పెగాసిస్ ప్రకంపనలు బిజెపి, బిఆర్ఎస్, టిడిపి, వైసిపి.. నాలుగు పార్టీలనూ దడ పుట్టిస్తున్నాయి. గత పదేళ్లల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, తెలంగాణాలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న టిడిపి, వైసిపిలు తమ రాజకీయ ప్రత్యర్థుల ఫోన్ల ట్యాపింగ్, హ్యాకింగ్‌నకు పాల్పడ్డాయని పరస్పర ఆరోపణలెదుర్కొంటున్నాయి. అందుకు అధునాతన సాంకేతిక పరికరాలను, పెగాసిస్ స్పైవేర్ వంటి వాటిని అనధికారికంగా వినియోగించారని విమర్శలొస్తున్నాయి. ఇజ్రాయిల్ దేశానికి చెందిన ఎన్ఎస్ఒ అనే సంస్థ పెగాసిస్ స్పైవేర్‌ను రూపొందించి, ముప్పైకిపైగా దేశాలకు విక్రయించిందని, ఆయా దేశాల్లోని పలువురు రాజకీయ నాయకుల, హక్కుల కార్యకర్తల, న్యాయవాదుల, జర్నలిస్టుల ఫోన్లను హ్యాక్ చేశారని 2022లో మీడియా బయట పెట్టింది. పెగాసిస్‌ను ఇండియాకు కూడా సరఫరా చేశారని, అక్కడ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, పశ్చిమబెంగాల్ సిఎం మమత, సహా పలు పార్టీల నేతల, జర్నలిస్టుల, హక్కుల కార్యకర్తల వంటి వారి ఫోన్లను హ్యాక్ చేశారని దుమారం లేచింది. స్పైవేర్‌ను తయారు చేసిన ఇజ్రాయిల్ సంస్థ ఎన్ఎస్ఒ 'తాము ప్రభుత్వ సంస్థలకే అమ్మాం' అని ప్రకటించడంతో మోడీ ప్రభుత్వం కొనుగోలు చేసిందని విపక్షాలు అప్పట్లో పార్లమెంట్‌ను స్తంభింపజేశాయి. మోడీ సర్కారు నోరు మెదపలేదు. అనంతరం ఇజ్రాయిల్‌లో దర్యాప్తు ప్రారంభించడంతో మరొకసారి ఇక్కడి ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో నిలదీసినా కేంద్ర సర్కారు సమాధానం ఇవ్వలేదు.

తెలంగాణాలో ఫోన్ ట్యాపింగ్ కేసులతో...

తెలంగాణాలో కాంగ్రెస్ సర్కారు వచ్చాక గడచిన పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నేతల, వ్యాపారుల ఫోన్లు ట్యాప్ అయ్యాయని విచారణలో తేల్చింది. పలువురు పోలీస్ అధికారులను అరెస్ట్ చేసింది. తెలంగాణాలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయట పడటంతో ఎపిలో కూడా తమ ఫోన్లను వైసిపి సర్కార్ ట్యాప్ చేసిందని టిడిపి నేత నారా లోకేష్ పోలీసులకు, ఇసికి ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా టిడిపి ప్రభుత్వం పెగాసిస్‌ను ప్రయోగించి ప్రతిపక్షంలో ఉండగా తమ ఫోన్లు ట్యాప్ చేసిందని ఇంతకుముందు అసెంబ్లీలో వైసిపి చర్చ లేవదీసింది. అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ ఎబి వెంకటేశ్వరరావు ఇజ్రాయిల్ నుంచి పెగాసిస్‌ను కొనుగోలు చేశారని ఆరోపించింది. ఆ విషయాన్ని గుర్తు చేస్తూ ఇప్పుడు వైసిపి నేతలు టిడిపిపై విమర్శలు చేస్తున్నారు. అలాగే తెలంగాణాలో ఓటుకునోటు కేసు విషయంలో తమ ఫోన్లను అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ట్యాప్ చేసిందని నాటి ఎపి టిడిపి ప్రభుత్వం కేసులు పెట్టింది.

అందరి వేళ్లూ బిజెపి వైపే...

ఈ మొత్తంలో ట్విస్ట్ ఏంటంటే... ఇజ్రాయిల్ సంస్థ తాము ప్రభుత్వ సంస్థలకే స్పైవేర్‌ను అమ్మానంది. ఒక దేశం నుంచి ఇంకో దేశం స్పైవేర్‌ను కొనుగోలు చేయాలంటే కేంద్రం ఆధ్వర్యంలోనే జరుగుతుంది. దాంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, బిఆర్ఎస్, టిడిపి, వైసిపి నలుగురూ కలిసే అక్రమంగా తమ ప్రత్యర్థుల ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడ్డారని ప్రజలు అనుమా నిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు కర్ణాటకలో కాంగ్రెస్–జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చడానికి, ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న ఇతర రాష్ట్రాల్లో ఆ ప్రభుత్వాలను అస్థిరం పర్చడానికి, పడగొట్టడానికి బిజెపి ఫోన్ ట్యాపింగ్, హ్యాకింగ్‌లకు పాల్పడిందని ఆయా రాష్ట్రాల్లోని విపక్ష నేతలు ఎప్పటి నుంచో ఆరోపిస్తున్నారు.

- ఎలక్షన్ డెస్క్

వయనాడ్‌లో అనీ రాజా

- రాహుల్‌గాంధీని ఢీకొంటున్న ఎల్‌డిఎఫ్ అభ్యర్థి
- విద్యార్థి, మహిళా ఉద్యమ నేత
- సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా సతీమణి

కేరళ వాయనాడ్ లోక్‌సభ స్థానం దేశంలోనే ప్రతిష్టాత్మకంగా మారింది. అందుక్కారణం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇక్కడి నుంచి రెండవ తడవ పోటీ చేయడమే. సహజంగానే రాహుల్ గాంధీపై ప్రత్యర్థి ఎవరని అందరూ ఆసక్తికనబరుస్తారు. వయనాడ్‌లో రాహుల్‌గాంధీని ఢీకొంటున్నది ఎల్‌డిఎఫ్ బలపర్చిన సిపిఐ అభ్యర్థి అనీరాజా. సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా సతీమణి. దేశంలో ఫాసిస్టు వ్యతిరేక పోరాటాల్లో అగ్రగామిగా నిలిచిన అనీ రాజా జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) జాతీయ కార్యదర్శిగా, సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గానికి వామపక్ష ప్రజాతంత్ర కూటమి (ఎల్‌డిఎఫ్) బలపరిచిన సిపిఐ అభ్యర్థిగా అన్నిరాజా పోటీ చేస్తున్నారు. ఆమె సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా జీవిత భాగస్వామి. వారి కుమార్తె అపరాజిత సైతం ఎఐఎస్ఎఫ్ నాయకురాలు.

విద్యార్థి ఉద్యమం నుంచి...

అనీరాజా కన్నూర్ జిల్లా ఇరిట్టి అరళం వట్టపరంప్ ఇటిక్కికి చెందిన థామస్, మారియా దంపతుల కుమార్తె. కరికోటక్కరి సెయింట్ థామస్ ఉన్నత పాఠశాల, దేవమాత కళాశాలలో విద్యాభ్యాసం చేశారు. చదువుకునే రోజుల్లోనే రాజకీయాల్లో పనిచేయడం మొదలుపెట్టారు. సిపిఐ విద్యార్థి విభాగం ఎఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శిగా పని చేశారు. మహిళాసంఘం జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. యుడిఎఫ్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ 51 మంది గ్రాడ్యుయేట్ బాలికల బృందంతో కాసర్‌గోడ్ నుండి తిరువనంతపురం వరకు 33 రోజుల పాటు పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్రకు మహిళా సంఘం యువ నాయకురాలు ఆర్ లతాదేవి నాయకత్వం వహించారు. 1990 జనవరి 7న డి రాజాతో వివాహం అయ్యాక ఢిల్లీకి వెళ్లి ఉద్యోగాలు చేశారు. బిఇడి పట్టభద్రురాలై ఉపాధ్యాయురాలిగా చేరి ఆకాశవాణిలో వార్తలు చదివి అనువదించారు. డి రాజా తమిళనాడు నుండి ఎంపి అయిన తరువాత పూర్తి రాజకీయ కార్యకలాపాల్లోకి వచ్చారు. దేశంలో, ముఖ్యంగా ఉత్తర భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో మహిళల కోసం కృషి ఇప్పటికీ కొనసాగిస్తున్నారు.

పలు కేసులు... ప్రభుత్వ నిర్బంధాలు

మణిపూంలో అల్లర్లకు వ్యతిరేకంగా అక్కడికి చేరుకొని శాంతిని నెలకొల్పేందుకు కృషి చేశారు. రైతుల పోరాటం, ప్రజల జోక్యం వంటి పోరాటాలకు నాయకత్వం వహిస్తున్నారు. మణిపూర్ అల్లర్లకు నిరసనగా ఆందోళనకు నాయకత్వం వహించినందుకు పోలీసులు ఆమెపై దేశద్రోహం కేసు పెట్టారు. ఢిల్లీలో గూండాలు, పోలీసులు కొట్టినప్పుడూ, జార్ఖండ్‌లో మావోయిస్టు తీవ్రవాదిగా ముద్రపడినప్పుడూ, జెఎన్‌యులో చదువుతున్న తన కూతురు అపరాజితను ఐఎస్ఐ టెర్రరిస్టు అని పిలిచినప్పుడూ అన్నీరాజా వెనకడుగు వేయలేదు. సాంప్రదాయిక క్రైస్తవ కుటుంబ నేపథ్యం కలిగినందున, కమ్యూనిస్టు రాజకీయాల్లో పని చేరేందుకు పోరాటం చేయాల్సి వచ్చింది. ఆమె తండ్రి థామస్ రైతు సంఘం కార్యకర్త అయినందున సాధారణంగా వ్యతిరేకత లేదు. ఇర్తిలో ప్యారలల్ కాలేజీ ఉద్యమంలో అన్నీరాజా ముందున్నారు. ప్రభుత్వ విద్యావిధానానికి వ్యతిరేకంగా జరిగిన పోరాట సమయంలో పోలీసులను ఎదుర్కొన్నారు. ఆ రోజు పోలీసులు జీపులోకి పడేసేటప్పుడు గాయపడ్డారు. బిఎ చదువుతున్న సమయంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 22 ఏళ్లకే పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పని చేశారు. అనంతరం మహిళా సంఘం ఉత్తర ప్రాంత కార్యదర్శిగా, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పనిచేశారు.

(జగదీష్, ప్రజాశక్తి)

మేం చొరబాటుదారులం కాదు : అక్బరుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్ : ప్రధాని మోడీ రెండు రోజుల క్రితం రాజస్థాన్ బాన్స్‌వారాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన బహిరంగ సభలో ముస్లింలను చొరబాటుదారులని వ్యాఖ్యానించారు. మోడీ చేసిన ఈ విద్వేషపూరిత వ్యాఖ్యలకు ఎంఐఎం నేత, ఎంఎల్ఎ అక్బరుద్దీన్ ఒవైసీ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేవలం ముస్లింలు మాత్రమే పిల్లలను అధికంగా కంటున్నారా? వారు మాత్రమే దేశంలోకి అక్రమంగా చొరబడుతున్నారా? అంటూ మోడీని ప్రశ్నించారు. బిజెపి నేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయికి ఏడుగురు సోదర సోదరీమణులు ఉన్నారనే విషయం తెలుసా? అని ఆయన ప్రశ్నించారు.

యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ తల్లిదండ్రులకు కూడా ఏడుగురు సంతానం. అమిత్‌షాకు కూడా ఏడుగురు సోదరసోదరీమణులున్నారు. ఇక ప్రధాని మోడీ తల్లి కూడా ఆరుగురు పిల్లలకు జన్మనిచ్చింది అని ఆయన గుర్తు చేశారు. ఈ దేశంలో చారిత్రక కట్టడాలుగా పేరొందిన తాజ్‌మహల్, ఖుతుబ్‌మినార్, జామా మసీదు, చార్మినార్ వంటి నిర్మాణాలను ముస్లింలే నిర్మించారు. వాటిని అద్భుతంగా, సుందరంగా తీర్చిద్దింది కూడా ముస్లింలే. మేమేమీ చొరబాటుదారులం కాదు. ఈ దేశం తమ దేశమని, ఎప్పటికీ తమదే అవుతుందని అక్బరుద్దీన్ అన్నారు.

జార్ఖండ్‌లో బిజెపికి ఎదురుగాలి

- చర్చనీయాంశమైన మాజీ సిఎం హేమంత్ సోరెన్ అరెస్ట్
- ఆదివాసీల్లో జెఎంఎం పట్ల సానుభూతి
- మత చిచ్చు రేపుతున్న పరివార్

ఎలక్షన్ డెస్క్

అక్రమ కేసులు బనాయించి ఇండియా కూటమి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రభుత్వాలను అస్థిరపర్చడం, కీలక నాయకులను ఇబ్బంది పెడుతోంది కేంద్ర బిజెపి. మోడీ ప్రభుత్వ దుర్మార్గాలకు తొలుత బలైంది జెఎంఎం అగ్రనేత, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్. బిజెపి ఎంచుకున్న అక్రమ పద్ధతులు ఈ లోక్‌సభ ఎన్నికల్లో జార్ఖండ్‌లో జెఎంఎంకు అనుకూలంగా మారాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మాజీ సిఎం సోరెన్‌పై ప్రజల్లో సానుభూతి, బిజెపిలో అంతర్గతంగా ముఠా తగాదాలు వెరశి జార్ఖండ్‌లో బిజెపికి ఎదురుగాలి వీస్తోంది.

జార్ఖండ్‌లో 14 లోక్‌సభ స్థానాలున్నాయి. వాటికి నాలుగు, ఐదు, ఆరవ దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మిత్రపక్షంతో కలిసి బిజెపి 13 స్థానాల్లో పోటీ చేస్తుండగా, ఎజెఎస్‌యు ఒక స్థానంలో పోటీ చేస్తోంది. మరోవైపు ఇండియా బ్లాక్ పార్టీల మధ్య సీట్ల సర్దుబాట్లు కుదిరాయి. జెఎంఎం 5, కాంగ్రెస్ 2, సిపిఎం, ఆర్‌జెడి చెరొక స్థానంలో పోటీ చేస్తున్నాయి. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన వినోద్‌కుమార్ సింగ్ సిపిఎం తరపున పోటీ చేస్తున్నారు.

గతంలో వచ్చినన్ని సీట్లు బిజెపికి అసాధ్యం

2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 11 సీట్లు, కాంగ్రెస్ 1, జెఎంఎం 1, ఎజెఎస్‌యు 1 స్థానాన్ని గెలుచుకున్నాయి. 2019లో అసెంబ్లీ ఎన్నికల్లో జెఎంఎం, కాంగ్రెస్, ఆర్‌జెడి కూటమికి 47 స్థానాలు లభించాయి. హేమంత్ సోరెన్‌ను మనీలాండరింగ్ కేసు నమోదు అయిన వెంటనే ఆయన అసెంబ్లీ సభ్యత్వాన్ని గవర్నర్ రద్దు చేశారు. బిజెపి సోరెన్ ప్రభుత్వాన్ని కూల్చాలని చూసినా విశ్వాస పరీక్షలో 48 ఓట్లు సాధించి అసెంబ్లీలో బల నిరూపణ చేసుకున్నారు. ఈ ఏడాది జనవరిలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై ఇ.డి. భూకుంభకోణం, మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. దాంతో సోరెన్ సిఎం పదవికి రాజీనామా చేశారు. ఆ మరుసటి రోజే ఆయన అరెస్టయ్యారు. జెఎంఎం కూటమి తరుపున చంపాయి సోరెన్ సిఎంగా ప్రమాణం చేశారు. వెంటనే ఆయన బలపరీక్ష నిరూపించుకోవాల్సిన నేపథ్యంలో బిజెపి నుంచి ఎమ్మెల్యేలను కాపాడుకోవాల్సి వచ్చింది. బిజెపి కుట్రలను ఎదుర్కొని చంపాయి సోరెన్ అసెంబ్లీలో బలపరీక్షలో నెగ్గారు.

బిజెపి కుట్రలు

కాగా గిరిజన జనాభా అధికంగా ఉన్న జార్ఖండ్‌లో మతం, తెగల మధ్య విద్వేషాలు రగిల్చేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తోంది. ఆదివాసీలను హిందువులుగా చూపాలన్న సంఘ్‌పరివార్ వైఖరిని జెఎంఎం వ్యతిరేకిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా బ్లాక్‌లో జెఎంఎం ఉంది.

బిజెపికి అది గిట్టనందునే అక్రమ కేసులతో ఇబ్బంది పెడుతోంది. కాగా హేమంత్ సోరెన్, ఆప్ చీఫ్, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ అరెస్టులను నిరసిస్తూ ఢిల్లీ రాంలీలా మైదానంలో ఇండియా బ్లాక్ నిర్వహించిన ర్యాలీలో సిఎం చంపాయి సోరెన్‌తో పాటు అరెస్టయిన మాజీ సిఎం హేమంత్ సోరెన్ భార్య పాల్గొన్నారు. ఈ పరిణామం లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావం చూపిస్తుందని చెబుతున్నారు. హేమంత్ అరెస్ట్ అనంతరం ఆదివాసీల్లో జెఎంఎంపై సానుభూతి పెరిగిందని అంచనా వేస్తున్నారు.

కమలం పార్టీలో అంతర్గత పోరు

సార్వత్రిక ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారికి సీట్లు కేటాయించడంతో అంతర్గత పోరు నెలకొంది. ఇటీవల జెఎంఎం నేత సోరెన్ కుటుంబానికి చెందిన సీతా సోరెన్ బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. సిట్టింగ్ ఎంపి సునిల్ సోరెన్‌ను పక్కనబెట్టి దుమ్కా సీటును సీతా సోరెన్‌కు బిజెపి కేటాయించింది. దాంతో సునిల్ అసంతృప్తిగా ఉన్నారు. మాజీ సిఎం హేమంత్ సోరెన్ దుమ్కా నుంచి పోటీలో నిలబడతారనే ఊహాగానాలు వస్తున్నాయి. హజారీబాగ్‌లోనూ సిట్టింగ్ ఎంపి జయంత్ సిన్హా సీటును ఆయనకు కాకుండా స్థానిక ఎమ్మెల్యే అనుచరులు జైశ్వల్‌కు బిజెపి కట్టబెట్టింది. దీంతో కార్యకర్తల్లో వ్యతిరేకత నెలకొంది. మాజీ సిఎం మధు కోడా సతీమణి గీతా కోరా కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరారు. సింగ్‌భుమ్ టిక్కెట్టు ఆమెకు కేటాయించడంతో పార్టీవర్గాల్లో అసంతృప్తి నెలకొంది. కెడెర్మ అభ్యర్థి అనుపమా దేవి ఆర్జెడీ నుంచి బిజెపిలో చేరారు. బిజెపి నేత జైప్రకాశ్‌బాయ్ పటేల్ కాంగ్రెస్‌లో చేరారు. కుంతి నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న సిట్టింగ్ ఎంపి అర్జున్ ముండాకు కాంగ్రెస్ నేత కలిచరణ్ నుంచి గట్టిపోటీ ఇవ్వనున్నారు.



కలం బాణాలు

సూరత్ లో బిజెపి ఏకగ్రీవం

అందరినీ తరిమినాక
ఎవరుందురు ఎదురు?
కాషాయం పార్టీకే
ఏకగ్రీవం బిరుదు!

విశ్వగురుని సీమలోన
వికృతమీ క్రీడ
జనస్వామ్య ముసుగులోన
నిరంకుశం నీడ

గుంటూరు టిడిపి అభ్యర్థికి అత్యధిక ఆస్తి

ఒకరినొకరు మించేలా
అభ్యర్థుల సంపద
పదవి పరుగు పందెంలో
ధనస్వాముల సరద

ఎన్నికలంటే ఇప్పుడు
నోట్లబావి వూట
అర్హత ఒకటేగాని
లేనోళ్ళకు టాట

థరూర్‌పై పోటీ..వామపక్షం తప్పు : ప్రకాశ్‌రాజ్

కమ్యూనిస్టు గడ్డపైన
కాంగీయుల ప్రతాపం
మహామేధ శశిథరూరు
తృతీయాంక ప్రవేశం

లౌకికస్ఫూర్తికి తూట్లు
పొడిచి నోళ్ళు ఎవరప్ష?
వాళ్ళ బదులు వీళ్ళపైన
పడతారే ప్రకాషా?

- తె.ర

ప్రజా సమస్యలే అజెండాగా పని చేస్తాం

- పాణ్యం అభివృద్ధికి కృషి
- 'ప్రజాశక్తి'తో సిపిఎం పాణ్యం అసెంబ్లీ అభ్యర్థి డి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

'అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎంను గెలిపిస్తే ప్రజా సమస్యలే అజెండాగా పనిచేస్తాం. పాణ్యం నియోజకవర్గంలో ఇప్పటికే పలు పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించాం. గెలిపిస్తే పాణ్యం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తాం' అని సిపిఎం పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి డి గౌస్ దేశాయ్ అన్నారు. ఎన్నికలు సందర్భంగా ఆయన ప్రజాశక్తి ప్రతినిధితో ముఖాముఖిగా మాట్లాడారు.

ప్రశ్న : ఏయే అంశాలతో ప్రచారంలో ముందుకు వెళుతున్నారు?

జవాబు : కల్లూరు అర్బన్ పరిధిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఎంఎ గఫూర్ సిపిఎం తరపున ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కర్నూలు నగరంలో ఎస్ఎస్ ట్యాంకు నిర్మించారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా రెండో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించాలని ప్రచారంలో డిమాండ్ చేస్తున్నాం. 2, 3 విడతల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 20 వేల మంది ఉన్నారు. వారికి వసతులు కల్పించాలని, డబ్బులు కట్టిన టిడ్కో లబ్ధిదారులకు ఇళ్లు స్వాధీనం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కర్నూలు నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం వై జంక్షన్ నుంచి నంద్యాల చెక్‌పోస్టు వరకు ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరుతున్నాం. హంద్రీ, వక్కెర వాగు, సుద్దవాగుల నీరు వర్షం వస్తే ఇళ్లలోకి వస్తుంది. వాటికి కరకట్టలు నిర్మించాలని, హంద్రీకి ఇరువైపులా రోడ్లు నిర్మిస్తే ట్రాఫిక్ మళ్లించడానికి ఉపయోగపడుతుందని ప్రచారంలో చెబుతున్నాం. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో ఇప్పటి వరకూ ఒక్క పరిశ్రమా రాలేదు. ఫార్మా, సిమెంట్, స్టీల్ పరిశ్రమలు వచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తాం. హంద్రీనీవా ద్వారా చెరువులకు నీరందించాలని, హంద్రీనీవాను వెడల్పు చేసి సాగునీరు అందించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం. సోలార్ ప్లాంట్, ఎపిఐఐసి కోసం భూములిచ్చిన వారికి నష్టపరిహారం కోసం కృషి చేస్తాం.

ప్ర : పాణ్యం నియోజకవర్గంలో సిపిఎం చేసిన పోరాటాలు ఏమిటి?

పాణ్యం నియోజకవర్గం శకునాలలో సోలార్‌కు భూములిచ్చిన వారికి నష్టపరిహారం కోసం తీవ్ర పోరాటం సాగించి న్యాయమైన నష్టపరిహారం సాధించాం. కల్లూరు మండలం గ్యాస్ పైప్‌లైన్ వెళ్లిన పొలాలకు నష్టపరిహారం కోసం పోరాటం సాగించి పరిహారం ఇప్పించాం. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని పోరాటం సాగించాం.

ప్ర : ప్రజలను, ఓటర్లను ఏమని అభ్యర్థించదలిచారు?

15 ఏళ్లుగా గెలిచిన వాళ్లు పాణ్యం అభివృద్ధిని పట్టించుకోవడం లేదు. ఎప్పుడు ఏ స్థలాన్ని ఎవరు కబ్జా చేస్తారోనని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. కబ్జాదారుల నుంచి భూములను కాపాడుతాం. దౌర్జన్యకారుల నుంచి రక్షణ కల్పిస్తాం. ప్రజా సమస్యలే అజెండాగా పనిచేస్తాం.

సుందరయ్య వారసత్వాన్ని కొనసాగిస్తాం

సిపిఎం గన్నవరం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు

రాష్ట్రంలో రాజకీయంగా గన్నవరం నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య మూడుసార్లు గెలిచారు. ఆయన తర్వాత ఈ నియోజకవర్గంలో మూడుసార్లు గెలిచిన నాయకుడు లేరు. ఈ క్రమంలో ప్రస్తుత ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ ఆద్మీ, ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థిగా కళ్లం వెంకటేశ్వరరావు పోటీ చేస్తున్నారు. ప్రజా సమస్యలపై సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఆయన అక్కడి ప్రజలకు సుపరిచితులే. నియోజకవర్గ సమస్యలు, రాజకీయ పరిస్థితులపై కళ్లం వెంటేశ్వరరావు 'ప్రజాశక్తి'తో మాట్లాడారు.

ప్రశ్న : గన్నవరం నియోజకవర్గ ప్రజల రాజకీయ చైతన్యం ఎలా ఉంది?

రాష్ట్ర రాజకీయాల్లో గన్నవరం అంటే ఒక బ్రాండ్. దానికి ఎర్రజెండా పోరాటాలు ఒక కారణం. గత చరిత్ర చూస్తే ఈ నియోజకవర్గంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండేది. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఎర్రజెండా ఆధ్వర్యాన పోరాటం చేసేవారు. మహనీయులు పుచ్చలపల్లి సుందరయ్య నడయాడిన నేల ఇది. అలాగే కమ్యూనిస్టు నాయకులు అట్లూరి శ్రీమన్నారాయణ, మానికొండ సూర్యావతి, ఇరుగు నోబుల్, గోర్జి జెజెరావు జనంలో ఉండి పనిచేశారు. సమస్యలపై ప్రశ్నించే తత్వాన్ని జనంలో పెంచారు. దానిని మేము కొనసాగిస్తున్నాం.

ప్రశ్న : నియోజకవర్గంలో ప్రధాన సమస్యలేంటి? వాటి పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకోవాల్సి ఉంది?

తాగు, సాగునీటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. సుదీర్ఘకాలంగా ప్రజలు ఈ సమస్యలకు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్నికైన ప్రజా ప్రతినిధులు మాటలు చెప్పడం తప్ప చేతల్లో వాటిని పరిష్కరించడం లేదు. పోలవరం కాల్వపై శాశ్వతంగా మోటార్లు ఏర్పాటు చేసి చెరువులు నింపే పనిని ప్రభుత్వమే చేయాలి. ఏలూరు కాల్వను పూర్తిగా ప్రక్షాళన చేసి తాగునీటికి ఉపయోగపడే విధంగా చూడాలి. రాజకీయ నాయకుల స్వార్థం వల్ల కొంత మంది అర్హులకు ఇళ్ల స్థలాలు రాలేదు. ఇచ్చిన వారికి కూడా 'స్థలాలిచ్చాం... ఇల్లు కట్టుకోండి' అని చెప్పారు. దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. శ్మశానాలు లేని గ్రామాలు ఇంకా ఉన్నాయి.

ప్రజాశక్తి - గన్నవరం

ఆత్మవిశ్వాసం

ఆమె కొప్పులో ఎర్రమందారం తురుముకొని
ధైర్యంగా అడుగులు వేస్తుంటే-
నాకు తూరుపు సిందూరంలోంచి నడిచొస్తున్న
అరుణారుణ ఆత్మవిశ్వాసపు
కాంతి కిరణంలా కనిపిస్తుంది!

ఒక చల్లని సాయంత్రం వేళ
చందనా గార్డెన్స్‌కు పోయి
చక్కటి ఎర్ర మందార మొక్కను
ఎంచి ఇంటికి తెచ్చుకున్నాను
మేడ పైన గోడ మూల
నా గుండె కుండీలో
పదిలంగా నాటుకున్నాను!

రోజూ ఇన్ని నీళ్లు పోసి
మట్టిని సారవంతం చేయటం నా వంతు
పూలు పూసి ఒక ఆత్మ విశ్వాసపు
నడకవ్వటం తన వంతు!

ఇలా సాగుతున్న మా బంధానికి
కూతురు పెళ్లితో అడ్డుకట్ట పడింది
అప్పగింతలకు ఇంటిల్లిపాదిమీ
హైదరాబాదు వెళ్ళాల్సి వచ్చింది!

మరి ఎర్రెర్రని నా మందార మొక్క..!?

పక్కింటి వాళ్లను బతిమిలాడాను
ఆ మొక్క మనకి ప్రాణవాయువు ఔతుందనీ
తిరిగి వచ్చేదాకా రోజూ కాస్త నీళ్లు పోసి
దాని ప్రాణాన్ని
నిలబెట్టమనీ...

ఏమో... ఏమైందో ఏమో...
మూడు వారాలాగి మేం ఇంటికొచ్చి చూస్తే
గుండె కలుక్కుమంది!
ఎన్కౌంటర్ తూటాలకు గాయపడిన వీరుడిలా
మొక్క నేల చూపు చూస్తోంది!

ఎవర్ని నిందించి ఏం ప్రయోజనం?
అందరికీ ఉంటుందా, అందమైన హృదయం!

ఆశ చావక నేను మళ్లీ
నీళ్లు పోయడం మొదలుపెట్టాను
ఆశ్చర్యం!
వారం తిరిగేసరికి మొక్క
నిటారుగా పైకి లేచింది!
ఎర్రని పూల కాతకు మళ్లీ సన్నద్ధమైంది!
నాలో ఆత్మవిశ్వాసం చిగురు తొడిగింది!

అవును.. వీరుడికి మరణం ఉండదు
న్యాయ పోరాటానికి నూకలు చెల్లవు
ఎర్ర మందారం మొక్క
ఎర్రజెండాను గుండెల్లో నాటుకున్న
వీరుడికి ప్రతీక!
(మిత్రులారా, మీ మీ నియోజకవర్గ కుండీల్లో మొండిగా
నిలబడి ఉన్న మార్క్సిస్టు మందారాల్ని నిరాదరణ
చేయకండి.
కాస్త ఓటు అనే నీరు పోసి, అక్కున చేర్చుకొండి.)

- పతివాడ నాస్తిక్
94417 24167

బరిలో మాజీ సీఎంల వారసులు !

ఐదు ప్రధాన పార్టీల నుండి 8 మంది పోటీ..

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికలు రాష్ట్రంలో వచ్చే నెల 13న జరగనున్నాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలను పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రుల తనయులు పలువురు ...పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు 8 మంది పోటీ చేస్తున్నారు. వీరు కాంగ్రెస్, బిజెపి, వైసిపి, టిడిపి, జనసేనల తరపున బరిలో ఉన్నారు. వారిలో మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి తనయుడు, మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి కర్నూలు జిల్లా డోన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఇండియా బ్లాక్ తరపున కాంగ్రెస్ అభ్యర్థి జి మద్దిలేటిలతో ఢీ కొంటున్నారు. టిడిపి వ్యవస్థాపకులు, సినీ నటులు నందమూరి తారక రామారావు 1983- 1995 మధ్య పలు దఫాలు ముఖ్యమంత్రిగా పని చేశారు. ఆయన కుమారుడు నందమూరి బాలకృష్ణ 2014, 2019 ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం అక్కడి నుండే పోటీలో ఉండి హ్యాట్రిక్ సాధించాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఆయనపై వైసిపి నుంచి దీపిక, ఇండియా బ్లాక్ తరపున కాంగ్రెస్ నుంచి ఇనయత్‌తుల్లా తలపడుతున్నారు. ఇదే నియోజకవర్గం నుండి నందమూరి తారక రామారావు, ఆయన పెద్ద కుమారుడు నందమూరి హరికృష్ణ అంతకుముందు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. ఎన్టీఆర్ మూడో కుమార్తె దగ్గుపాటి పురంధరేశ్వరి టిడిపి, జనసేన, బిజెపి కూటమి తరపున రాజమండ్రి బిజెపి ఎంపీ అభ్యర్థిగా పోటీకి దిగారు. అక్కడ వైసీపీ నుంచి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఇండియా బ్లాక్ నుండి మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పోటీలో ఉన్నారు. 1984 ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు నాదెండ్ల భాస్కరరావు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన తనయుడు, మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి జనసేన-టిడిపి-బిజెపి కూటమి అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. 2004, 2009 ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుండి గెలిచిన మనోహర్... ప్రస్తుత వైసిపి ఎమ్మెల్యే ఎ శివకుమార్, ఇండియా బ్లాక్ తరపున పోటీలో ఉన్న ఎస్‌కె బాసిత్‌లతో తలపడుతున్నారు. 1990- 1992 మధ్య కాలంలో నెల్లూరు జిల్లా వెంకటగిరి నుండి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించిన నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన పెద్ద కుమారుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి వైసీపీ నుంచి.బరిలో దిగారు. ఇక్కడ ఆయన మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి కురుగుండ్ల రామకృష్ణ, ఇండియా వేదిక తరపున కాంగ్రెస్ అభ్యర్థి పి శ్రీనివాసరావులపై పోటీచేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1996 - 2019 మధ్య పలు దఫాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన తనయుడు నారా లోకేష్ 2019లో మంగళగిరి నుంచి పోటీ చేసి ప్రస్తుత వైసిపి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు. అయితే శాసనమండలిలో ఆయనకు సభ్యత్వం కల్పించి క్యాబినెట్‌లోనూ అవకాశమిచ్చారు. తాజా ఎన్నికల్లో లోకేష్ మరోసారి పోటీ చేస్తుండగా, వైసీపీ నుంచి ఎం.లావణ్య, కాంగ్రెస్ వేదిక తరపున సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకర్ ప్రధాన ప్రత్యర్థులుగా ఎన్నికల రంగంలో ఉన్నారు. 2004 నుంచి 2009 వరకు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పులివెందుల నుంచి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. టిడిపి నుంచి బీటెక్ రవి బరిలోకి దిగారు. ఆయన గత ఎన్నికల్లోనూ జగన్‌తో తలపడ్డారు. ఇక్కడ ఇండియా వేదిక తరపున కాంగ్రెస్ నుండి మూలంరెడ్డి ధృవకుమార్‌రెడ్డి పోటీలో ఉన్నారు. కడప పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పోటీ చేస్తున్నారు. ఇక్కడ ప్రస్తుత వైసిపి.,ఎంపి, ఆమె సోదరుడైన వైఎస్ అవినాష్‌రెడ్డి, టిడిపి-బిజెఎ- జనసేన కూటమి అభ్యర్థి భూపేష్‌రెడ్డిలతో ఆమె తలపడుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో...ఇలా.. మాజీ ముఖ్యమంత్రుల వారసులు పోటీలో ఉండడం ఆసక్తికరంగా మారింది.

నందమూరి బాలకృష్ణ హిందూపురం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి

దగ్గుపాటి పురందేశ్వరి బిజెపి ఎంపీ అభ్యర్థి రాజమండ్రి



కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి టిడిపి అభ్యర్థి డోన్

నాదెండ్ల మనోహర్ తెనాలి జనసేన అసెంబ్లీ అభ్యర్థి

నారా లోకేష్ మంగళగిరి టిడిపి అభ్యర్థి



నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి వైసిపి అసెంబ్లీ అభ్యర్థి



వైయస్ జగన్ పులివెందుల వైసిపి అసెంబ్లీ అభ్యర్థి



వైయస్ షర్మిల కడప ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి

నేటితో సిఎం బస్సు యాత్ర ముగింపు

- 26న వైసిపి మేనిఫెస్టో విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికల నేపథ్యంలో వైసిపి అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'మేమంతా సిద్ధం' పేరుతో చేపట్టిన బస్సు యాత్ర బుధవారం ముగియనుంది. గతనెల 27న ఇడుపులపాయలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నివాళి అర్పించి ప్రొద్దుటూరు నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర 22 రోజులపాటు సాగింది. బుధవారం శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో జరిగే బహిరంగ సభతో ఈ బస్సు యాత్ర ముగియనుంది. అనంతరం అక్కడ్నుంచి తాడేపల్లిలోని నివాసానికి ముఖ్యమంత్రి చేరుకుంటారు. గురువారం పులివెందులకు వెళ్లి తన నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు. అనంతరం ఈ నెల 26న తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో తమ పార్టీ మేనిఫెస్టోను జగన్ విడుదల చేయనున్నారు.

పిఠాపురం.... గరం గరం

- పాగాకై శ్రమిస్తున్న పవన్
- లోకల్ కార్డుతో వైసిపి అభ్యర్థి వంగ గీత
- పోటీలో 'ఇండియా' నుంచి కాంగ్రెస్ అభ్యర్థి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా పిఠాపురం నుంచి టిడిపి-జనసేన-బిజెపి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తుండడంతో ఇక్కడి రాజకీయాలు హాట్ టాపిక్ గా మారాయి. గడచిన ఎన్నికల్లో భీమవరం, గాజువాక స్థానాల నుంచి పోటీ చేసిన పవన్ రెండు చోట్లా ఓటమిని చవిచూశారు. ఈసారి ఒక నియోజకవర్గం నుంచి మాత్రమే పోటీ చేస్తుండడంతో ఏం జరుగుతుందో అనే ఆసక్తి అందరిలోనూ కనిపిస్తోంది. పవన్ కళ్యాణ్ విజయంపై ఆ పార్టీ శ్రేణులు భారీ అంచనాలు పెట్టుకుని పని చేస్తున్నాయి. అధినేత విజయమే లక్ష్యంగా సాయిశక్తులా కషి చేస్తున్నాయి. మరోవైపు అధికార వైసిపి నుంచి కాకినాడ ఎంపీ వంగా గీత బరిలో ఉన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా, రాజ్యసభ సభ్యురాలిగా, ఎంఎల్‌ఎగా, ఎంపీగా పనిచేసిన ఆమె పోటీ చేసిన సందర్భాలన్నింటిలోనూ ఒకసారి కూడా ఓటమిని చవి చూడలేదు. ఈ నేపథ్యంలోనే వైసిపి తన వ్యూహాలను అమలు చేసే ప్రయత్నాల్లో కనిపిస్తోంది. ఇండియా బ్లాక్ తరపున కాంగ్రెస్ అభ్యర్థి మాదేపల్లి సత్యానందరావు పోటీ పడుతున్నారు. పిసిసి అధ్యక్షురాలు ప్రకటించిన తొలి జాబితాలోనే పిఠాపురం అభ్యర్థి పేరు ప్రకటించారు. దీంతో పిఠాపురంలో పాగా వేసేదెవరు? అనే చర్చ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోంది.

అనూహ్యంగా..

గత ఎన్నికల్లో పోటీచేసిన ఏదొక నియోజకవర్గం నుంచి పవన్ పోటీ చేసే అవకాశం ఉందని తొలుత అందరూ భావించారు. అనంతరం పాలకొల్లు, తిరుపతి అని ప్రచారం సాగింది. కాని అనూహ్యంగా పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి. ప్రకటన చేసినప్పటి నుంచి ఆయన

ఇక్కడ తరచూ పర్యటనలు చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న గొల్లప్రోలు మండలం చేబ్రోలులో ఒక ఇంటిని సైతం అద్దెకు తీసుకుని అక్కడి నుంచే తన కార్యకలాపాలను సాగిస్తున్నారు. పిఠాపురాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన ఓటర్లకు హామీ ఇస్తున్నారు. ఇక్కడే స్థిర నివాసం కూడా ఏర్పాటు చేసుకుంటానని, ఆధ్యాత్మిక రాజధానిగా కూడా అభివృద్ధి చేస్తానని చెబుతున్నారు. ఇటీవల చేబ్రోలులో జరిగిన సభలో నియోజకవర్గ సమస్యలపై మేనిఫెస్టోను ప్రకటించారు. పవన్ కళ్యాణ్ సోదరుడు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె నాగబాబు ఇక్కడే ఉంటూ ఇతర పార్టీల నుంచి వలసలపై దృష్టి సారించారు. మంగళవారం పవన్ కళ్యాణ్ నామినేషన్ సందర్భంగా భారీ ఎత్తున జనసేన శ్రేణులు హాజరు కావడంతో పవన్ విజయ అవకాశాలపై చర్చ మొదలైంది. ఇక్కడ ఎలాగైనా పాగా వేయాలనే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ ఉన్నారు. టిడిపి ఇన్‌ఛార్జి, టిడిపి టిక్కెట్ ఆశించిన మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్‌ఎన్.వర్మతో సఖ్యతకు ప్రయత్నిస్తున్నారు. తగ్గాల్సిన చోటల్లా తగ్గుతూ నెగ్గుకు రావాలనే తపనతో ముందుకు సాగుతున్నారు.

వ్యూహాలకు వైసిపి పదును

భిన్న తీర్పులకు చరిత్ర కలిగిన పిఠాపురం నియోజకవర్గంలో మళ్లీ పాగా వేయాలనే లక్ష్యంతో వైసిపి అభ్యర్థి వంగా గీత ప్రచారంలో పాల్గొంటున్నారు. పిఠాపురంతో తనకు ఎంతో అనుబంధం ఉందని, లోకల్‌గా ఉన్న తనకు స్థానిక సమస్యలపై ఎంతో అవగాహన ఉందని ఆమె ప్రజలకు చెప్పుకొస్తున్నారు. ఎంపీగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే చేపట్టానని, పరిశ్రమల స్థాపనకు భవిష్యత్తులో కృషి చేస్తానంటూ హామీ ఇస్తున్నారు. అన్ని సామాజిక వర్గాల నుంచి మంచి ఆదరణ ఉందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇక్క పవన్ బరిలోకి దిగడంతో ఎలాగైనా గెలవాలని వైసిపి అధిష్టానం ప్రత్యేక దృష్టి పెట్టింది. ముఖ్య నేతలకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించి వ్యూహాలను అమలు చేస్తోంది.

పవన్ కల్యాణ్‌కు ఆస్తులు రూ.136.06 కోట్లు

10కార్లు, ఒక హార్లీడేవిడ్‌సన్ బైకు ఉన్నట్టు వెల్లడి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

పిఠాపురం అసెంబ్లీ నుంచి జనసేన అభ్యర్థిగా ఉన్న పవన్‌కళ్యాణ్‌కు స్థిర, చరాస్తులు మొత్తంగా రూ.136.06 కోట్ల విలువ చేసే ఆస్తులు ఉన్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన దాఖలు చేసిన అఫిడవిట్ లో తన ఆస్తులతో పాటుగా కుటుంబ సభ్యుల పేర్లతో ఉన్న ఆస్తుల వివరాలు వెల్లడించారు. తన పేరుతో బ్యాంకు నిల్వలు, బాండ్లు, వెహికల్స్, బంగారం వంటివి రూ.41.65 లక్షల విలువ చేసే ఆస్తులున్నాయి. అందులో రూ.2 కోట్ల విలువ చేసే 1,680 గ్రాముల బంగారం, డైమండ్లు కూడా ఉన్నాయి. తన భార్య కొణిదెల అన్నా పేరుతో 215 గ్రాముల బంగారం సహా మొత్తం రూ.1.22 కోట్ల విలువైన ఆస్తులున్నాయి. వాటితో పాటుగా స్థిరాస్తులుగా రూ.94.41 కోట్ల విలువైన వ్యవసాయ, వ్యవసాయేతర భూములు కూడా ఉన్నాయి. తన భార్య పేరుతో మరో రూ.1.95 కోట్ల ఖరీదైన భూములున్నట్టు పవన్ వెల్లడించారు. కొణిదెల పోలిన, మార్క్ శంకర్ల పేరుతో ఒక్కొక్కరికీ రూ.11 కోట్ల ఖరీదైన భూములున్నట్టు పేర్కొన్నారు. అలాగే రూ.65.76 కోట్లకు పైగా అప్పులు ఉన్నట్టు అఫిడవిట్‌లో ప్రస్తావించారు. పవన్‌కి అప్పు ఇచ్చిన వారిలో మైత్రీ మువీ మేకర్స్, డివివి ఎంటర్ టైన్‌మెంట్స్, హారిక అండ్ హాసిని క్రియేషన్స్‌తో పాటుగా చిరంజీవి భార్య కొణిదెల సురేఖ కూడా ఉన్నారు. నెల్లూరు సెయింట్ జోసెఫ్ స్కూల్లో 1984లో తాను పదో తరగతి పాస్ అయినట్టు ప్రస్తావించిన పవన్ తనకు 10 కార్లు, ఒక హార్లీ డేవిడ్ సన్ బైక్ ఉన్నట్టు అఫిడవిట్ లో తెలిపారు.

ఫీల్డ్ అసిస్టెంట్ భర్తా.. మజాకా..!

- అధికారం చేతిలో ఉందని ఉపాధి కార్మికుల డబ్బు స్వాహా
- సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన

ప్రజాశక్తి - హొళగుంద (కర్నూలు)

కర్నూలు జిల్లా హొళగుంద మండలంలోని ముద్దటమాగి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ విశాలాక్షి భర్త గాదిలింగప్ప అక్రమాలకు పాల్పడుతున్నారని ఉపాధి కార్మికులు వాపోతున్నారు. చేతిలో అధికారం ఉందని మస్టర్‌లో సంతకాలు పెట్టించుకొని తనకు ఇష్టం వచ్చిన వారి పేర్లు హాజరు వేసుకొని ఉపాధి పనికి వెళ్లకుండా ఇంట్లో ఉన్న వారికి కూడా డబ్బులు జమ అయ్యేలా చూస్తున్నారని కార్మికులు చెబుతున్నారు. ఆయన ఇంట్లో ఐదుగురు ఎప్పుడూ పనికి వెళ్లకున్నా డబ్బులు మాత్రం జమ అవుతూనే ఉంటాయని, డబ్బులు స్వాహా చేయడంలో ఈయనకు మించిన వారు ఎవరూ లేరని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై గాదిలింగప్పను కార్మికులు ప్రశ్నించగా 'మీకు ఇష్టం వచ్చిన దగ్గర చెప్పుకోండి' అని ఎదురుదాడికి దిగడంతో సిపిఎం నాయకులను కార్మికులు ఆశ్రయించారు. సిపిఎం మండల కార్యదర్శి లింగంపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి అధికారులకు ఫిర్యాదు చేశారు. అక్కడ సరైన సమాధానం రాకపోవడంతో ఎంపిడిఒ ఆజాద్‌ను కలిసి సమస్యను విన్నవించారు. వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ విశాలాక్షిని, ఆమె భర్త గాదిలింగప్పను పిలిపించి మందలించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతమైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత డిసెంబర్ నుంచి ఇప్పటివరకు ఎంతమంది కార్మికులకు పనులు కల్పించారు? ఎంత డబ్బు ఖర్చు చేశారు? మొత్తం సమాచారం తమ ముందు ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడారు. అధికారులు స్పందించి కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

'పురం'లో కూటమికి బిగ్ షాక్..!

- స్వతంత్ర అభ్యర్థిగా స్వామి పరిపూర్ణానంద నామినేషన్

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజకవర్గంలో ఎన్‌డిఎ కూటమికి బిగ్ షాక్ తగిలింది. బిజెపి టికెట్ ఆశించి భంగపడిన స్వామి పరిపూర్ణానంద ముందుగా చెప్పినట్లుగానే హిందూపురం అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు ముందు బిజెపి ప్రధాన సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పరిపూర్ణానంద ప్రకటించారు. నామినేషన్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను బిజెపి రెబల్ అభ్యర్థి కాదని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని స్పష్టం చేశారు. గత ఆరు నెలలుగా తాను హిందూపురంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించానని, ఈ ప్రాంత ప్రజల అభిప్రాయం మేరకే బిజెపి నుంచి హిందూపురం టికెట్ ఆశించానన్నారు. కూటమి అధిష్టానంలో కొందరు పెద్దలు తమ స్వార్థంకోసం తనకు టికెట్ దక్కనివ్వకుండా చేశారన్నారు. హిందూపురం అభివృద్ధే లక్ష్యంగా పోటీలో ఉంటానన్నారు. హిందూపురం అభివృద్ధికి సంబంధించి ఎన్నికల మేనిఫెస్టోను త్వరలో విడుదల చేస్తానన్నారు. హిందూపురం ప్రజలు తనను గెలిపిస్తారని పూర్తి విశ్వాసంతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెలియజేశారు.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
సత్యమేవ జయతే
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
రికవరీ ఆఫీసర్ కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
RP/206/2020 in OA/610/2018

(1) కెనరా బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, హిందూ కాలేజీ హైస్కూల్ క్యాంపస్, గుంటూరు (ఎఆర్ఎమ్‌బి విజయవాడ ద్వారా) వర్సెస్ M/s. లక్ష్మీ నారాయణి కాటన్ మిల్ మరియు ఇతరులు మధ్యనున్న ఒ.ఎ. నెం.610/2018నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్ (22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ 25.07.2022 తేదిన జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపబడినది.
(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ.2,56,22,341.75/- (అక్షరాల రెండు కోట్ల యాభై ఆరు లక్షల ఇరవై రెండు వేల మూడు వందల నలభై ఒక్క రూపాయలు మరియు డబ్బై ఐదు పైసలు) తో వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు ఆర్.పి.నెం.206/2020 నందలి తీర్మానములు అమలు పరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.
(CD-1) M/s. లక్ష్మీ నారాయణి కాటన్ మిల్, ప్రొప్రయిటర్: శ్రీమతి గుండా సుధారాణి, డి.నెం. 4-5-19, 1వ అంతస్తు, 1/2, విద్యానగర్, గుంటూరు జిల్లా-522006.
(CD-2) శ్రీమతి గుండా సుధారాణి, భర్త: జి. పూర్ణచంద్రరావు, డి.నెం. 4-5-19, 1వ అంతస్తు, 1/2, విద్యానగర్, గుంటూరు జిల్లా-522006.
(CD-3) శ్రీ మండల పాముల రెడ్డి, తండ్రి: ఎమ్. వెంకట సుబ్బారెడ్డి, డి.నెం.25-10-78/8, 3వ లేన్, శ్రీనివాసరావుపేట, గుంటూరు జిల్లా-522006.
(CD-4) శ్రీ గుండా పూర్ణ చంద్రరావు, తండ్రి: జివి గాలేశ్వరరావు, డి.నెం. 4-5-19, 1వ అంతస్తు, 1/2, విద్యానగర్, గుంటూరు జిల్లా-522006.
(3) తేది 16.10.2023 నాటికి బకాయి రూ. 3,58,93,179.40/- (తేది 16.10.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.
(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 29.05.2024, సా॥ 4 గం.ల వరకు | వేలం తేది: 31.05.2024

షెడ్యూలు	ఆస్తి విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-బి లోని ఐటమ్ నెం. 1	ప్లాట్ నెం.23 లోని 320 చ॥గ॥ Location Coordinates 16.212644, 80.312082	రూ. 11,66,400/-	రూ. 1,16,640/-	రూ. 10,000/-	ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు
షెడ్యూల్-బి లోని ఐటమ్ నెం. 2	ప్లాట్ నెం.24 లోని 220 చ॥గ॥ Location Coordinates 16.212473, 80.312053	రూ. 8,01,900/-	రూ. 80,190/-	రూ. 10,000/-	

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.
(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com
(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.
(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682 వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా 30.05.2024 సాయంత్రం 4 గంటల లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.
(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు శ్రీ కారుమంచి కుమార్, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8331011695), ఇ-మెయిల్ ఐడి:armvij@canarabank.com వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు: షెడ్యూలు-బి (డాక్యుమెంట్ నెం.99/2014 లోని ఆస్తి)
ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-జిల్లా, నడింపాలెం గ్రామపంచాయతీ & గ్రామం, సుప్రియ ఎన్‌క్లేవ్, ఫేజ్-II, డి.నెం.2/C1, 2/C2, 11/A2, 11/A3, 11/A4, 11/B3, 11/B4, మొత్తం 320 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం గల ప్లాట్ నెం. 23. హద్దులు: తూర్పు : 33 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 38, దక్షిణం: గుండా సుధారాణి ప్లాట్ నెం.24. ఉత్తరం: 33 అ॥ వెడల్పు రోడ్డు.
ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-జిల్లా, నడింపాలెం గ్రామపంచాయతీ & గ్రామం, సుప్రియ ఎన్‌క్లేవ్, ఫేజ్-II, డి.నెం.2/C1, 2/C2, 11/A2, 11/A3, 11/A4, 11/B3, 11/B4, మొత్తం 220 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం గల ప్లాట్ నెం. 24. హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 37, దక్షిణం: ప్లాట్ నెం.25, ఉత్తరం: గుండా సుధారాణి ప్లాట్ నెం.23.
(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.17-04-2024 న జారీచేయడమైనది)
సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II

ధాన్యం తరలించేదెలా..!

- లారీలు లేక రైతుల అవస్థలు
- ట్రాక్టర్లపైనే ధాన్యం తరలింపు
- రోజంతా 'జిపిఎస్' నిరీక్షణ
- ట్రాక్టర్ యజమానుల విముఖత
- పక్కనే మిల్లులున్నా : 70 కిమీ వెళ్లాల్సిందే

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ధాన్యం తరలించేందుకు రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసి తరలించేందుకు ప్రభుత్వం లారీలు ఏర్పాటు చేయకపోవడంతో అనధికార పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీంతో ట్రాక్టర్లతోనే ధాన్యం తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిల్లుల వద్ద జిపిఎస్ ఎనాబుల్డ్‌మెంట్ కాకపోవడంతో రోజుల తరబడి ధాన్యం తోసుకొచ్చిన ట్రాక్టర్లు ఉండిపోవాల్సి వస్తుండటంతో యజమానులు గగ్గోలు పెడుతున్నారు. దీంతో ధాన్యం తరలించేందుకు ట్రాక్టర్ యజమానులు సైతం ముందుకు రాకపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఏలూరు జిల్లాలో ధాన్యం తరలింపులో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో రెండులక్షలకుపైగా ఎకరాల్లో, ఏలూరు జిల్లాలో 80 వేలకుపైగా ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. రబీ మాసూళ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే పశ్చిమలో దాదాపు 25 శాతం మాసూళ్లు పూర్తవ్వగా, లక్ష టన్నుల వరకూ ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఏలూరు జిల్లాలో దాదాపు 46 వేల ఎకరాల్లో మాసూళ్లు పూర్తయ్యాయి. దాదాపు 2.66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇప్పటి వరకూ 70 వేల టన్నుల వరకూ ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇంకా పెద్దఎత్తున ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. ఏలూరు జిల్లాలో రవాణా ఇబ్బందులు తీవ్రతరమవుతున్నాయి. ముఖ్యంగా నిడమర్రు వంటి మండలాల్లో పరిస్థితి మరింత ఘోరంగా తయారైందని రైతులు చెబుతున్నారు. ఈ మండలంలో దాదాపు ఏడు వేల ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. మాసూళ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ మండలానికి పక్కనే ఉన్న గణపవరం మండలంలో రైసుమిల్లులు ఉన్నాయి. జిల్లా వేరే అనే కారణంతో నిడమర్రు మండలానికి సంబంధించిన ధాన్యాన్ని 70 కిలోమీటర్లకుపైగా దూరంలో ఉన్న పెదపాడు, ఏలూరు మిల్లులకు తరలించాల్సి వస్తోంది. దీంతో ట్రాక్టర్లపై ధాన్యం తరలించేందుకు ఇబ్బందికరంగా మారింది. గణపవరం మిల్లులకు కేటాయిస్తే ట్రాక్టర్లపైనా ధాన్యం తరలించేందుకు రైతులకు వీలుగా ఉంటుంది. ధాన్యం తరలింపు సైతం వేగంగా ముందుకు నడుస్తోంది. ప్రభుత్వం నుంచి లారీల ఏర్పాటు అనేది లేకుండాపోయిందని రైతులు చెబుతున్నారు.

మిల్లుల వద్ద వాహనదారుల పడిగాపులు

ధాన్యం తరలించేందుకు రైతులే ట్రాక్టర్లుగాని, ప్రయివేటు వాహనాలుగాని ఏర్పాటు చేసుకోవాల్సి వస్తోంది. నానా తంటాలు పడి ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకుని మిల్లులకు తరలిస్తే అక్కడ పరిస్థితి మరోలా ఉంది. ధాన్యం మిల్లుకు వచ్చాక జిపిఎస్ ఎనాబుల్డ్‌మెంట్ ఇవ్వాల్సి ఉంటుంది. అది పూర్తయితేనే ధాన్యం దిగుమతి చేసుకుంటారు. అప్పటి వరకూ వాహనం అక్కడ నుంచి వెళ్లడానికి కుదరదు. అది పూర్తి కావడానికి రోజుకుపైగా గడిచిపోతోంది. దీంతో వెంటనే మరో ట్రిప్ ధాన్యం తరలించేందుకు వాహనాలకు కుదరడం లేదు. దీంతో ధాన్యం తోలకానికి వాహనాలను పెట్టేందుకు వాహన యజమానులు ముందుకు రావడం లేదని గగ్గోలు పెడుతున్నారు. మిల్లర్లకు ఫోన్ చేస్తే ఆన్‌లైన్ వ్యవహారమంతా ప్రభుత్వం చేతుల్లో ఉంటుందని, తామేమీ చేయలేమని చెబుతున్నారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదని అంతా అభిప్రాయపడుతున్నారు. ఈ విధంగా కొనసాగితే రబీ ధాన్యం తరలింపు మరింత ఆలస్యమయ్యే పరిస్థితి ఉంది. వాతావరణంలో ఎప్పుడు ఎటువంటి మార్పులు వస్తాయో తెలియదు. గతేడాది రబీలో అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అప్పుడు సైతం రవాణాలో నెలకొన్న సమస్యలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. ఈసారైనా అటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రభుత్వమే లారీలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీసు: # 76-8-10/1, ఎఫ్.నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భవానిపురం, విజయవాడ-520012.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/ సాధారణ ప్రజానీకానికి)
(SARFAESI చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)
దిగువ సంతకందారు హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది, దిగువ పేర్కొన్న లోను ఖాతాకు సంబంధించి "ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన" వాటిని విక్రయించే హక్కు కలదు.

దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు & చిరునామా: 1) వందన పెయింటింగ్ వర్క్స్, డోర్ నెం.51-2-20, వివిఎంసి కమ్యూనిటీహాల్ దగ్గర, హరిజనవాడ, గుణదల, విజయవాడ-521108, ఆంధ్రప్రదేశ్, 2) తలుపూరి దుర్గారావు, డోర్ నెం.6-130/3, ఫ్లాట్ నెం.టిఎఫ్2, జిఎన్‌ఆర్ రెసిడెన్సీ, బిఎంపిఎస్ రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ-521108, ఆంధ్రప్రదేశ్, 3) తలుపూరి వెంకటలక్ష్మి, డోర్ నెం.6-130/3, ఫ్లాట్‌నెం.టిఎఫ్2, జిఎన్‌ఆర్ రెసిడెన్సీ, బిఎంపిఎస్ రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ-521108, ఆంధ్రప్రదేశ్, 4) తలుపూరి దుర్గారావు, పాత నెం.10-134, కొత్త డోర్ నెం.6-130/3, ఫ్లాట్ నెం.టిఎఫ్-2, జిఎన్‌ఆర్ రెసిడెన్సీ, విజయవాడ, కృష్ణా జిల్లా-520004, ఆంధ్రప్రదేశ్, 5) తలుపూరి వెంకటలక్ష్మి, పాత నెం.10-134, కొత్త డోర్ నెం.6-130/3, ఫ్లాట్ నెం.టిఎఫ్-2, జిఎన్‌ఆర్ రెసిడెన్సీ, బిఎంపిఎస్ రోడ్, ప్రసాదంపాడు, కృష్ణా జిల్లా, విజయవాడ-521108, ఆంధ్రప్రదేశ్. ఖాతా నెంలు: 6029910-13277234.
పూర్తి బాకీపడిన మొత్తం: 23 ఏప్రిల్, 2024 నాటికి రూ.36,82,560/- (రూపాయలు ముప్పైఆరు లక్షల ఎనభైరెండువేల ఐదువందల అరవై మాత్రమే),
రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినవి:-నిల్
స్థిరాస్తి వివరాలు: బిఎంపిఎస్ రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ, కృష్ణా జిల్లా-521108లోని జిఎన్‌ఆర్ రెసిడెన్సీ, మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.టి-2 కలిగిన 158.0చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 20.00చ.గ.ల విస్తీర్ణంతో ఆర్.ఎస్.నెం.69/10లోని ఆస్తి, ఇకమీదట "సదరు ఆస్తులుగా" పేర్కొనడును, ఈ డీడ్ యొక్క దీని షెడ్యూల్‌లో మరింత ప్రత్యేకంగా వివరించబడింది, యజమాని శ్రీ.తలుపూరి దుర్గారావు తండ్రి వెంటకరావు, తాకట్టుదారులు. స్థలానికి సరిహద్దులు: ఉత్తరం: జిఎన్‌ఆర్ టవర్స్, దక్షిణం: 30.00చ.అ.ల పంచాయత్ బజార్, తూర్పు: 12.00అ.ల వెడల్పు బజార్, పడమర: గాయత్రీ టవర్స్ ప్రహరీ గోడ. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: కామ్మడి కారిడార్, ఉత్తరం: ఒపెన్ టు స్కై.

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం& తేది సమయం	ఈఎండి చివరి తేదీ & సమయం
Rs.23,33,734 /-	Rs.2,33,373/-	Rs.1,00,000/-	10-05-2024 at 11 AM to 12 Noon	09-05-2024 up to 06:00 p.m

టెండర్ మరియు వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
1) 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్: https://www.bankeauctions.com ద్వారా వేలం అమ్మకం అనునవి "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును.
2) ఆసక్తిగల బిడ్డరుదారులు తమ ధరావత్తును వెబ్‌పోర్టల్ ద్వారా సమర్పించాలి: https://www.bankeauctions.com (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను https://www.bankeauctions.com లో లాగిన్ ఐడి &పాస్‌వర్డ్ ద్వారా పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చు. రిజర్వ్ ధరలో 10% ధరావత్తు కోసం పైన పేర్కొన్న "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" వారి పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ధరావత్తును చెల్లించాలి. బిడ్డరుదారుచే రిజిస్ట్రేషన్ తరువాత (వన్ టైమ్) వెబ్ పోర్టల్‌లో, బిడ్ పత్రాలను సమర్పించే చివరి తేదీ &సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన కింది పత్రాల కాపీలను పొందాలని నిర్ణీత బిడ్డరు/కొనుగోలుదారులకు అవసరం. i) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ యొక్క కాపీ, ii) పాన్ కార్డు కాపీ; iii) గుర్తింపు/చిరునామా ప్రూఫ్ (కెవైసి) యొక్క రుజువు. ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైన వాటి యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీ; ఇది లేకుంటే బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం-II & III యొక్క స్కాన్‌చేసిన కాపీని అప్‌లోడ్ చేస్తోంది (వెబ్ పోర్టల్: https://www.bankeauctions.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు) నింపిన తర్వాత & తగినసంతకం చేయడం కూడా అవసరం.
3) లాగిన్ ఐడి& పాస్‌వర్డ్‌ను రూపొందించడం, డేటా అప్‌లోడింగ్, బిడ్ పత్రాలను సమర్పించడం, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్‌పై శిక్షణ/డెమన్‌స్ట్రేషన్ మొదలైన వాటిలో సహాయం అవసరమైన ఆసక్తిగల బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం.301, గుర్గావ్, హర్యానా, పిన్-122015, ఇ-మెయిల్ ఐడి: support@ bankeauctions.com, సపోర్ట్ హెల్ప్‌లైన్ నెంబర్లు: 124-4302020/ 21/22/23, 7291981124/ 1125/ 1126, సేల్స్ విచారణలు: sales@bankeauctions.com, 7291981129.
4) ఆసక్తిగల బిడ్డరుదారులు వేలం కోసం వ్యక్తిగతంగా హాజరు కావాలి మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అతను/ఆమె తన కోసం/ఆమె కోసం వేలం వేస్తున్నట్లు వ్రాతపూర్వకంగా ఒక ప్రకటన ఇవ్వాలి. అధీకృత వ్యక్తికి అనుమతి లేదు.
5) ఆసక్తిగల బిడ్డరుదారులు మేనేజర్, మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, నెం.76-8-10/1, ఎఫ్.నెం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012 నుండి టెండర్ ఫారాలను పొందవచ్చు. వేలం వేదిక: నెం.76-8-10/1, ఎఫ్.నెం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012
6) ఆసక్తిగల బిడ్డరుదారులు టెండర్ రూపంలో అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారికి సూచించిన సీల్డ్ ఎన్‌వలప్‌లలో, రిజర్వ్ ధరలో 10% ధరావత్తును టెండర్-కమ్-వేలం అమ్మకం కోసం 09-05-2024 సా.6.00గంటలకు లేదా అంతకు ముందు "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" వారి పేరున తీసిన పేఆర్డర్ డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు తమ బిడ్లను మాత్రమే సమర్పించాలి.
7) ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాలు, కాగోరు కొనుగోలుదారు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, నెం.76-8-10/1, ఎఫ్.నెం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన భవానిపురం, విజయవాడ-520012. ఎండి.జమాలుద్దీన్ (891959570), మహమ్మద్ ఖాసీం (7386748107)& చింతపల్లి సతీష్ (9000249815) వారిని సంప్రదించండి. ఆస్తులు ""ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన" విక్రయించబడును.
8) సీల్డ్ టెండర్లు ఉద్దేశించిన బిడ్డరుదారుల సమక్షంలో 10-05-2024న ఉ.10.30గం.లకు తెరవబడతాయి. టెండర్-కమ్-వేలం అమ్మకం దీని ద్వారా తెలియజేయ బడుతుంది. సాధారణంగా క్లోజ్డ్ టెండర్ల ద్వారా ఇది ఉంటుంది, అయితే,అధీకృత అధికారి తనస్వంత అభీష్టానుసారం, క్లోజ్డ్ టెండర్ ప్రక్రియలో అందుకున్న దానికంటే ఎక్కువ బిడ్ కోటా కోరుకునే ఆసక్తిగల బిడ్డర్లలో బహిరంగవేలం నిర్వహించవచ్చు, అటువంటి సంఘటన, అత్యధిక బిడ్ చేసిన వ్యక్తికి అమ్మకం ఇవ్వబడుతుంది. అయితే, ఈ అమ్మకం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది.
9) విజయవంతమైన బిడ్డర్‌దారు అమ్మకపు మొత్తంలో 25% (చెల్లించిన ధరావత్తుతో సహా) వెంటనే అదే రోజున చెల్లించాలి లేదా అమ్మకం పూర్తయిన తర్వాత వచ్చే పనిదినం తరువాత కాకుండా మరియు నిర్ధారణ తేదీ నుండి 15 రోజుల్లోపు 75%బకాయి మొత్తం చెల్లించాలి. అమ్మకం, విఫలమైతే 25% ప్రారంభ డిపాజిట్ జప్తు చేయబడుతుంది. దానిని ఎట్టి పరిస్థితుల్లో తిరిగిచెల్లించబడదు. విజయవంతమైన బిడ్డర్ అయితే, పైన పేర్కొన్న విధంగా మొత్తం బిడ్ మొత్తంలో 25% చెల్లించడంలో విఫలమైతే, తదుపరి విజయవంతమైన బిడ్డర్ పరిగణించబడుతుంది మరియు అమ్మకాన్ని పూర్తి చేయడానికి అర్హులు.
10) ఇక్కడ నిర్దేశించిన కాలపరిమితిలోపు మొత్తం విక్రయ పరిశీలనను స్వీకరించిన తర్వాత మాత్రమే విజయవంతమైన కొనుగోలుదారుకు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా విక్రయ ధృవీకరణ పత్రం జారీ చేయబడుతుంది.
11) విజయవంతమైన కొనుగోలుదారుడు చట్టం ప్రకారం వర్తించే విధంగా స్టాంప్, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైన కన్వేయన్స్‌కు చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులను భరించాలి.
12) విజయవంతమైన బిడ్డరుదారు ప్రభుత్వ, ప్రభుత్వ సంస్థలు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధ ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జీఎస్టీ ఏదైనా చెల్లించాలి.
13) టెండర్ లేదా బిడ్‌కి సంబంధించి ఏదైనా లేదా అన్నిఆఫర్లను ఆమోదించు లేదా తిరస్కరించు మరియు ఏ కారణాలను తెలుపకుండానే వేలంను నిలిపివేయు/వాయిదా వేయు/రద్దుచేయు మరియు అమ్మకపు ఏదైనానిబంధనలు మరియు షరతులను సవరించడానికి అధీకృత అధికారికి సంపూర్ణ హక్కు ఉంది మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్మకంలోని ఏవేని నియమ నిబంధనలను మార్చుటకు అధికారం కూడా ఉంది.
ప్రదేశం: విజయవాడ, తేది: 23-04-2024 | సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: రాధికా, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవ్‌రంగపుర, అహ్మదాబాద్-380009.
శాఖా కార్యాలయం: #76-8-10/1, ఫ్లాట్ నెం. 4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012.
డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(13) తో చదువుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
మీరు, కింద పేర్కొన్న రుణగ్రహీత/ తనఖాదారుకి, కంపెనీ మీకు వ్యతిరేకంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు రిజిస్టర్డ్ పోస్ట్ యాక్ ద్వారా మీకు చట్టంలోని 13(2) కింద నోటీసు పంపబడిందని మీకు తెలియజేస్తున్నాము. రుణగ్రహీతల బకాయిలు అందచేయబడలేదు. అందువల్ల మీరు నోటీసు తీసుకుని, ఈ పబ్లికేషన్ తేదీ నుండి 60 రోజులలోపు వడ్డీతోపాటు పేర్కొన్న ఖాతాకు వ్యతిరేకంగా పేర్కొన్న బకాయి రుణ మొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరుతున్నారు. లేని పక్షంలో చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) కింద కంపెనీ మీ పై చర్య తీసుకుంటుంది. పేర్కొన్న సెక్యూరిటీని వడ్డీలు మరియు ఖర్చులతో దాని బకాయిలను గ్రహించడం ద్వారా కంపెనీకి అందుబాటులో ఉన్న మరే ఇతర నివారణకు పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు అందించబడిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

క్ర. సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారలు/తనఖాదారుల పేర్లు	లోన్ ఎకౌంట్ నెం.	ఎన్‌పిఎ తేది మరియు డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం రూ॥ ప్రకారం
1	1. గోల్డ్ స్మిత్ గోల్డ్ పాలిష్ వర్క్స్, డో.నం.27-32/1-5, కె.వి.ఎల్.కాంప్లెక్స్, షాప్ నం.10, గవర్నర్‌పేట, దున్నవారి వీధి డబ్ల్యూ, విజయవాడ-520002, ఆంధ్రప్రదేశ్. ఇక్కడ కూడా : డో.నం.75-6-17, ఆర్.ఎస్.నం.95/1, పాత వార్డు నం.4, పాత మూల్యాంకనం నం.30569, కొత్త మూల్యాంకనం నం.91376, ప్లాట్ నం.3 మరియు 4, ఆర్ఎస్.నం.79,95/1, మసీదు రోడ్డు, విజయవాడ-520012. 2. షేక్. సమీవున్నిసా, డో.నం.75-6-53, మసీదు వీధి, భవానిపురం, విజయవాడ, విజయవాడ-520012, ఆంధ్రప్రదేశ్. 3. షేక్.సుభాని, డో.నం. 75-6-53, మసీదు వీధి, భవానిపురం, విజయవాడ-520012, ఆంధ్రప్రదేశ్. 4. షేక్. ఆయేషా, డో.నం.75-6-53, మసీదు వీధి, భవానిపురం, విజయవాడ-520012, ఆంధ్రప్రదేశ్. 5. షేక్. సమీవున్నిసా, డో.నం.75-6-53, భవానిపురం, మసీదు వద్ద, విజయవాడ-520012, ఆంధ్రప్రదేశ్.	7199984 & 15813499	ఎన్‌పిఎ తేది : 03.03.2024 డిమాండ్ నోటీసు తేది : 17.04.2024	రూ॥27,40,846.65/- 15-04-2024 నాటికి భవిష్యత్ మరియు ఒప్పంద వడ్డీ వాస్తవికత వరకు కలిసి యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చు మరియు ఛార్జీలు మొదలైనవి.

సెక్యూరిటీల షెడ్యూల్ -1 : కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, కృష్ణాజిల్లా అధికార పరిధిలోని విజయవాడ, భవానీపురం, మసీదు వీధి వద్ద ఉన్న సైట్ విస్తీర్ణం 83.18 చ.గ.లు. (లేదా) 69.54 చ.మీ.లు. తో గ్రౌండ్, ఒకటవ, రెండవ అంతస్తులు ఆర్.సి.సి. భవనం బేరింగ్ ఆర్.ఎస్.నం.95/1, ప్లాట్ నం.3 మరియు 4 మున్సిపల్ వార్డు నం.4, పాత మూల్యాంకనం నం.30569, కొత్త మూల్యాంకనం నం.91376, డో.నం.75-6-17. క్రింది విధమైన సరిహద్దులు : ఉత్తరం : మున్సిపల్ రోడ్డు 19.4 అ.లు., దక్షిణం : ఎమ్‌డి.ఖాసీం ఆస్తి 19.4 అ.లు., తూర్పు : షేక్. మస్తాన్ ప్లాట్ నం.5 38.9 అ.లు., పడమర : షేక్.బషీరున్నిసా ప్లాట్ నం.2 38.9 అ.లు.
ఈ నాలుగు సరిహద్దుల మధ్య విస్తీర్ణం 83.18 చ.గ.లు. లేదా 69.54 చ.మీ.లు. ఖాళీ సైట్ తో గ్రౌండ్ ఫ్లోర్ 650 చ.అ.లు., ఒకటవ అంతస్తు 650 చ.అ.లు., రెండవ అంతస్తు 650 చ.అ.లు. ఆర్.సి.సి. భవనం తో అన్నీ సౌలభ్య హక్కులు.
తేది: 23.04.2024, ప్రదేశం: విజయవాడ | సం/-అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

చెన్నై ఎగ్మోర్, హతియాకు వేసవి ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ (విశాఖ)

ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఈస్ట్‌కోస్ట్ రైల్వే విశాఖపట్నం-చెన్నై ఎగ్మోర్, విశాఖపట్నం-హతియా మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. 08557 విశాఖపట్నం-చెన్నై ఎగ్మోర్ వేసవి ప్రత్యేక రైలు ఈనెల 27 నుండి వచ్చేనెల 29 వరకు ప్రతి శనివారం సాయంత్రం ఏడు గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.45 గంటలకు చెన్నై ఎగ్మోర్ చేరుకుంటుంది. 08558 చెన్నై ఎగ్మోర్, విశాఖపట్నం వేసవి ప్రత్యేక రైలు ఈనెల 28 నుండి వచ్చేనెల 30 వరకు ప్రతి ఆదివారం ఉదయం 10.30 గంటలకు చెన్నై ఎగ్మోర్ నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 22.35 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. విశాఖ, చెన్నయ్ ఎగ్మోర్ మధ్య పది ట్రిప్పులు నడిచే ఈ రైళు దువ్వాడ, అనకాపల్లి, ఎలమంచిలి, తుని, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు గూడూరు మీదుగా ప్రయాణిస్తాయి.

08555 విశాఖపట్నం, హతియా వేసవి ప్రత్యేక రైలు ఈనెల 28 నుండి వచ్చేనెల 30 వరకు ప్రతి ఆదివారం రాత్రి 23.50 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 14.35 గంటలకు హటియా చేరుకుంటుంది. 08556 హటియా,విశాఖపట్నం వేసవి ప్రత్యేక రైలు ఈనెల 29 నుండి జూన్ ఒకటో తేదీ వరకు ప్రతి సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు హటియాలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయగడ, మునిగూడ, కేసింగ, టిట్లాగఢ్, బలంగీర్, బర్గర్, సంబల్‌పూర్, ఝుర్సుగూడ రూర్కెలా మీదుగా ప్రయాణిస్తాయి.

పలు రైళ్ల రద్దు/ దారి మళ్లింపు

దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో భద్రతా పనుల దృష్ట్యా 17243 గుంటూరు-రాయగడ ఎక్స్‌ప్రెస్, 17267 కాకినాడ-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, 17268 విశాఖపట్నం-కాకినాడ ఎక్స్‌ప్రెస్ లను ఈనెల 29 నుండి వచ్చేనెల 26 వరకు, 17244 రాయగడ-గుంటూరు ఎక్స్‌ప్రెస్ ఈనెల 30 నుండి వచ్చేనెల 27 వరకు రద్దు చేసారు.

దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో భద్రతా పనుల కారణంగా 22643 ఎర్నాకులం-పాట్నా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 29 వచ్చేనెల 6, 13, 20 తేదీలలో, 12509 ఎస్ఎంవి బెంగళూరు-గౌహతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ వచ్చేనెల 1, 3 , 8, 10, 17, 22, 24 తేదీలలోనూ, 11019 సిఎస్‌టి ముంబై-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 29, మే 1, 3, 4, 6, 8, 10, 11, 13, 15, 17, 18, 20, 22, 24, 25 తేదీల్లో సాదారణ మార్గమైన విజయవాడ-ఏలూరు- నిడదవోలు మీదుగా కాకుండా విజయవాడ- గుడివాడ- భీమవరం టౌన్- నిడదవోలు మీదుగా మళ్లించబడిన మార్గంలో నడుస్తాయి. అదేవిధంగా 18111 టాటా-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ టాటాలో వచ్చేనెల 2, 9, 16 23 తేదీలలో, 12376 జసిదిహ్-తాంబరం ఎక్స్‌ప్రెస్ వచ్చేనెల 1, 8, 15,22, తేదిలలో 22837 హటియా-ఎర్నాకులం ఏసీ ఎక్స్‌ప్రెస్ ఈనెల 29, వచ్చేనెల 6 , 13, 20 తేదీలలో, 18637 హటియా-ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ ఈనెల 30, వచ్చేనెల 5, 7, 12, 14, 19, 21 26 తేదీలలో, 12889 టాటా నగర్-ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ వచ్చేనెల 3, 10, 17, తేదీలలో , 13351 ధన్‌బాద్-అలెప్పి బొకారో ఎక్స్‌ప్రెస్ ఈనెల 29 నుండి వచ్చేనెల 26 వరకు సాధారణ మార్గం అయిన నిడదవోలు-ఏలూరు-విజయవాడ మీదుగా కాకుండా మళ్లించిననిడదవోలు-భీమవరం టౌన్-గుడివాడ-విజయవాడ మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తాయని ఈస్ట్‌కోస్టు రైల్వే అధికారులు వెల్లడించారు..

11వేల అరటి చెట్లు దగ్ధం

నార్పల : అనంతపురం జిల్లా నార్పల మండల పరిధిలో ఘోరం చోటు చేసుకుంది. 11వేల అరటి చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. బాధితుడి కథనం మేరకు.. దుగుమర్రి గ్రామానికి చెందిన రైతు కుల్లాయప్పకు చెందిన సుమారు ఎనిమిది ఎకరాల్లో అరటి చెట్లు, డ్రిప్ పరికరాలు పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి. 11వేల అరటి చెట్లు దగ్ధమైనట్లు తెలిపారు. సుమారు రూ.10 లక్షల వరకూ నష్టం వాటిల్లిందని తెలిపారు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: రాధికా, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవ్‌రంగపుర, అహ్మదాబాద్-380009.
శాఖా కార్యాలయం: #76-8-10/1, ఫ్లాట్ నెం. 4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012.
డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(13) తో చదువుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
గిరిజన జీవనానికి ఆటంకంగా ఉన్న కేంద్రంలోని మతతత్వ బిజెపిని, దాని మిత్రపక్షాలైన టిడిపి, జనసేనలను, మద్దతిస్తున్న వైసిపిని రానున్న ఎన్నికల్లో ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ పుణ్యవతి అన్నారు. ఇండియా వేదిక పార్టీలు బలపరిచిన పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి మండంగి రమణ మంగళవారం నామినేషన్ వేశారు. దీనికి ముందు రావాడ రోడ్డు నుంచి ధూళికేశ్వర ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. డప్పుల వాయిద్యం, కోలాట నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం సిపిఎం పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ సభ్యులు కోలక అవినాష్ అధ్యక్షతన జరిగిన సభలో పుణ్యవతి ప్రసంగించారు. రాజ్యాంగానికి విరుద్ధంగా మోడీ పాలన సాగించడంతో దేశం ప్రమాదంలో పడిందన్నారు. మతాలను, ప్రాంతాలను విభజించి ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని వివరించారు. రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన హక్కులను, చట్టాలను పూర్తిగా నాశనం చేస్తున్నారని తెలిపారు. మరోవైపు అంబాని, అదాని వంటి కార్పొరేట్ వ్యక్తులతో చేతులు కలిపి పరిశ్రమల పేరుతో గిరిజనులను అడవి నుంచి దూరం చేసే కుట్ర జరుగుతోందన్నారు. సిపిఎం పోరాటాల ఫలితంగానే 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం, పీసా చట్టం, ఉపాధి హామీ చట్టం సాధించుకున్నామని గుర్తు చేశారు. మోడీ అధికారంలోకి వచ్చాక ఈ చట్టాలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. జిఒ నంబర్ 3 ఎత్తివేయడంతో గిరిజనులకు ఉద్యోగావకాశాలు లేకుండా పోయాయన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ గిరిజనుల పక్షాన పోరాడుతున్న సిపిఎంకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓట్ల కోసమే వచ్చి గెలిచాక ఐదేళ్ల పాలనలో గల్లాపెట్టె నింపుకుంటున్న నాయకులను ఓడించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయన్నారు. ధరలు పెరుగుతున్నాయని, నిరుద్యోగం వెంటాడుతోందని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ మాట్లాడుతూ సిపిఎం పోరాట ఫలితంగానే తోటపల్లి నిర్వాసితులకు పరిహారం అందిందన్నారు. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించేందుకు ప్రయత్నిస్తోందని, ఇదే జరిగితే వేలాది మంది ఉద్యోగులు ఉద్యోగ భద్రత కరువై రోడ్డున పడతారని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల గోడు పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.శంకర్రావు మాట్లాడుతూ యుపిఎ హయాంలో ప్రజలకు మేలు చేకూర్చే పలు చట్టాలు వచ్చాయని తెలిపారు. ఇప్పుడు ఇండియా వేదికను గెలిపిస్తే ప్రజలకు మరింత చేకూరుతుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్‌లో ప్రజాసమస్యలపై గళం వినిపించాలంటే ఎర్రజెండా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ, అరకు ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్స మాట్లాడారు.

నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న కురుపాం సిపిఎం అభ్యర్థి మండంగి రమణ

మత సామరస్యం కోసం నిలబడేది సిపిఎం

- రాజ్యాంగాన్ని కాషాయీకరణ చేస్తున్న బిజెపి : గఫూర్
- కోలాహలంగా సిపిఎం నెల్లూరు అభ్యర్థి రమేష్ నామినేషన్

ప్రదర్శనలో మాట్లాడుతున్న గఫూర్

నామినేషన్ దాఖలు చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్, పక్కన గఫూర్, రాజు, తదితరులు

ప్రజాశక్తి - నెల్లూరు

కేంద్రంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చివేసి కాషాయీకరణ చేస్తుందని, రాజ్యాంగంలోని సెక్యులర్ విధానాలను కాపాడుకోవాలంటే ఇండియా వేదిక అభ్యర్థులను తప్పనిసరిగా ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.గఫూర్ అన్నారు. ఇండియా బ్లాక్ తరపున నెల్లూరు నియోజకవర్గం నుంచి సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా నగరంలోని ఎబిఎం కాంపౌండ్ నుంచి విఆర్‌సి సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ.. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పోరాటం చేస్తోందని, మతసామరస్యం కోసం నిలబడుతోందన్నారు. రంగుల హరివిల్లు లాగా అనేక భాషలు, సంస్కృతులు ఉండే దేశంలో అధికారం కోసం అన్నదమ్ముల మధ్య తగాదాలు పెట్టి రాజకీయ లబ్ధిపొందాలని బిజెపి కుట్రలు పన్నుతోందని విమర్శించారు. బిజెపి దుర్మార్గపు పాలనను ఇండియా ఫోరమ్ గెలుపుతో అంతం చేయాలన్నారు. ప్రతి ఇంటికీ సందేశాన్ని తీసుకెళ్లి ఇండియా వేదిక అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మూలం రమేష్, కొప్పోలు రాజును గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ విటపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ.. నెల్లూరు పార్లమెంటు, సిటీ స్థానాలకు నిజాయతీ, నిబద్ధత కలిగిన ఇద్దరు అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, వారిని గెలిపించుకోవాలని కోరారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ.. అవినీతిమయమైన రాజకీయాల్లో నీతివంతమైన రాజకీయాలకు చిరునామాగా సిపిఎం ఉందని ఇటీవల బహిర్గతమైన ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారంలో బయటపడిందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ.. బిజెపిని ఓడించకపోతే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని చెప్పారు. కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో పేద ప్రజల కలెక్టర్‌గా సేవచేసిన కొప్పోలు రాజును ఎంపిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిజాయతీపరుడైన మూలం రమేష్‌ను ఆదరించాలని కోరారు. మూలం రమేష్ మాట్లాడుతూ.. బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే దేశంలో మత విద్వేషాలు పెరిగిపోతాయన్నారు. మాజీ కలెక్టర్, పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పోలు రాజు మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే దేశంలో సమానత్వం అనేది కనుమరుగవుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. అనంతరం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్‌కు సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ తన నామినేషన్‌పత్రాలను అందజేశారు.

అల్లు అర్జున్‌కు ప్రశంసలు

హీరో అల్లు అర్జున్‌పై కన్నడ నటుడు తారక్ పొన్నప్ప ప్రశంసలు కురిపించారు. 'కేజీఎఫ్'తో అతడు మంచి గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'పుష్ప2'లో తాను కీలకపాత్ర పోషిస్తున్నానని చెప్పారు. బన్నీతో కలిసి నటించిన అనుభవాన్ని ఈ సందర్భంగా షేర్ చేసుకున్నారు. 'పుష్ప ది రూల్'లో అర్జున్‌కు తనకు మధ్య యాక్షన్ సన్నివేశాలున్నాయన్నారు. గతంలో స్టంట్స్ చేసిన అనుభవం తనకు లేదన్నారు. ఫైట్ సీక్వెన్స్ చేసేటప్పుడు ఆయన ఎన్నో కొత్త విషయాలను చెప్పారని, స్క్రీన్‌పై కనిపించే విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సలహాలు ఇచ్చారని చెప్పారు. బన్నీకి డ్యాన్స్, స్టంట్స్‌పై ఉన్న పరిజ్ఞానం చూసి ఆశ్చర్యపోయానని, ఆయన గొప్పనటుడు అని కితాబిచ్చారు.

ప్రభాస్ రూ.35 లక్షల విరాళం

మే 4 దాసరి నారాయణరావు పుట్టినరోజు సందర్భంగా ఏటా నాలుగోతేదీన డైరెక్టర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో జరిగే కార్యక్రమానికి ఇప్పటికే చిరంజీవితోపాటు మరికొంతమంది హీరోలకు ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ క్రమంలోనే ప్రభాస్‌ని కూడా తెలుగు ఫిల్మ్ డైరెక్టర్ అసోసియేషన్ సభ్యులు వెళ్లి ఆహ్వానించారు. వస్తానని మాట ఇవ్వడంతో పాటు సెలబ్రేషన్స్ బాగా జరిపించాలని రూ.35 లక్షల విరాళం కూడా ఇచ్చారు. ఈ విషయాన్ని అసోసియేషన్ ప్రెసిడెంట్ వెల్లడించారు.

'ప్రతినిధి 2' మళ్లీ వాయిదా

నారా రోహిత్ 'ప్రతినిధి 2' సినిమా విడుదల వాయిదా పడింది. జర్నలిస్ట్ మూర్తి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది. చివరికి ఈ ఏప్రిల్ 25న విడుదల చేస్తామని గతంలో చిత్రబృందం ప్రకటించింది. కానీ, దానిని కూడా వాయిదా వేశారు. కొత్త రిలీజ్ డేట్‌ని త్వరలోనే ప్రకటిస్తామని తెలియజేసారు.

చెపాక్‌లో చెన్నైకు చెక్

- భారీ శతకంతో చెలరేగిన స్టొయినీస్
- చెన్నైపై ఆరు వికెట్ల తేడాతో లక్నో గెలుపు
- గైక్వాడ్ సెంచరీ వృథా

స్టొయినీస్ (124నాటౌట్)

చెన్నై: చెపాక్ స్టేడియంలో ఎదురులేని చెన్నైకు లక్నో జట్టు చెక్ పెట్టింది. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో లక్నో బ్యాటర్ మార్కస్ స్టొయినీస్(124నాటౌట్; 63బంతుల్లో 13ఫోర్లు, 6సిక్సర్లు) ఒంటిచేత్తో మ్యాచ్‌ను ముగించాడు. అంతకుముందు టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టు కెప్టెన్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అజేయ శతకానికి తోడు.. శివమ్ దూబే అర్ధసెంచరీలతో మెరవడంతో సొంతగడ్డపై చెన్నై సూపర్ కింగ్స్ 210పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో లక్నో ఓపెనర్లు డికాక్(0), కెఎల్ రాహుల్(16) నిరాశపరిచినా.. స్టొయినీస్ (124నాటౌట్) అజేయ శతకంతో మ్యాచ్‌ను ముగించాడు. చివర్లో పూరణ్ (34), హుడా(17నాటౌట్) స్టొయినీస్‌కు సహకరించారు. దీంతో లక్నో జట్టు 19.3ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 213పరుగులు చేసి సంచలన విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ స్టొయినీస్‌కు లభించింది. తొలుత చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(108నాటౌట్)సెంచరీతో చెలరేగగా.. సిక్సర్ల శివం దూబే(66) తన తరహాలో రెచ్చిపోయాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నైకు టాపార్డర్ విఫలమైనా.. గైక్వాడ్ లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. రవీంద్ర జడేజా(16)తో మూడో వికెట్‌కు 52 పరుగులు జోడించిన గైక్వాడ్.. దూబే కలిసి చెన్నై స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ సీజన్‌లో ఓపెనింగ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న చెన్నైకి లక్నో పేసర్ హెన్రీ ఆదిలోనే షాకిచ్చాడు. ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లోనే ఆఖరి బంతికి అజింక్యా రహానే(1)ను ఔట్ చేశాడు. 4పరుగులకే తొలి వికెట్ కోల్పోయిన చెన్నై.. డారిల్ మిచెల్(11) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. అయితే.. మొహ్సిన్ ఖాన్ ఓవర్‌లో జడేజా స్లో డెలివరీని అంచనా వేయలేక వికెట్ పారుసుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన శివం దూబే అండతో గైక్వాడ్ మరింత చెలరేగి ఆడాడు. వీళ్లిద్దరూ ఎడాపెడా బౌండరీలు బాదడంతో చెన్నై స్కోర్ 150 దాటింది. యశ్ ఠాకూర్ ఓవర్లో వరుసగా సిక్స్, ఫోర్ బాదిన రుతురాజ్ ఐపిఎల్ రెండో సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఇక మొహ్సిన్ ఖాన్ వేసిన 19వ ఓవర్లో దూబే సిక్సర్‌తో అర్ధసెంచరీని పూర్తి చేసుకున్నాడు. వీళ్లిద్దరూ నాల్గో వికెట్‌కు 104 పరుగులు జోడించడంతో చెన్నై జట్టు 20 ఓవర్లు ముగిసేసరికి 4వికెట్లు నష్టపోయి 210పరుగుల భారీస్కోర్ నమోదు చేసింది. లక్నో బౌలర్లు హెన్రీ, మొహిసిన్ ఖాన్, యశ్ ఠాకూర్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి.

గైక్వాడ్ (108నాటౌట్)

ప్రొఫెషనల్ స్క్వాష్‌కు సౌరవ్ ఘోషల్ వీడ్కోలు



న్యూఢిల్లీ: భారత స్టార్ స్క్వాష్ ఆటగాడు సౌరవ్ ఘోషల్ ప్రొఫెషనల్ స్క్వాష్‌కు వీడ్కోలు పలికాడు. 37ఏళ్ల సౌరవ్ సోషల్ మీడియా వేదిక గా ఈ విషయాన్ని వెల్లడించాడు. 22ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు ఆ ప్రకటనలో తెలిపాడు. '22 ఏళ్ల క్రితం నా కెరీర్ మొదలైంది. అప్పుడు ప్రొఫెషనల్ స్క్వాష్‌లో సుదీర్ఘ కాలం ఆడతానని అనుకోలేదు. కానీ, ప్రతి దానికి ముగింపు ఉంటుంది. ప్రొఫెషనల్ స్క్వాష్ అసోసియేషన్(పిఎస్‌ఎ)కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నా' అని తెలిపాడు. అయితే, ఇది స్క్వాష్‌కు పూర్తిగా వీడ్కోలు పలికినట్టు కాదని, తాను దేశం తరపున మరికొంత కాలం ఆడతానని పేర్కొన్నాడు. కాగా, ఘోషల్ తన కెరీర్‌లో 10పిఎస్‌ఎ టైటిల్స్ సాధించాడు. అంతేకాకుండా, టాప్-10 వరల్డ్ ర్యాంకింగ్స్‌లో నిలిచిన ఏకైక భారత ఆటగాడు అతనే. వరల్డ్ డబుల్స్ ఛాంపియన్‌షిప్-2022లో మిక్స్‌డ్ డబుల్స్ కేటగిరీలో సౌరవ్ స్వర్ణం సాధించాడు. అదే ఏడాది కామన్వెల్త్ గేమ్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్, సింగిల్స్ కేటగిరీల్లో కాంస్యం సాధించగా.. ఆసియా క్రీడల్లో టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం, సింగిల్స్‌లో రజతం గెలుచుకున్నాడు.

ఓపెనర్లుగా రోహిత్, కోహ్లి ఆడాలి

- టీమిండియా మాజీ కోచ్ సౌరవ్ గంగూలీ

కోల్‌కతా: టి20 ప్రపంచకప్-2024కు టీమిండియా ఓపెనింగ్ జోడి గురించి బిసిసిఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మతో కలిసి విరాట్ కోహ్లి ఇన్నింగ్స్ ఆరంభిస్తే బాగుంటుందని, యశస్వి జైస్వాల్ కూడా రేసులో ఉన్నాడనే విషయం కూడా మర్చిపోవద్దని పేర్కొన్నాడు. టి20 ప్రపంచకప్‌కు జట్టు ఎంపికకు ఐపిఎల్-2024 ప్రదర్శన కీలకం కానుందన్నాడు. ముంబయి ఇండియన్స్ తరపున రోహిత్ శర్మ, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరపున విరాట్ కోహ్లి ఇన్నింగ్స్ ఆరంభిస్తున్న ప్రస్తుత తరుణంలో వీరి ప్రదర్శన ఆధారంగా వీరిని ఎంపిక చేయాలని గంగూలీ కోరాడు. ఈ సీజన్ ఐపిఎల్‌లో కోహ్లి ఎనిమిది మ్యాచుల్లో 379 పరుగులతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. అతడి ఖాతాలో ఇప్పటికే ఓ సెంచరీ(113నాటౌట్) కూడా ఉంది. మరోవైపు.. రోహిత్ శర్మ కూడా శతకంతో చెలరేగాడు. ఎనిమిది మ్యాచ్‌లలో కలిపి అతడు 303 పరుగులు చేశాడు. ఇక రాజస్తాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఆరంభంలో తడబడ్డా ముంబయి ఇండియన్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో అజేయ సెంచరీ(104)తో రేసులోకి వచ్చాడు. కాగా మే 26న ఐపిఎల్-2024 ముగియనుండగా.. జూన్ 2నుంచి అమెరికా- వెస్టిండీస్ వేదికగా టి20 ప్రపంచకప్ టోర్నీ ఆరంభం కానుంది.

ఐపిఎల్‌లో నేడు

ఢిల్లీ క్యాపిటల్స్ × గుజరాత్ జెయింట్స్

వేదిక: ఢిల్లీ; రా.7.30గం॥లకు

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	8	7	1	14	0.69
కోల్‌కతా	7	5	2	10	1.20
సన్‌రైజర్స్	7	5	2	10	0.91
లక్నో	8	5	3	10	0.14
చెన్నై	8	4	4	8	0.41
గుజరాత్	8	4	4	8	-1.05
ముంబయి	8	3	5	6	-0.22
ఢిల్లీ క్యాపిటల్స్	8	3	5	6	-0.47
పంజాబ్‌కింగ్స్	8	2	7	4	-0.29
బెంగళూరు	8	1	7	2	-1.04

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్‌రన్‌రేట్

మోడీ వ్యాఖ్యలపై ఫిర్యాదును పరిశీలిస్తున్నాం : ఇసి

న్యూఢిల్లీ : రాజస్థాన్‌లో మోడీ ప్రసంగానికి వ్యతిరేకంగా వచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తున్నామని ఎన్నికల సంఘం (ఇసి) మంగళవారం వెల్లడించింది. ఆదివారం మోడీ చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ సోమవారం ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. మోడీపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేసింది. సోమవారం ఈ అంశంపై స్పందించడానికి నిరాకరించిన అధికారులు మంగళవారం మాత్రం ప్రధాని ప్రసంగంపై ఫిర్యాదు అందిందని, ఫిర్యాదును పరిశీలిస్తున్నామని తెలిపారు. ప్రజల మధ్య విభజన సృష్టించేందుకు ప్రధాని మతం, మత చిహ్నాలను ప్రయోగిస్తున్నారని కాంగ్రెస్ విమర్శించింది. విద్వేష వ్యాఖ్యలు చేసినందుకు ప్రధాని మోడీపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి లేఖ రాశారు. ప్రధాని మోడీ ప్రసంగానికి వ్యతిరేకంగా ఎన్నికల సంఘానికి ఇమెయిల్ పంపాలని ఇండియా వేదికలోని పార్టీలు ప్రజలకు విజ్ఞప్తి చేశాయి.

మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు కాంగ్రెస్ యత్నం

- ఛత్తీస్‌గఢ్ సభలో మోడీ

మహసముంద్ : మత ప్రాతిపదికన రిజర్వేషన్లు పొడిగించి ముస్లింలకు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రయత్నించిందని, దేశంలో వ్యక్తిగత సంపదను ముస్లింలకు పంచి ఇవ్వడానికి కాంగ్రెస్ లోతైన కుట్ర పన్నిందని మరోసారి ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్‌లోని మహసముంద్ వద్ద ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తూ మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలోని వనరులపై ముస్లింలకే మొదటి హక్కు ఉందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటించారని మోడీ మరోసారి ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే ఛత్తీస్‌గఢ్‌లో మావోయిజాన్ని రూపుమాపుతామని మోడీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే అభివృద్ధి గురించి ఆలోచించదని, అవినీతిని, హింసను పతాకస్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. 'ఈశాన్యభారతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అక్కడ హింస అదుపులో ఉండేది కాదు. దీర్ఘకాలం నుంచి ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఇక్కడ కూడా హింస అదుపులో లేదు' అని మోడీ చెప్పారు. మంగళవారం ముందుగా శక్తి జిల్లాలోని జంజ్గీర్ చంపా నియోజకవర్గంలో జరిగిన ప్రచారంలోనూ మోడీ పాల్గొన్నారు.

ప్రధాని విద్వేష వ్యాఖ్యలపై జోక్యం చేసుకోండి

- సుప్రీంకోర్టుకు ఎఐకెఎస్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ : రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన ప్రసంగాన్ని ఎఐకెఎస్ తీవ్రంగా ఖండించింది. దేశంలో సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న సామరస్యాన్ని పణంగా పెట్టి ఎన్నికల్లో లబ్ధి కోసం ప్రజలను మతపరంగా విభజించడానికి చేసిన ప్రయత్నంగా ఈ ప్రసంగాన్ని ఎఐకెఎస్ విమర్శించింది. ప్రధానమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి పూర్తిగా అబద్ధాలపై ఆధారపడి విద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నించడం ఆ పదవి ప్రతిష్టను దిగజార్చడమేనని ఆరోపించింది. ఈ కేసులో మోడీ ప్రవర్తన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి)ని ఉల్లంఘించడమే కాదు, ఐపిసిలోని వివిధ సెక్షన్ల కింద తీవ్రమైన నేరాలకు పాల్పడటంతో సమానమని తెలిపింది. ఎంసిసిని ఉల్లంఘించినందుకు ఇప్పటివరకు ప్రధాని మోడీపై ఎన్నికల సంఘం ఎటువంటి చర్య తీసుకోకపోవడం మరింత ఆశ్చర్యం కలిగిస్తుందని తెలిపింది. ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలని, వీలైనంత త్వరగా జోక్యం చేసుకోవాలని ఎఐకెఎస్ విజ్ఞప్తి చేసింది. పదేళ్ల మోడీ పాలనపై ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహం పెల్లుబుకుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రితో సహా బిజెపి నాయకులంతా విద్వేష రాజకీయాలను ఆశ్రయిస్తున్నారని ఎఐకెఎస్ ఆరోపించింది. ఎంసిసిని ఉల్లంఘించిన ప్రధానమంత్రి మోడీ తదుపరి ప్రచారం చేయకుండా ఎన్నికల సంఘం నిరోధించాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా మోడీపై నిషేధం విధించాలని ఎఐకెఎస్ డిమాండ్ చేసింది. ఎంఎస్‌పికి సంబంధించిన చట్టపరమైన హామీతో పాటు ఇతర హామీలను నెరవేర్చకుండా రైతులను మోసం చేసినందుకు ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఘోరంగా ఓడించి గుణపాఠం చెప్పాలని ఎఐకెఎస్ పిలుపునిచ్చింది.

వందేళ్ల తర్వాత ఎఎంయు మహిళా విసిగా నైమా ఖాతూన్

నైమా ఖాతూన్

న్యూఢిల్లీ : అలీగఢ్ ముస్లిం యూనివర్శిటీ (ఎఎంయు) వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ నైమా ఖాతూన్ నియమితులయ్యారు. రాష్ట్రపతి ఆమోదించిన అనంతరం కేంద్ర విద్యాశాఖ ఆమెను విసిగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆమె యూనివర్శిటీ విజిటర్‌గా ఉన్నారు. ఎఎంయు 123 ఏళ్ల చరిత్రలో విసిగా నియమితులైన మొదటి మహిళగా ఖాతూన్ చరిత్ర సృష్టించారు. బేగం సుల్తాన్ జహాన్ 1920లో ఎఎంయు ఛాన్సలర్‌గా పనిచేశారు. ఖాతూన్ నియామకంతో మహిళా వైస్ ఛాన్సలర్‌లను కలిగిన మూడవ సెంట్రల్ యూనివర్శిటీగా ఎఎంయు నిలిచింది. శాంతిశ్రీ ధూలిపూడి పండిట్ ప్రస్తుతం జెఎన్‌యు వైస్ ఛాన్సరల్ కాగా, నజ్మా అక్తర్ 2023లో జామియా మిలియా ఇస్లామియా వైస్ ఛాన్సలర్‌గా తన పదవి కాలాన్ని పూర్తి చేశారు. నైమా ఖాతూన్ 1988, ఆగస్టులో ఎఎంయు లెక్చరర్‌గా కెరీర్ ప్రారంభించి, వివిధ అడ్మినిస్ట్రేటివ్ పదవుల్లోనూ కొనసాగారు.

మోడీనా.. మతోన్మాదినా..!

- ప్రధాని నుంచి ఆ మాటలు ఊహించలేదు
- ఆ పదవికి అనర్హుడు
- చర్యలు చేపట్టడంలో ఇసి విఫలం : సిపిఎం నేత బృందాకరత్

కేరళలోని పతనంతిట్ట సిపిఎం అభ్యర్థి డాక్టర్ టిఎం థామస్ ఇస్సాక్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బృందాకరత్

తిరువనంతపురం : రాజస్థాన్ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రకటన దిగ్భ్రాంతి కలిగించిందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్ తెలిపారు. మోడీ వ్యాఖ్యల విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టని ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను ఆమె ప్రశ్నించారు. మతపరమైన శతృత్వాన్ని ప్రేరేపించడం, విద్వేష ప్రసంగం చేయడం వంటి చర్యలకు భారతీయ చట్టాలు వ్యతిరేకమని అంటూ మోడీ మాటలు ఆ చట్టాలను ఉల్లంఘించేలా ఉన్నాయని చెప్పారు. అయినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడంలో ఎన్నికల కమిషన్ విఫలమైందని విమర్శించారు. 'ప్రధానమంత్రి దేశ పౌరుడు. ఆయన దేశంలోని ఇతర పౌరుల కంటే ఎక్కువేమీ కాదు. దేశ చట్టాలకు అతీతుడు కూడా కాదు. భారత చట్టాలను ప్రధాని అంగీకరించాల్సి ఉంటుంది. మతాల మధ్య శతృత్వాన్ని పెంచడాన్ని మన చట్టాలు వ్యతిరేకిస్తున్నాయి. మతాల మధ్య విద్వేషాలను వ్యాపింపజేయడాన్ని కూడా అవి వ్యతిరేకిస్తున్నాయి. అలాంటి చట్టాలను ప్రధానమంత్రి ఉల్లంఘించినప్పుడు ఆయనపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది' అని తిరువనంతపురంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో బృందా కరత్ చెప్పారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ పాత్ర పూర్తిగా దిగ్భ్రాంతి కలిగించేలా ఉన్నదని, ప్రధానిపై చర్య తీసుకోకపోతే దాని విశ్వసనీయత ఏముంటుందని ప్రశ్నించారు. భారత్ వంటి లౌకికదేశానికి నాయకుడైన ప్రధాని అలా ప్రసంగించడం ఊహించలేదని వ్యాఖ్యానించారు. 'ప్రధాని నుంచి వచ్చింది దిగ్భ్రాంతికరమైన ప్రకటనే. భారత్ వంటి లౌకిక దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నుంచి అలాంటి మాటలు రావడం అనూహ్యం. నిర్మొహమాటంగా చెప్పాలంటే ఆయన ఓ మతోన్మాదిలా మాట్లాడారు. ఆయన భారత ప్రధాని పదవికి అనర్హుడు. ఈ ఎన్నికలలో అలాంటి భాషను ఉపయోగించడం విద్వేష ప్రసంగమే అవుతుంది' అని బృందాకరత్ చెప్పారు. మోడీ ఓ మతాన్ని లక్ష్యంగా చేసుకున్నారని, ఎన్నికల సీజన్‌లో ఓట్లను సమీకరించేందుకు విద్వేష ప్రసంగం చేస్తున్నారని ఆరోపించారు.

విద్వేష ప్రసంగం, మత హింసకు సంబంధించిన ఐపిసి సెక్షన్లను ఉదహరిస్తూ ప్రధాని మోడీపై పోలీసులకు ఫిర్యాదు చేశానని బృందాకరత్ తెలిపారు. తన ఫిర్యాదును స్వీకరించేందుకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిరాకరించారని, దాంతో దానిని నేరుగా ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు పంపాల్సి వచ్చిందని ఆమె చెప్పారు.

కేజ్రీవాల్, కవితకు కస్టడీ పొడిగింపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి చెందిన మనీలాండరింగ్ కేసులో తీహార్ జైలులో ఉన్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని మే 7 వరకూ 14 రోజులపాటు రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఆయనతోపాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న బిఆర్‌ఎస్ నేత కె కవిత, ఆమ్ ఆద్మీ పార్టీ తరపున గోవా ఎన్నికల్లో ఫండ్ మేనేజర్‌గా వ్యవహరించిన చంద్రప్రీత్ సింగ్ జ్యుడీషియల్ కస్టడీని కూడా మే 7 వరకూ కోర్టు పొడిగించింది. రిమాండ్ ముగియడంతో మంగళవారం సిబిఐ ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ముందు ఇద్దరినీ వర్చువల్‌గా హాజరుపరిచారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారు విచారణ ఎదుర్కొన్నారు. మరో 14 రోజులు కస్టడీకి ఇవ్వాలని దర్యాప్తు సంస్థలు కోరడంతో కోర్టు అనుమతించింది.

కేజ్రీవాల్‌లో తక్కువ మోతాదులో ఇన్సులెన్

జైలులో కేజ్రీవాల్ షుగర్ లెవెల్స్ పెరగడంతో ఆయనకు సోమవారం సాయంత్రం స్వల్ప మోతాదులో ఇన్సులెన్ ఇచ్చారు. కోర్టు ఆదేశాల మేరకు కేజ్రీవాల్ ఒంట్లో చక్కెర స్థాయి పెరగడంతో ఆయనకు స్వల్ప మోతాదులో వైద్యులు ఇన్సులెన్ ఇచ్చారు. దీనిపై ఆమ్ ఆద్మీ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. హనుమాన్ జయంతి సందర్భంగా తమకు ఈ వార్త ఎంతో ఆనందం కలిగించిందని, ఇదంతా భగవంతుని ఆశీస్సుల ఫలితమేనని ప్రకటించింది. ఎయిమ్స్ వైద్యుల సూచన మేరకు కేజ్రీవాల్‌కు లో-డోస్ ఇన్సులెన్ రెండు యూనిట్లు ఇచ్చినట్టు తీహార్ జైలు అధికారులు వెల్లడించారు.

ఆ సమాచారం అందుబాటులో లేదు

- రాష్ట్రపతి భవన్

న్యూఢిల్లీ : ఏ ఫైల్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పున:పరిశీలన కోసం తిరిగి పంపారనే సమాచారం అందుబాటులో లేదని రాష్ట్రపతి భవన్ మంగళవారం ఆర్‌టిఐ ప్రశ్నకి సమాధానమిచ్చింది. సమాచార హక్కు చట్టం, 2005 కింద తమిళనాడుకి చెందిన రాజ్ కపిల్ ఓ పిటిషన్ దాఖలు చేశారు. ప్రధాని, కేబినెట్, కేబినెట్ నియామకాల కమిటీ (ఎసిసి), పార్లమెంట్, కేంద్ర మంత్రిత్వ శాఖలు, కేంద్ర ఏజన్సీలు తీసుకున్న నిర్ణయాలను రాష్ట్రపతి ఎన్నిసార్లు తిరిగి పంపారో తెలియజేయాలని పిటిషన్‌లో కోరారు. రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంత అసెంబ్లీ తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రపతి తిరిగి సమీక్షించాలని ఎన్నిసార్లు తిప్పిపంపారో కూడా తెలియజేయాలని కోరారు. అటువంటి సమాచారం అందుబాటులో లేదని రాష్ట్రపతి భవన్ డైరెక్టర్ శివేంద్ర చతుర్వేది సమాధానమిచ్చారు. గతంలో అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రధాని, కేబినెట్ నిర్ణయాలను ఎన్నిసార్లు పున:పరిశీలన కోసం పంపించారని దాఖలైన పిటిషన్‌కు రాష్ట్రపతి భవనన్ ఇదే విధమైన సమాధానమివ్వడం గమనార్హం.

పాలస్తీనాకు సంఘీభావంగా

అమెరికా వర్శిటీల్లో నిరసనల హోరు

వాషింగ్టన్: అమెరికాలోని విశ్వ విద్యాలయాలు ఇజ్రాయిల్ వ్యతిరేక నిరసనలతో హోరెత్తాయి. గాజాలో పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్న నెతన్యాహు ప్రభుత్వానికి బైడెన్ ప్రభుత్వం నిధులు, ఆయుధాలు అందజేయడాన్ని విద్యార్థులు నిరసించారు. తూర్పు తీరంలోని కొలంబియా విశ్వవిద్యాలయం నుండి కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ దాకా విద్యార్థులు పాలస్తీనాకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. గాజాలో ఇజ్రాయిల్ దళాల చేతుల్లో పిల్లలు, మహిళలు సహా అమాయక పౌరుల మరణానికి బైడెన్ ప్రభుత్వమే కారణమని వారు విమర్శించారు. ఈ నిరసనలపై ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించింది. వందలాది మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నిరసనలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

ముస్లిం జనాభాపై మోడీ తప్పుడు ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

29.49 శాతం వృద్ధి రేటు ఉంది. దీనిబట్టి ముస్లిం జనాభా వృద్ధి రేటు పెరుగుదలలో తగ్గుదల ఉందని స్పష్టం అవుతుంది.

నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఒ) ప్రకారం, ఇతర మతాలతో పోలిస్తే ముస్లిములలో లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ (ఎల్ఎఫ్‌పిఆర్), వర్కర్ పాపులేషన్ రేషియో (డబ్ల్యుపిఆర్) తక్కువగా ఉన్నాయి. అదనంగా, ఎల్ఎఫ్‌పిఆర్, డబ్ల్యుపిఆర్‌లలో క్షీణతను ఎదుర్కొంటున్న ఏకైక మతం కూడా ముస్లిములు. అయినప్పటికీ, ముస్లిములలో నిరుద్యోగిత రేటు (యుఆర్) జాతీయ సగటు కంటే తక్కువగా ఉంది. ఎల్ఎఫ్‌పిఆర్ అనేది జనాభాలోని శ్రామిక శక్తి (ఉద్యోగంలో ఉన్నవారు, ఉపాధిని కోరుకునేవారు, పని కోసం అందుబాటులో ఉన్నవారు) వ్యక్తుల నిష్పత్తిని సూచిస్తుంది. డబ్ల్యుపిఆర్ జనాభాలో ఉపాధి పొందిన వ్యక్తుల శాతాన్ని సూచిస్తుంది. కార్మిక శక్తిలో ఉన్నవారిలో నిరుద్యోగుల శాతాన్ని యుఆర్ సూచిస్తుంది.

	2005-06		2019-21	
రాష్ట్రం	హిందు	ముస్లిం	హిందు	ముస్లిం
యుపి	3.73	4.33	2.29	2.66
బీహార్	3.86	4.81	2.88	3.63
మహారాష్ట్ర	2	2.85	1.69	2.06
బెంగాల్	1.93	3.15	1.47	2.03
ఎంపి	3.16	3.06	1.97	2.4

మతం	NFHS 2 (1998-99)	NFHS 3 (2005-06)	NFHS 4 (2015-16)	NFHS 5 (2019-21)
హిందు(ఎ)	2.78	2.59	2.13	1.94
ముస్లిం (బి)	3.59	3.4	2.62	2.36
క్రిస్టియన్	2.44	2.34	1.99	1.88
సిక్కు	2.26	1.95	1.58	1.61
బుద్దిస్ట్	2.13	2.25	1.74	1.39
జైన్	1.9	1.54	1.2	1.6
బి-ఎ	0.81	0.81	0.49	0.42

	మహిళలు				పురుషులు			
	నిరక్షరాస్యులు		12 ఏళ్లపాటు చదివినవారు		నిరక్షరాస్యులు		12 ఏళ్లపాటు చదివినవారు	
మతం	2005-06	2019-21	2005-06	2019-21	2005-06	2019-21	2005-06	2019-21
హిందు	40.5	28.5	12.2	17.1	17.1	12.9	20.7	23.8
ముస్లిం	47.9	29.1	6.6	11.4	26.3	17.9	11.7	14.6
క్రిస్టియన్	19.7	17.9	23.5	23.9	11.7	11.2	22.7	24.8
సిక్కు	24.7	23.2	19.8	23.4	14	14.2	20.3	25.8
బుద్దిస్ట్	28.2	22.7	9.7	18.5	9.5	8.4	19.3	26
జైన్	1.6	4.8	52.1	43.4	0.4	2.3	62.4	51.5

	జాతీయ మరణాల రేటు					
	పట్టణాలు			గ్రామాలు		
మతం	1998-99	2005-06	2019-21	1998-99	2005-06	2019-21
హిందు	36.6	30.9	18.4	53.8	43.3	27.9
హిందు మార్పు	NA	-5.7	-12.5	NA	-10.5	-15.4
ముస్లిం	25.9	21.6	18.7	43.6	40.1	25.9
ముస్లిం మార్పు	NA	-4.3	-2.9	NA	-3.5	-14.2

	ఐదేళ్లలోపు పిల్లల మరణాల రేటు					
	పట్టణాలు			గ్రామాలు		
మతం	98-99	05-06	19-21	98-99	05-06	19-21
హిందు	69.6	54.7	31.7	116.2	82.5	46.6
హిందు మార్పు	NA	-14.9	-23	NA	-33.7	-35.9
ముస్లిం	57.9	44.8	32.8	94.1	82.2	42.9
ముస్లిం మార్పు	NA	-13.1	-12	NA	-11.9	-39.3

రోడ్‌షోను ప్రారంభిస్తున్న ఎఐకెఎస్ నాయకులు విజూ కృష్ణన్

కన్నూర్‌లో సిపిఎం రోడ్ షో

కన్నూర్ : కేరళలోని కన్నూర్ లోక్‌సభ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి జయరాజన్ మంగళవారం భారీ రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోను ఎఐకెఎస్ నాయకులు విజూ కృష్ణన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పికె శ్రీమతి, టివి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

2020 ఢిల్లీ అల్లర్ల కేసులో

ఉపా నిందితుడికి బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ: ఢిల్లీలో 2020 అల్లర్ల వెనుక పెద్ద కుట్ర ఉందని వ్యాఖ్యానించిన ఢిల్లీ హైకోర్టు ఈ కేసులో ఉపా కింద అభియోగాలు ఎదుర్కొంటున్న ఒక నిందితుడికి బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. ఉపా కింద అభియోగాలు ఎదుర్కొంటున్న నిందితుడు సలీం మాలిక్ సహ కుట్రదారుడు అని చెప్పడానికి ఆధారాలు ఉన్నాయని జస్టిస్ సురేష్ కుమార్ కైత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. మంగళవారం ఆయన బెయిల్ పిటీషన్‌ను తిరస్కరించింది. సిఎఎ, ఎన్‌ఆర్‌సిలకు వ్యతిరేకంగా జరిగిన నిరసనల సందర్భంగా 2020 ఫిబ్రవరిలో దక్షిణ ఢిల్లీలో అల్లర్లు చెలరేగాయి. ఈ కేసులో సలీం మాలిక్, షర్జీల్ ఇమామ్, ఖలీద్ సైఫీ, ఉమర్ ఖలీద్‌లపై ఉపా చట్టంతో పాటు ఐపిసిలోని సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశారు. జూన్ 2020లో సలీం మాలిక్‌ను అరెస్టు చేశారు. అక్టోబర్ 2022న ట్రయల్ కోర్టు సలీం మాలిక్ బెయిల్ పిటీషన్‌ను కొట్టివేసింది. దీంతో మాలిక్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

పార్టీలు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి

- 'మీట్ అండ్ గ్రీట్'లో వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో


మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

అన్ని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. పద్మ విభూషణ్ స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని వెంకయ్యనాయుడు అధికారిక నివాసంలో 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఢిల్లీలోని తెలుగు సంఘాలు, ప్రముఖులు, జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈతరం నాయకులు ఒక పార్టీ, ఒక సిద్ధాంతం అన్నది లేకుండా పార్టీలు మారుతున్నారని, ఇది డిస్ట్రబింగ్ ట్రెండ్ అని అన్నారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీలు మారి నేతలను విమర్శించడం సరికాదని అన్నారు. పార్టీ ఫిరాయింపులను కంట్రోల్‌లో చేసేలా యాంటీ డిఫెక్షన్ లాను బలోపేతం చేయాలన్నారు. ఉపరాష్ట్రపతిగా సేవలందించిన తర్వాత మళ్లీ రాజకీయాల్లోకి రావడం మంచిది కాదని భావించి, దూరంగా ఉన్నట్లు చెప్పారు. ప్రజా సమస్యలు, ఇతర అంశాలపై తాజాగా ప్రధాని మోడీతో చర్చించినట్లు తెలిపారు. కళాశాలలు, యూనివర్సిటీలు, ఐఐఎం వంటి విద్యా సంస్థల కార్యక్రమాల్లో పాల్గొంటానని చెప్పారు. తాను ఉచితాలకు వ్యతిరేకమని, విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వడం అవసరమని చెప్పారు. అసభ్యంగా మాట్లాడే నేతలను, అవినీతిపరులను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు.

మలేషియాలో రెండు నేవీ హెలికాప్టర్లు ఢీ

- పది మంది మృతి

కౌలాలంపూర్ : మలేషియాలో రెండు నేవీ హెలికాప్టర్లు మంగళవారం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పది మంది నేవీ సిబ్బంది మరణించినట్లు మలేషియా నేవీ ఓ ప్రకటనలో తెలిపింది. పశ్చిమ రాష్ట్రమైన పెరాక్‌లోని లుముట్ నౌకాదళ స్థావరం వద్ద మంగళవారం ఉదయం 9.32 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. సిబ్బంది అంతా ప్రమాదంలో మరణించినట్లు నిర్ధారించింది.

'స్టీల్' భూములు సేల్ చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ఉత్పత్తిని తగ్గించి, కంపెనీని నష్టాల్లోకి నెట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం తరపున దీన్ని అడ్డుకోవాలని పోరాట కమిటీ సిఎం జగన్‌ను కోరిందని చెప్పారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 230 నుంచి 240 సీట్లు కంటే దాటకూడదని అందరూ దేవున్ని ప్రార్థించాలని ఉచిత సలహా ఇచ్చారని, ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ ఆపడానికి స్టీల్ భూములు అమ్మి అప్పులు తీర్చడం ఒక్కటే పరిష్కారమని తప్పుడు పరిష్కార మార్గం సూచించారని తెలిపారు. భూములు అమ్మడం పరిష్కారం కాదని, సొంత గనులు కేటాయించడం ఒక్కటే సరైన పరిష్కారమని గతంలోనే పోరాట కమిటీ తెలియజేసిన విషయాన్ని నేతలు గుర్తు చేశారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించాల్సిన మైనింగ్ లీజులను సంవత్సరానికిపైగా పునరుద్ధరణ చేయలేదని తెలిపారు. దీనికి సైతం సిఎం స్పష్టమైన హామీ ఇవ్వలేదని వివరించారు. విజయనగరం జిల్లా గరివిడి మండలం గర్భాంలో మాంగనీస్ ఖనిజం, అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో క్వార్ట్జ్, సరిపల్లిలో ఇసుకకు సంబంధించి గతంలో ఉన్న లీజులను ఏడాది కాలంగా పునరుద్ధరించకపోవడంతో ఆ ఖనిజాలను స్టీల్‌ప్లాంట్ బయట నుంచి కొనుగోలు చేస్తోందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, ఈ లీజులను వెంటనే పునరుద్ధరించాలని కోరామని పోరాట కమిటీ నాయకులు నేతలు తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తవుతున్న విద్యుత్ సరిపోక అదనంగా డిస్కముల నుంచి తీసుకున్న రూ.90 కోట్లు విద్యుత్ ఛార్జీలను వెంటనే చెల్లించాలని, లేదంటే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు ఇచ్చిన నోటీసులను నిలిపివేయించి విద్యుత్ బిల్లులు చెల్లించడానికి కొంత సమయం ఇవ్వాలని చేసిన విజ్ఞప్తికి సిఎం నుంచి సరైన సమాధానం రాలేదని చెప్పారు. విద్యుత్ పంపిణీ, ట్రాన్స్‌మిషన్ విభాగాలు సుమారు రూ.లక్ష కోట్లు అప్పుల్లో ఉన్నందున విద్యుత్ బిల్లుల చెల్లింపునకు వెసులుబాటు కల్పించలేమని సిఎం చెప్పడం విడ్డూరంగా ఉందని నేతలు మీడియాకు తెలిపారు. సిఎంను కలిసిన వారిలో పోరాట కమిటీ ఛైర్మన్లు సిహెచ్.నరసింగరావు, డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యదర్శి కెవిడి.ప్రసాద్ ఉన్నారు. సుమారు ఏడాది కాలంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌తో చర్చించాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ అనేకసార్లు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఎన్నికల నేపథ్యంలో సిఎం జగన్ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధి బృందానికి కబురు పెట్టడంతో నాయకులు వెళ్లి కలిశారు.

నాడు ఫుల్‌పేజీ ప్రకటనలిచ్చారు.. మరి క్షమాపణలు?

(మొదటిపేజీ తరువాయి)

ఈ కేసులో విస్మరించడంపై కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నుంచి ధర్మాసనం వివరణ కోరింది. స్వతంత్ర నిపుణుల సంఘం ఈ రూల్ 170ను సిఫారసు చేసినా, తరువాత కేంద్రం ఎలాంటి వివరణ లేకుండా ఈ రూల్‌ను తొలగించడంపై కోర్టు విస్మయం వ్యక్తం చేసింది. 'వినియోగదారులను రక్షిస్తామని, అభ్యంతరకర ప్రకటనలపై చర్యలు తీసుకుంటామని మంత్రి పార్లమెంట్‌లో హామీ ఇస్తారు. ఈ కేసులో రూల్ 170ను తొలగించారు' అని తెలిపిన జస్టిస్ కోహ్లి ఈ విషయంపై కేంద్రాన్ని వివరణ కోరారు. అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గత రెండేళ్లలో ఆయుష్ మంత్రిత్వ శాఖ దృష్టికి 948 అభ్యంతరకర ప్రకటనలను తీసుకుని వెళ్లిందని, "దీనిపై మీరు ఎలాంటి తదుపరి చర్య తీసుకున్నారు?" అని జస్టిస్ కోహ్లి ప్రశ్నించారు. ఈ కేసులో కన్స్యూమర్ అఫైర్స్, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖలను కూడా కోర్టు పార్టీలుగా చేర్చింది. ఈ కేసు తదుపరి విచారణను మే 7కి వాయిదా వేశారు.

भारत निर्वाचन आयोग
Election Commission of India

ఓటర్ల లిస్టులో మీ పేరు తనిఖీ చేసుకోండి

SMS <ECI> space <EPIC No.> to 1950
or visit elections24.eci.gov.in

సచిన్ టెండుల్కర్
నేషనల్ ఐకాన్, ఇసిఐ

#IVoteForSure
#MeraVoteDeshKeLiye

चुनाव का पर्व
DESH KA GARV
LOK SABHA ELECTION 2024

ఓటర్ హెల్ప్‌లైన్ యాప్
స్కాన్ మరియు డౌన్లోడ్

CBC 52101/13/0009/2425

వేసవి సెలవులు

వేసవిలో వచ్చు సెలవులు
పిల్లలకు ఆట విడుపులు
మనో ఉల్లాస వేదికలు
ప్రతిభకు ప్రోత్సాహకాలు!

వచ్చిన సెలవులను
సద్వినియోగం చేసుకోవాలి
చదువుతో పాటు
ఆటపాటలనూ నేర్చుకోవాలి!

నలుబది అయిదు రోజుల సెలవులు
నూతనోత్సాహపు పునాదులు
సెలవుల్లో చేయు విహారయాత్రలు
విద్యార్థులకు అందించును విజ్ఞాన వినోదాలు!

సెలవుల్లో బంధువుల ఇండ్లకు వెళ్లడం సహజం
బంధువుల పిల్లలతో సక్రమంగా మెలగడం
కలసి మెలసి కలివిడిగా మసలడం
పరాయి ఇండ్లకు వెళ్ళినప్పుడు పిల్లల కర్తవ్యం!

బంధువుల పిల్లలు మనింటికి వచ్చినప్పుడు
వారితో కలిసిమెలసి ఆడుకోవాలి
గిల్లి కజ్జాలు పెట్టుకోకుండా
మన సోదర సమానుల్లా ఆదరించాలి!

- ఆళ్ల నాగేశ్వరరావు (కమల శ్రీ),
74166 38823.



నీడను కనిపెట్టండి

పిల్లలూ, ఇక్కడ ఒక వరుసలో కొన్ని కుక్క బొమ్మలు ఇచ్చాం. ఎదురుగా ఇచ్చిన వరుసలో వాటి నీడలు గజిబిజిగా ఉన్నాయి. దేని నీడ ఏదో సరిగ్గా జత చేయండి.

నేను గీసిన బొమ్మ



- ఆర్.పూజశ్రీ,
6వ తరగతి,
నారాయణ స్కూలు,
శివశక్తి నగర్,
కొమ్మాది జంక్షన్,
విశాఖపట్నం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పిల్లలతో గడపండి ..!

పరీక్షలు అయిపోయాయి. సెలవులు వచ్చేశాయి. పిల్లలకు ఒకటే హుషారు. పెద్దలకు ఏమో బేజారు. ఈ ఎండల్లో పిల్లలను ఎలా కాపాడుకోవాలి? బయటికి పంపించకుండా ఎలా నియంత్రించాలి? వడదెబ్బ కొట్టకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఇలా తల్లిదండ్రులు ఒక్కో రకంగా ఆలోచిస్తుంటారు. అయితే వీటన్నింటి మధ్య ఇంకో విషయం కూడా గుర్తుపెట్టుకోవాలి.

ఒకప్పుడు పిల్లలతో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడిపేవారు. పిల్లలు కూడా ప్రతిదీ అమ్మానాన్నతో చర్చించేవారు. స్కూలు నుండి ఇంటికి వచ్చాక స్కూలు విషయాలు అమ్మతో పదే పదే చెప్పి విసిగించిన విషయం ఈకాలం పెద్దలకి చాలామందికి గుర్తు వుండే వుంటుంది. ఆకాశంలో చుక్కలు లెక్కబెడుతూ అమ్మ చేతి గోరుముద్దలు తిన్న జ్ఞాపకాలు ఉండనే ఉంటాయి. సెలవులకు అమ్మమ్మలు, నానమ్మల ఊళ్లు వెళ్లి కొత్త స్నేహాలు పెంచుకున్న అనుభవాలు చాలామందివే. మరి ఈ కాలం పిల్లలకి, అవన్నీ లభిస్తున్నాయా? అసలు వాళ్లు ఏం చేస్తున్నారో గమనిస్తున్నారా?

ఇప్పుడంతా 'స్మార్ట్' పిల్లల కాలం. వాళ్లకి అరచేతిలో ప్రపంచం కళ్లముందు కనపడుతోంది. గేమ్స్, యాప్‌ల పేరుతో పిల్లలని ఆకర్షించే ఆన్‌లైన్ సెషన్లు కోకొల్లలు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలని వాళ్ల మానాన వాళ్లని వదిలేయకూడదు. మనతో పాటు నడవనివ్వాలి. మాట్లాడనివ్వాలి. నవ్వనివ్వాలి. ఆటలాడుకునే వీలు కల్పించాలి. భావాలను వ్యక్తపరిచే వాతావరణం కల్పించాలి.

ఈ సెలవుల్లో దొరికిన తీరిక సమయం, మళ్లీ ఏడాది గడిస్తే కాని రాదు. పిల్లల్లో గుర్తించిన ఏవేని లోపాలను సరిదిద్దే కాలం ఇదే. కాబట్టి ఈ సమయాన్ని వృథా చేసుకోవద్దు. మొండిగా, పెంకిగా తయారైన పిల్లలను మంచి మాటలతో దారిలోకి తెచ్చుకోవాలి. నయానో భయానో చెప్పడం కాదు.. బెదిరించి, కొట్టి మాట వినేలా చేసుకోవడం కాదు. వాళ్లకి అర్థమయ్యే భాషలో చెప్పాలి.

ముఖ్యంగా ఈ సెలవుల్లో పిల్లలతో గడిపే సమయాన్ని పెంచుకోవాలి. వంటగదిలో వాళ్ల భాగస్వామ్యం పెంచాలి. కూరగాయలు అందించడం, డైనింగ్ టేబుల్‌పై గిన్నెలు సర్దడం వంటి చిన్న చిన్న పనులు అప్పగించాలి. అప్పుడే అమ్మ బాధ్యతలు అర్థమవుతాయి. ఉదయం, సాయంత్రాలు మొక్కలకు నీళ్లు పోయమని చెప్పాలి. ప్రకృతి పాఠాలు నేర్చుకుంటారు. చిన్న చిన్న వ్యాయామాలు నేర్పించాలి. ఆరోగ్యంపై శ్రద్ధ పెడతారు. భోజనం సరిగ్గా చేయని పిల్లలకు వేళకి ఎందుకు భోజనం చేయాలో చెప్పాలి. ప్రతి రోజూ కాలకృత్యాలు తీర్చుకోవడం, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన పెంచడానికి ఇది సరైన కాలం.

కొంతమంది పిల్లలకు పెద్దలతో ఎలా వ్యవహరించాలో తెలియదు. అడిగినదానికి సమాధానం చెప్పకపోవడం, ఎవరైనా ఏదైనా ప్రశ్నలు అడిగితే ముడుచుకుపోవడం, గట్టిగా మాట్లాడితే ఏడుపు ముఖం పెట్టడం వంటి లక్షణాలు పిల్లల్లో సాధారణంగా కనిపిస్తాయి. ఇవేమీ పెద్ద విషయాలు కావు. బాల్యం నుండి వాళ్లుపెరిగిన వాతావరణం అలా ప్రవర్తించేలా చేస్తుంది. కాబట్టి ఈ సెలవుల్లో పిల్లలతో కాసేపు సమయం గడిపితే వారిని ఆ భావనల నుండి దూరం చేయవచ్చు.

పిల్లల కోపాన్ని తగ్గించాలన్నా, మొండితనం, పెంకితనం మాన్పించాలన్నా పిల్లలతో ప్రత్యేక సమయం గడిపితే చాలు. వాళ్ల చుట్టూ ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించితే ఈ రకమైన ధోరణుల నుండి పిల్లలను దూరం చేయవచ్చు. పిల్లల్లో కలిగే ప్రతి శారీరక, మానసిక సమస్యలకు పెద్దల ప్రవర్తనే కీలకం. కాబట్టి ఆ సమస్యల నుండి పిల్లలను దూరం చేసే బాధ్యత కూడా పెద్దలదే. దీనికోసం పెద్ద పెద్ద ప్రయోగాలు ఏమీ చేయక్కర్లేదు. పిల్లలతో విలువైన సమయం గడిపితే చాలు. మరి ఇంకెందుకు ఆలస్యం.. ఈ సెలవుల్లో ఎంచక్కా మీ పిల్లలతో ఎంజాయ్ చేసేయండి. పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా ఎదిగే వీలు కల్పించండి.

వేసవిలో కురుల సంరక్షణ ఇలా...

- ఎండలో బయటకు వెళ్లేటప్పుడు జుట్టుకు, మాడుకు కొబ్బరి నూనె రాసుకోవాలి. లేదా జుట్టుకోసం ప్రత్యేకంగా సన్‌స్క్రీన్ కండీషనర్లు మార్కెట్లో ఉంటాయి. లోషన్ రాసుకుంటే ఇంటికి రాగానే లేదా రాత్రి పడుకోబోయే ముందు తలస్నానం చేయాలి.
- తలస్నానం తరువాత కండీషనర్ వాడకాన్ని అలవాటు చేసుకుంటే మంచిది. తలస్నానానికి చివరగా నిమ్మరసం కలిపిన నీటితో జుట్టును తడపడం వల్ల జుట్టు దృఢంగా మారుతుంది. అయితే పొడి జుట్టు ఉన్నవారు నిమ్మరసానికి బదులుగా కాఫీ డికాషన్ లాంటి కండీషనర్లను వాడాలి. షాంపూ చేసిన ప్రతిసారీ కండీషనర్ చేయడం వల్ల జుట్టు తేమను కోల్పోకుండా, ఒత్తుగా ఉంటుంది.
- మూడు కప్పుల మంచినీటిలో రెండు కప్పుల ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి, తలస్నానం పూర్తయ్యాక జుట్టుకు పట్టించాలి. చుండ్రు సమస్య ఉంటే ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్లకూ బాగా పట్టించాలి.
- వేసవిలో కొందరు స్విమ్మింగ్ పూల్స్‌కు వెళ్లడం పరిపాటి. స్విమ్మింగ్ పూల్ నీటిలో క్లోరిన్ కలుపుతారు. ఉప్పు నీరూ ఉండవచ్చు. కాబట్టి స్విమ్మింగ్ క్యాప్ తప్పనిసరిగా ధరించాలి. లేదా పూల్‌లో దిగడానికి ముందే తలను మంచినీటితో తడుపుకోవాలి. జుట్టు తగినంత నీరు పీల్చుకున్న తరువాత ఉప్పు నీటిని లేదా క్లోరిన్ నీటిని పీల్చుకోదు. స్విమ్మింగ్ తరువాత శుభ్రంగా తలస్నానం చేయాలి.
- చెమట వల్ల చుండ్రు సమస్య అధికమవుతుంది. కొబ్బరి నూనెను లేదా, ఇతర హెయిర్ ఆయిల్‌ను గోరువెచ్చగా జుట్టుకు పట్టించి, మర్దనా చేసి టవల్‌ను గట్టిగా చుట్టాలి. తర్వాత షాంపూ చేయాలి. చెమట నుంచి జుట్టును రక్షించేందుకు రెండు రోజులకొకసారి షాంపూతో తలస్నానం చేయాలి.

అన్ని కోర్సులు IT అనుసంధానంతో...

UG Courses
- Agriculture Engineering
- Biotechnology (IT & 3D Bioprinting / Machine Learning / Vaccinology)
- Bioinformatics (IT & Drug Design / Machine Learning)
- Biomedical Engg. (Computing in Medicine)
- Chemical Engg. (IT, enriched with Chemical Computing)
- Civil Engineering (IT with Computer Aided Civil Engineering)
- CSE
- CSE - Artificial Intelligence & Machine Learning
- CSE - Cyber Security
- CSE - Computer Science and Business Systems
- CSE - Data Science
- CSE - IOT
- ECE (IT & Internet of Things)
- ECE - VLSI
- EEE (Artificial Intelligence & Machine Learning)
- Food Technology (IT & Food Processing and Quality Control)
- Information Technology
- Mechanical Engineering (IT & Digital Manufacturing)
- Robotics and Automation
- Textile Technology (IT & Digital Manufacturing)
- B.Pharmacy
- BBA | BCA | B.Sc (MSCs)

B.Sc.(Hons) Agriculture
BBA LL.B(Hons)
BA LL.B(Hons)
Diploma (CSE and ECE)

PG Courses
| M.Tech | MBA | MCA
| M.A (English) | M.Sc (Chemistry, Organic Chemistry)
Ph.D. in Engineering, Science & Humanities, Management and Pharmacy.

విజ్ఞాన్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ

విజ్ఞాన్ అంటేనే 47 సం॥ల నమ్మకం

విజ్ఞానం. వికాసం.. సంతోషంగా సాగాలి... అంతర్జాతీయ స్థాయిని అందుకోవాలి
మన యువత గొప్ప గొప్ప ఉద్యోగాలు సాధించాలి... దిగువ, మధ్యతరగతి కుటుంబాలు పైస్థాయికి ఎదగాలి - అదే ధ్యేయం.. అదే లక్ష్యంతో...

వీశాట్ ర్యాంకులు, జేఈఈ మెయిన్స్, ఇంటర్ మార్కుల ఆధారంగా
నేటి నుంచి ఏప్రిల్ 30 వరకు కౌన్సిలింగ్

డిప్లమో విద్యార్థులకు లేటరల్ అడ్మిషన్లు జరుగుచున్నవి

ప్రతి సంవత్సరం
85-90 శాతం ఉద్యోగాలు*
10-15 శాతం ఉన్నత చదువులు

ప్రతిభకు ప్రోత్సాహం (స్కాలర్‌షిప్పులు)
- జేఈఈ, ఎంసెట్, వీశాట్, ఇంటర్మీడియట్‌లలో ప్రతిభ ఆధారంగా స్కాలర్‌షిప్పులు.
- ప్రతి ఏడాది రూ. 3 కోట్ల నుంచి రూ. 4 కోట్లకు పైగా స్కాలర్‌షిప్పులు.

* Yearwise and programwise placement details can be obtained from www.vignan.ac.in/VFSTR admission cell

మెరిట్ ఆధారంగా B.Tech / B.Pharmacy
B.Sc (Hons) Agriculture స్కాలర్‌షిప్‌లు

Scholarships*		75%	50%	25%	10%
V-SAT (Rank)		-	1 - 50	51 - 200	201 - 2000
JEE Mains (Percentile)*		Above 95	89 - 94.9	80 - 88.9	70 - 79.9
EAMCET (Rank) (AP & TS)	MPC	Below 10000	10001 - 20000	20001 - 35000	35001 - 40000
	BiPC	Below 4000	4001 - 10000	10001 - 25000	25001 - 35000
CBSE + 2		-	Above 450	425 - 449	375 - 424
AP / TS (Inter Marks)		-	Above 970	950 - 969	920 - 949

గమనిక : ఇంటర్‌లో 60% కి పైగా సాధించిన విద్యార్థులు మాత్రమే అడ్మిషన్‌కు అర్హులు

విజ్ఞాన్స్
Foundation for Science, Technology & Research
(డీమ్డ్ టు బీ యూనివర్సిటీ)
(Estd u/s 3 of UGC Act of 1956)
NAAC GRADE A+
NIRF RANK 75th

Apply online : https://admissions2024.vignan.ac.in/

వడ్లమూడి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522 213.
Cell : 98661 81233, 93942 44999, 95815 08798

విజయవాడ, పశ్చిమగోదావరి - 99499 83666, 88855 59373 గుంటూరు, నెల్లూరు, ఒంగోలు - 83286 66589 వైజాగ్, తూర్పుగోదావరి - 91004 68711, 98855 58433 ఖమ్మం - 93942 44999, 95530 22550 రాయలసీమ - 80999 16859, రంగారెడ్డి - 63006 60703, 90147 31572 వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ - 96767 06159

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68